
09-5Pg1exHMNWJQEBPRCK.qxd OK G:09-5Pg1exHMNWJQEBPRCK.qxd 1/1/02 6:50 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Srikakulam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

9-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 99 పేజీలు: 16 వెల: 6.50










09-5pg2exHMNWJQEC.qxdO-P C:09-5pg2exHMNWJQEC.qxd 1/1/02 7:25 AM Page 1



# విదేశాలకు వెళ్లేందుకు సిబిఐ కోర్టు అనుమతి కోరిన జగన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే8:** విదేశాలకు వెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాంపల్లిలోని సిబిఐ కోర్టు అనుమతి కోరారు. ఈనెల 17 నుంచి జూన్ 1 మధ్య లండన్,స్విట్జర్లాండ్,ఫ్రాన్స్ వెళ్లేందుకు అనుమతించాలని పిటీషన్ దాఖలు చేశారు. దేశం విడిచి వెళ్లొద్దన్న బెయిల్ షరతులు సడలించాలని కోరారు. సిఎం జగన్ పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన నాంపల్లి సిబిఐ కోర్టు కౌంటరు దాఖలు చేయాలని సిబిఐని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను గురువారం నాటికి వాయిదా వేసింది.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:08/05/24

| DAY - SINGAM SERIES Dr No:238 | DAY - KUIL SERIES Dr No:238 |
|---|---|
| 1st Prize Rs.100000/- 677837 | 1st Prize Rs.100000/- 276756 |
| 2nd Prize Rs.7000/- 29042 | 2nd Prize Rs.7000/- 93171 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02523 06328 07090 09654 24705 | 13934 14528 29335 30573 32147 |
| 35458 53558 68649 77962 89222 | 57948 63354 80581 87114 87164 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0406 1238 1254 1451 1539 7352 8469 | 0574 0898 2352 5160 6094 6735 7070 |
| 8663 8719 9317 | 8986 9460 9656 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0931 0946 1185 1693 5192 6110 7229 | 1333 1893 2134 2465 2856 3177 6181 |
| 8156 8431 8904 | 6966 9369 9452 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0105 0875 2346 3481 5338 7279 9002 | 0249 1178 2790 4222 5670 6876 9259 |
| 0219 0892 2390 3561 5396 7437 9100 | 0254 1236 2861 4371 5698 7082 9503 |
| 0267 0944 2533 3633 5547 7537 9106 | 0306 1303 2911 4508 5819 7548 9522 |
| 0286 0954 2650 3750 5644 7562 9128 | 0358 1794 3052 4510 6009 7563 9569 |
| 0331 1211 2776 3909 5649 7697 9131 | 0384 1896 3219 4515 6020 7641 9581 |
| 0378 1237 2804 3932 5662 7731 9152 | 0436 2083 3224 4746 6124 7752 9595 |
| 0440 1552 2811 4044 5871 7895 9263 | 0464 2213 3279 4792 6161 7849 9602 |
| 0471 1560 2823 4167 6072 7938 9437 | 0561 2314 3280 4852 6247 7997 9814 |
| 0611 1590 3032 4394 6217 7970 9488 | 0610 2320 3305 4921 6268 8027 9904 |
| 0642 1654 3086 4599 6424 7974 9941 | 0654 2349 3404 5089 6318 8413 9955 |
| 0671 1656 3115 4666 6434 8097 | 0764 2534 3618 5121 6373 8531 |
| 0706 1769 3307 4695 6838 8213 | 0802 2556 3721 5331 6420 8762 |
| 0734 1914 3376 4837 6931 8415 | 1104 2560 3760 5370 6500 8797 |
| 0738 1931 3422 4923 7017 8761 | 1109 2702 3903 5389 6643 8870 |
| 0859 2181 3466 5070 7270 8961 | 1131 2772 4067 5472 6841 9044 |

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:08/05/24

| DAY - THANGAM SERIES Dr No:238 | DAY - VAIRAM SERIES Dr No:97 |
|---|---|
| 1st Prize Rs.100000/- 625315 | 1st Prize Rs.50000/- 417199 |
| 2nd Prize Rs.7000/- 77292 | 2nd Prize Rs.7000/- 70768 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04983 07971 10096 12211 14400 | 05356 07850 20865 25806 34692 |
| 30810 45484 49802 78921 80291 | 37808 46273 79425 81274 83348 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0036 1028 2637 4242 4343 6013 6342 | 3567 5142 5622 5820 6756 8404 8625 |
| 6656 8500 8744 | 8898 9090 9316 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0275 1091 2445 4947 4957 5201 5311 | 0750 2364 2866 4858 5898 6220 7919 |
| 6958 9726 9987 | 8207 8735 9998 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1770 2980 4485 5739 6891 9008 | 0137 1135 3263 5285 6309 7598 9224 |
| 0076 1837 2988 4593 5815 6989 9075 | 0189 1258 3266 5302 6424 7731 9260 |
| 0263 1877 2989 4638 5857 6991 9346 | 0213 1295 3412 5416 6724 7846 9307 |
| 0333 2137 3038 4810 5889 7198 9450 | 0228 1305 3507 5438 6729 7961 9321 |
| 0425 2208 3063 4971 5943 7218 9675 | 0482 1896 3755 5467 6761 8073 9362 |
| 0654 2283 3111 5129 6037 7406 9730 | 0547 1919 3781 5482 6875 8161 9535 |
| 0712 2285 3205 5218 6058 7516 9813 | 0558 2128 3876 5508 6977 8314 9733 |
| 0863 2396 3706 5301 6179 8135 9835 | 0639 2177 3888 5520 7061 8341 9867 |
| 1084 2448 3759 5447 6192 8179 9880 | 0677 2385 4019 5606 7075 8468 9967 |
| 1157 2490 3867 5450 6209 8233 9925 | 0702 2799 4371 5626 7096 8479 9993 |
| 1236 2691 3887 5494 6320 8283 | 0860 2893 4409 5788 7271 8537 |
| 1284 2699 4066 5547 6365 8366 | 0909 3019 4841 6004 7315 8716 |
| 1293 2735 4158 5548 6506 8383 | 1016 3045 4987 6013 7348 8816 |
| 1309 2740 4385 5593 6706 8528 | 1031 3147 4991 6083 7544 8918 |
| 1692 2887 4458 5712 6833 8828 | 1064 3166 5061 6136 7597 9187 |

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:08/05/24

| DAY - KUMARAN SERIES Dr No:238 | DAY - VISHNU SERIES Dr No:238 |
|---|---|
| 1st Prize Rs.50000/- 348408 | 1st Prize Rs.50000/- 536942 |
| 2nd Prize Rs.7000/- 87294 | 2nd Prize Rs.7000/- 14231 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05329 13292 17323 22287 34898 | 04516 19333 30740 35627 48672 |
| 48679 51856 53731 61680 83511 | 52080 58189 59339 73748 94893 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0718 0751 1314 3125 3705 4682 5587 | 0131 1945 2479 2988 3766 4543 5321 |
| 6548 6840 9856 | 5880 6657 9828 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2482 2877 3580 4167 4404 5238 6504 | 0415 1142 1720 1964 4483 5740 7543 |
| 6940 7525 9213 | 8205 9192 9303 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0238 1293 2247 3319 5414 7194 8551 | 0143 1709 3219 4686 5955 7511 9161 |
| 0245 1368 2286 3333 5461 7218 8583 | 0180 1798 3383 4758 5959 7514 9307 |
| 0358 1421 2299 3436 5464 7381 8661 | 0247 1841 3464 4762 6321 7747 9386 |
| 0378 1495 2452 3438 5483 7415 8733 | 0303 1852 3494 4789 6435 7979 9546 |
| 0379 1537 2548 3749 5591 7422 8913 | 0436 1918 3877 4796 6445 8027 9558 |
| 0550 1539 2639 3812 5916 7512 9293 | 0449 2129 4056 4819 6496 8059 9663 |
| 0595 1541 2640 3819 6163 7658 9304 | 0561 2175 4115 4930 6673 8152 9775 |
| 0669 1662 2699 4142 6260 7820 9713 | 0639 2345 4141 5174 6781 8160 9799 |
| 0689 1831 2847 4281 6520 7821 9903 | 0752 2383 4213 5325 6825 8429 9901 |
| 0747 1999 2870 4495 6686 7836 9966 | 0916 2458 4216 5370 6872 8618 9948 |
| 0830 2041 2896 4659 6728 7859 | 0961 2489 4405 5557 7007 8642 |
| 0833 2048 2903 4815 6783 7975 | 1003 2632 4493 5685 7076 8699 |
| 0854 2049 3001 4819 6803 8075 | 1078 2681 4591 5715 7128 8719 |
| 0861 2066 3080 5053 6875 8175 | 1248 2743 4592 5939 7157 8852 |
| 0983 2141 3110 5217 6995 8391 | 1295 3040 4662 5944 7487 8876 |

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:08/05/24

| DAY - ROSA SERIES Dr No:238 | DAY - DEAR SERIES Dr No:238 |
|---|---|
| 1st Prize Rs.100000/- 432123 | 1st Prize Rs.100000/- 938845 |
| 2nd Prize Rs.7000/- 05531 | 2nd Prize Rs.7000/- 94726 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03309 13908 20024 40965 42425 | 05267 09408 17812 18204 34586 |
| 70956 74720 77446 80089 90456 | 64589 66746 70683 85084 94066 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0091 0244 1407 1682 4139 4593 5741 | 0070 0221 0827 3104 3122 3508 5595 |
| 6742 7651 9976 | 6293 7853 8090 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1512 3194 3791 4622 4768 5205 8266 | 2291 2538 2577 3500 5265 5898 7093 |
| 8476 8559 9551 | 7756 9146 9567 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0090 1920 3025 4923 6581 7578 9139 | 0347 1712 2911 4446 5648 6770 8880 |
| 0094 1994 3153 5038 6622 7599 9233 | 0398 1939 3113 4721 5799 7104 9179 |
| 0231 2053 3167 5166 6788 7698 9392 | 0461 1948 3265 4926 5823 7110 9350 |
| 0415 2217 3257 5210 6798 7719 9560 | 0529 2034 3315 4929 5830 7365 9413 |
| 0702 2230 3290 5246 6835 7914 9669 | 0622 2068 3387 4947 5934 7453 9590 |
| 0701 2321 3389 5749 6861 7919 9717 | 0713 2082 3398 5065 5949 7719 9615 |
| 0781 2368 3564 5788 6862 8066 9825 | 0724 2132 3512 5067 5997 7817 9646 |
| 0843 2395 3773 5819 6872 8453 9837 | 0734 2222 3558 5132 6060 8155 9807 |
| 0936 2415 3889 5867 6929 8459 9851 | 0873 2348 3693 5193 6211 8165 9835 |
| 1025 2576 4228 5950 6984 8515 9886 | 0961 2373 3961 5196 6212 8228 9872 |
| 1179 2605 4320 6349 7192 8596 | 1055 2568 4153 5226 6332 8249 |
| 1339 2646 4390 6402 7348 8797 | 1385 2604 4173 5262 6567 8475 |
| 1517 2799 4697 6458 7366 8900 | 1456 2711 4179 5292 6610 8523 |
| 1775 2867 4717 6516 7428 8920 | 1488 2790 4211 5335 6709 8770 |
| 1826 2919 4719 6540 7480 8950 | 1588 2812 4312 5397 6728 8782 |

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:08/05/24

| DAY - NALLANERAM SERIES Dr No:238 | DAY - MANI SERIES Dr No:97 |
|---|---|
| 1st Prize Rs.50000/- 197428 | 1st Prize Rs.50000/- 685555 |
| 2nd Prize Rs.7000/- 97270 | 2nd Prize Rs.7000/- 19888 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09304 15680 31070 35916 53257 | 36433 45005 47940 53947 63042 |
| 54768 84532 89712 95114 97165 | 83554 86327 88433 92710 95576 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0757 1295 2759 3461 3999 4367 5922 | 0058 1315 3523 3576 3577 4696 6691 |
| 6698 6752 9169 | 7643 7693 7902 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2316 2571 2973 3267 3840 4551 5008 | 0004 2103 2454 3926 4589 6050 7478 |
| 6286 7152 8830 | 8381 9695 9709 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0083 1247 2363 3386 4684 6386 8791 | 0143 1277 2743 4068 5415 7067 8695 |
| 0118 1251 2385 3452 4717 6420 9061 | 0155 1290 2745 4076 5495 7118 8868 |
| 0149 1408 2479 3691 4809 6478 9282 | 0170 1294 3114 4081 5508 7318 9092 |
| 0238 1414 2633 3727 4861 6507 9558 | 0229 1352 3166 4157 5594 7362 9283 |
| 0352 1528 2656 3894 4957 6598 9564 | 0266 1459 3178 4221 5633 7404 9485 |
| 0355 1547 2711 4024 5005 6631 9633 | 0270 1555 3188 4381 5676 7594 9608 |
| 0394 1564 2795 4058 5315 6679 9916 | 0329 1587 3207 4493 5705 7697 9621 |
| 0407 1568 2960 4274 5523 6851 9927 | 0356 1666 3260 4497 5878 7740 9623 |
| 0530 1687 3014 4277 5534 7027 9971 | 0673 1767 3298 4559 6115 7866 9643 |
| 0603 1725 3059 4279 5639 7178 9973 | 0799 1784 3306 4721 6402 7911 9887 |
| 0610 1772 3069 4297 5870 7385 | 0821 2091 3509 4729 6457 8013 |
| 0742 1922 3254 4335 5941 7635 | 0853 2266 3552 4976 6584 8279 |
| 0905 2049 3262 4480 5985 7705 | 0877 2329 3568 5179 6721 8373 |
| 0919 2078 3277 4655 6066 8376 | 0918 2377 3696 5189 6732 8428 |
| 1234 2190 3356 4657 6376 8647 | 0999 2514 3885 5307 6825 8681 |

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:08/05/24

| SWARNALAXMI SERIES Dr No:238 | DAY - LION SERIES Dr No:97 |
|---|---|
| 1st Prize Rs.50000/- 831311 | 1st Prize Rs.50000/- 396847 |
| 2nd Prize Rs.7000/- 75839 | 2nd Prize Rs.7000/- 54780 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14556 16385 23412 39580 49998 | 17492 28759 35448 48551 59594 |
| 59573 63404 71321 84346 93264 | 64106 72259 77677 84523 99976 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1027 1097 1901 2479 2825 3293 5030 | 1258 1632 2478 4263 4724 5393 5551 |
| 8207 8360 8720 | 7473 8871 9916 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0316 1383 1405 2525 2888 4181 5123 | 1648 1970 2016 3938 4105 5726 5904 |
| 5784 6141 6884 | 6836 7264 7563 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1711 2521 3840 6435 8321 9372 | 0138 1312 2664 4528 6453 7569 8919 |
| 0072 1836 2805 3993 6663 8482 9456 | 0142 1324 2775 4678 6463 7725 8978 |
| 0122 1919 2816 4321 6917 8536 9459 | 0231 1647 3078 4771 6520 7758 9035 |
| 0331 1932 2907 4592 6970 8554 9532 | 0238 1801 3192 4796 6521 7788 9226 |
| 0673 1996 2973 4739 7198 8736 9535 | 0246 1842 3200 5045 6632 7793 9344 |
| 0963 2216 3117 4870 7402 8839 9704 | 0321 1877 3203 5049 6650 7929 9465 |
| 0985 2243 3180 4942 7545 8847 9768 | 0362 1892 3261 5073 6654 7979 9514 |
| 1049 2278 3242 5136 7576 8883 9846 | 0396 1912 3400 5136 6672 8214 9536 |
| 1293 2362 3376 5369 7717 8987 9874 | 0631 1980 3436 5523 6913 8257 9555 |
| 1312 2385 3383 5489 7841 9086 9963 | 0702 2060 3553 5630 6988 8263 9861 |
| 1360 2420 3428 5677 7857 9115 | 0735 2071 3561 5636 7102 8321 |
| 1367 2457 3560 5745 7951 9160 | 0774 2085 3888 5800 7170 8441 |
| 1400 2484 3666 6080 8063 9176 | 0855 2436 4230 6111 7376 8620 |
| 1401 2491 3824 6128 8098 9253 | 1031 2574 4395 6145 7534 8649 |
| 1438 2520 3833 6313 8157 9284 | 1268 2622 4406 6301 7548 8877 |



బుధవారం కలికిరిలో జరిగిన ప్రధాని మోడీ బహిరంగ సభకు హాజరైన జనసందోహం

# ఐదేళ్లుగా అభివృద్ధి శూన్యం

>> ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆయన భరోసా కల్పించారు.

**అభివృద్ధికి వైఎస్సార్సీసహకరించడం లేదు: ప్రధాని నరేంద్రమోడీ**

ఆంధ్రప్రదేశ్‌ను ఎన్నో రకాలుగా అభివద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న ప్రస్తుత అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సహకారం అందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ ప్రభుత్వ నినాదం పేద ప్రజలకు ఇంటింటికి కుళాయి, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసి ఇతర దేశాలలో ఉన్న ఎన్నారైలకు సహకారం అందించడం మోదీ సర్కార్ ఆశయమని ప్రధాని అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను భారతదేశంలో గుర్తించి రెండు సార్లు ఇంటికి పంపించారని పేద ప్రజల కోసం ఎన్‌డీఏ ప్రభుత్వం పరిశ్రమలను అభివద్ధి చేసి కడప-బెంగుళూరు రైల్వే లైనులను బెంగుళూరు- తిరుపతి, నాలుగు, ఆరు రోడ్లకు నిధులు మంజూరుచేసి పనులు సైతం వేగవంతం అవుతుండటంతో ఇక్కడ ప్రజలు ఎన్‌డీఏ కూటమికి సహకారం అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దక్షిణాధి రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా బుల్లెట్ ట్రైన్ ప్రయాణించేందుకు నిధులు మంజూరు చేస్తామని ఆయన భరోసా ప్రకటించారు. కడప స్టీలు ఫ్యాక్టరీతో పాటు మరెన్ని ఫ్యాక్టరీలను ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేయడంలో ముందు ఉంటామని ఆయన తెలిపారు.

**రౌడీల రాజ్యం పోవాలంటే ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి రావాలి:**

ఆంధ్రప్రదేశ్‌లో రౌడీల రాజ్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలంటే మరోసారి ఎన్‌డీఏ కూటమిని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. సమర్ధవంతుడు పరిపాలనాధ్యక్షులు మచ్చలేని వ్యక్తిగా ఉన్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని ఎన్‌డీఏ కూటమిలో రాజంపేట పరిధిలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసమావేశంలో కేంద్ర, రాష్ట్ర అధికారులు, మాజీ మంత్రి నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాన్, నాగబాబు, ఎంపీ అభ్యర్థులు తిరుపతి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు , రాజంపేట అభ్యర్థి నల్లారి కిరన్‌కుమార్‌రెడ్డి లతో పాటు రాజంపేట, తిరుపతి, చిత్తూరు ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీకి బ్రహ్మారథం

>> పోటెత్తారు.ప్రజలకు అభివాదం చేస్తూ కూటమి అగ్రనేతలు ముందుకు సాగారు.ఈ రోడ్ షో బెంచి సర్కిల్ వరకు కొనసాగింది.మున్సిపల్ స్టేడియం వద్ద ప్రధానిని అమరావతి రైతులు,మహిళలు చుట్టుముట్టారు.వారికి ప్రధాని అభివాదం చేసారు.ప్రధాని మోడీ ,చంద్రబాబు.పవన్ పాల్గొన్న రోడ్ షో విశేష స్పందన లభించింది. ఈ రోడ్‌షోలో జనం వైపు ముకుళిత హస్తాలతో ప్రధాని అన్ని వైపులకు చూస్తూ అభివాదం చేసారు.యువతీ,యువకులు రోడ్డు పక్కన నిలిచి "మోడీ,మోడీ' అని నినాదాలు చేస్తుంటే ప్రధాని వారి చేయి చూపిస్తూ హాయ్ చెప్పారు.యువకులు మోడీ ప్రజ రథంపై ఉన్న దృశ్యాల్లో తమను చూసుకునేందుకు సెల్ఫీ దిగారు.అంచనాలకు మించి సక్సెప్ అయ్యిందన్న ఆనందం కూటమి నేతల్లో వెల్లివిరిసింది.ఈ రోడ్ షోతో ప్రధాని ఎపి ఎన్నికల ప్రచారం ముగిసట్టు అయింది. ఈ షోలో టిడిప, బిజెపి కార్యకర్తలు భారీగా పాల్గొన్నా,పవన్ కల్యాణ్ అభిమానుల బిందాస్‌తో హడావిడి సృష్టించారు. రాష్ట్రంలో మే13న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రధాని పర్యటన కూటమి నేతల్లో జోష్ నింపింది.

# మరో ముగ్గురు పోలీసు అధికారులపై ఇసి బదలీ వేటు

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** మరో ముగ్గురు పోలీసు అధికారులపై ఎన్నికల కమీషన్ బదిలీ వేటు వేసింది. మాచర్ల సీఐ పి.శరత్‌బాబు, కారంపూడి సిఐ చిన్నమల్లయనఓయ.వెల్దుర్తి ఎస్ఐ వంగా శ్రీహరిని బదిలీ చేస్తూ ఇసి ఆదేశాలు జారీ చేసింది. కిందిస్థాయి అధికారులకు వెంటనే బాధ్యతలు అప్పగిం చాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.బదిలీ చేసిన అధికారులకు ఎన్నికల విధులు అప్పగించొద్దని ఇసి స్పష్టం చేసింది. తెలుగుదేశం పార్టీ నేతల ఫిర్యాదు మేరకు ఈసీ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

# వారం - వర్జ్యం

**తేది : 09-05-2024, గురువారం**
**శ్రీ క్రోధి నామ సంవత్సరం,**
**వైశాఖమాసం, ఉత్తరాయనం,**
**వసంత ఋతువు, బహుళపక్షం,**
శు.పాడ్యమి ఉ.6.22, విదియ తె.4.18
కృత్తిక రా.11.55, వర్జ్యం రా.3.09-4.40
దు.సా.ఉ.10.03-10.54, మ.3.12-4.03
శుభసమయం ఉ.6.21-8.02,
మ.12.26-2.32
రాహుకాలం - మ.1.30-3.00

# వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. స్థాన మార్పు సూచనలు వుంటాయి.

**వృషభం :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. మిత్రుల సహాయ సహకారాలు అందుకుంటారు.

**మిథునం:** దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం:**బంధువర్గం నుండి విలువైన సమాచారం అందుతుంది. శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి. చేపట్టిన పనులలో పూర్తవుతాయి.

**కన్య :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. స్వల్పధనలాభం పొందుతారు.

**తుల :** వాహన సౌఖ్యం పొందుతారు. సోదరుల నుండి ఆసక్తి కరమైన సమాచారం తెలుసుకుంటారు.

**వృశ్చికం:**కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. బంధువుల ద్వారా ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఋణ వత్తిడులు తొలగుతాయి.

**కుంభం :** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. దైవ దర్శనం చేసుకుంటారు.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 87.6% ఉత్తీర్ణత

>> 70.46శాతం ఉత్తీర్ణత సాధించారు. కనీస అర్హతకు 30 మార్కులు కాగా,ఎస్‌సీ,ఎస్‌టీ అభ్యర్థులకు కనీస అర్హత నుంచి మినహాయింపు ఉందన్నారు.ఆరుగురు అభ్యర్థులు 120కి 120 మార్కులు సాధించారు. చల్లా నాగసత్యవర్ధిని, పులబంధం మోహిత్ కృష్ణసాయి, జొన్నలగడ్డ యశ్వంత్ సాయి,శీలం శ్రీరామ్ భావదీప్,పోతుల జ్ఞాన హారిత,కుమ్మరపురుగు లోకేష్ శ్రీహర్షలకు మొదటి ర్యాంకు లభించింది.119 మార్కులు సాధించిన శీలం ఐశ్వర్య,దేవాశ్రీవేద్,గొల్లప్రభాస్ తేజ, కాకర్ల శ్రీసాయినాగ్, సిరిమల్ల లక్ష్మి తనుష్కలకు రెడ్డిజీవన్ గుడ్డ పాహితీలకు తరువాతి వరుస ర్యాంకులు సాధించారు.

# FORMAT C-1
## DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **RAMAKRISHNAREDDY PINNELLI**
**H.No. 1-111, Kandlakunta Village,Veldurthy Mandal, Palnadu District**
Name of political party : **Yuvajana Sramika Rythu Congress Party**
(Independent candidates should write "Independent" here)
Name of Election : Andhra Pradesh State legislative Assembly
Name of Constituency : **101 - MACHERLA**

I, **RAMAKRISHNAREDDY PINNELLI** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal case

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Hon'ble II Additional Junior Civil Judge, Guntur. | CC No. 7/2024 In FIR No.125/2019 of Macherla Town Police Station, 12.04.2019 | No Summon is received from the court. | 147, 148, 427, 307 R/W 149. 188 IPC, Sec 32 Police Act-1861, 132(1) Representation of People Act- 1951 The allegation is that on 11-04-2019 after the completion of election about 5.45 Pm the candidate along with 24 others who are the supporters of YSR congress party formed into a unlawful assembly armed with weapons and attacked the defacto complainant and others and damaged the vehicles. |
| 2 | Hon'ble II Additional Junior Civil Judge, Guntur. | CC No. 4/2024. in FIR No.92/2019 of Macherla Town Police Station, 22.03.2019 | No Summon is received from the court. | 143, 188 IPC, R/W 34 IPC & 32 Police Act-1861, Sec 131 Representation of people Act- 1951. The allegation is that on 21-03-2019 the candidate along with 6 others participated in the nomination program of A1 and there after participated in huge gathering by violating the model code of conduct of General Election 2019. |
| 3 | In the special Court for trail of criminal cases related to elected MP's and MLA's Vijayawada. | CC No: 9/2022. in FIR No. 331/2018 Gurazala Town Police Station, Dt. 21.12.2018 | No Summon is received from the court. | 143, 341, 188 R/w. 149 of IPC On 21-12-2018 the candidate and 15 others conducted Rasta-Rhoko on Macherla Guntur State High Way by obstructing the free flow of public and traffic. |
| 4 | Hon'ble IV Additional District Sessions Judge CUM SC/ST District Session Judge, Guntur. | SC. 56/S/2020. In FIR No. 75 /2014 of Machavaram Police Station, Dt. 07.10.2014 | No Summon is received from the court. | 147, 148, 324, 307, 354, 427, R/w 149 of IPC and Section 3(i)(x), 3(2)(V), 3(1)(xi) of SC ST POA Act 1989 & Sec 3 of Explosive Substances Act. The allegation is that on 07.10.2014 thecandidate conspired with A1 and others made an attempt to take back the lands of Saraswathi industries from the persons who are in possession and abused and insulted the defacto complainant by using the caste name. And committed the act of atrocity by using the Explosives. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of orders(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| Nil | Not Applicable | Not Applicable | Not Applicable |

* In the case of election to Council of States or election to Legislative Councii by MLAs, mentioned the election concerned in place of name of constituency.

Sd/- **RAMAKRISHNAREDDY PINNELLI**

# 10 వారాలు వాయిదా

>> సీనియర్ న్యాయవాది సిద్ధార్థలూథ్రా కల్పించుకోని ఈ విషయాన్ని తాము కోర్టుకే వదిలిపెడుతున్నామని, ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేద న్నారు. తమకు 17ఏ ఆధారంగా బెయిల్ ఇవ్వలేదని, ఆ అంశంపై సుప్రీం కోర్టు నిర్ణయం వెలువరించక ముందే హైకోర్టు బెయిల్ మంజూరుచేసినట్లు తెలిపారు. తాము 52 రోజులు జైల్లో ఉండి వచ్చాక ఛార్జిషీట్ దాఖలుచేశారని ప్రస్తుతం దాని పరిస్థితోంటో రాష్ట్ర ప్రభుత్వమే చెప్పాలన్నారు. జస్టిస్ త్రివేది జోక్యం చేసుకుంటూ 17ఏ పై త్రిసభ్య ధర్మాసనం నిర్ణయం వెలువరించేవరకూ ఈ కేసును తాత్కాలికంగా వాయిదా చేస్తామన్నారు. ప్రభుత్వ న్యాయవాది రంజిత్‌కుమార్ వాదిస్తూ ఛార్జిషీట్‌కు సీఆర్‌పీసీ 173(8) అనుమతి తీసుకున్నామని, కేసు ఇంకా పెండింగ్‌లో ఉందని, ప్రభుత్వం దర్యప్తు కొనసాగిస్తోందని చెప్పారు. 17-ఏ అంశాన్ని తాము జులైలో మెన్షన్ చేస్తామన్నారు. సిద్ధార్థలూథ్రా జోక్యం చేసుకుంటూ ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేస్తోందని సిఐడి తరపు న్యాయవాది చెబుతున్నారని, అదే తమకు సమస్య అన్నారు. రంజిత్‌కుమార్ జోక్యం చేసుకుంటూ ప్రభుత్వం అంటే దర్యాప్తు అధికారి అని వివరణ ఇచ్చారు. ఆ వాదనను చంద్రబాబు తరపు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా ఖండించారు.హైకోర్టు బెయిల్ ఇస్తూ జారీచేసిన ఉత్తర్వులో తాము పేర్కొన్న అభిప్రాయాలేవీ విచారణకు అడ్డుకావని, ఎలాంటి ప్రభావానికి లోనుకాకుండా దర్యాప్తు సంస్థ విచారణ కొనసాగించుకోవచ్చని చెప్పిందని గుర్తుచేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ త్రివేది కేసును పది వారాలకు వాయిదా వేస్తున్నామని చెప్పి విచారణ ముగించారు.దీనిపై తక్షణం విచారణ చేసట్టాల్సిన అవసరం ఉందని అనుకోవట్లేదని, వేసవి సెలవుల తర్వాత వింటామని పేర్కొన్నారు. 17ఏ కేసును త్రిసభ్య దర్మాసనం ముందు లిస్ట్ చేయడంపై తాము సెలవుల తర్వాత సీజేఐ ధర్మాసనం ముందు మెన్షన్ చేస్తామని రంజిత్‌కుమార్ పేర్కొన్నారు.

# మేం రాగానే మెగా డిఎస్సీ

>> తప్పు చేస్తున్న అధికారులను ఎలక్షన్ కమీషన్ మారిస్తే గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించండి. అభివృద్ధి సంక్షేమం సమంగా చూస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళతామన్నారు. గన్నవరంలో వంశీ మంచివాడనుకుని 2014లో మద్దతు ఇస్తే తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన అన్న ఎన్‌టిఆర్ కుమార్తె భువనేశ్వరిని గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ కించపరచటం దారుణమన్నారు. భువనేశ్వరీని కించపరచటం అంటే నాసోదరిని అవమాన పరచినట్లే ఎక్కడో జరిగిందంటే రేపు మనింట్లోనే జరుగుతుంది మహిళలను కించపరచిన వంశీని ఓడించాలని పవన్ పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే వంశీ మోహన్ అవినీతికి దడిసి పారిశ్రామికవేత్తలు పారిపోయారని ఆరోపించారు. రాష్ట్ర క్షేమం కోసం, గన్నవరంలో మీబిడ్డల భవిష్యత్ కోసం వంశీని ఓడించాలని పవన్ పిలుపునిచ్చారు. యార్లగడ్డ వెంకట్రావ్ మంచి వ్యక్తిఅని గతంలో స్వల్ప తేడాతో ఓటమి చెందినా ఇక్కడే ఉండి గన్నవరం ప్రజలకు సేవచేయాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నారని చెప్పారు. బూతులు తిట్టకపోవటం, హుందాగా ఉండటం వల్లే యార్లగడ్డకు అన్యాయం చేసారని పేర్కొన్నారు. జనసేన మద్దతుదారులు అందరూ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానన్న పవన్ విమానాశ్రయ విస్తరణ నిర్వాసితులు, మల్లవల్లి భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బ్రహ్మలింగయ్య చెరువు మట్టిని అమ్ముకుని కోట్లు దండుకున్నారని. ఈచెరువును రిజర్వాయర్‌గా మార్చి, పర్యాటక ప్రాంతంగా అభివృద్ది చేస్తామని తెలిపారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో పూర్తిస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పవన్ హామీల వర్షం కురిపించారు. రౌడీయిజం చేసే నాయకుల్ని ఎదిరించండి వారికి ఓటుతో బుద్ధి చెప్పండన్నారు. వైసిపి దాష్టికాలను ఎదుర్కొన్న చింతమనేని ప్రభాకర్‌ను గెలిపించాలని, బందరు యంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరిని, నూజివీడు అభ్యర్థి కెపి.సారధిని, పెనమలూరు అభ్యర్ధి బోడే ప్రసాద్‌ను గెలిపించాలని పవన్‌కళ్యాణ్ పిలుపు నిచ్చారు.

# కొట్టేసిన 'క్యాట్'

>> తీర్పును ప్రకటించింది.ఆయన సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆయనకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని సస్పెన్షన్ కాలానికి జీతభత్యాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రక్షణ సామాగ్రి కొనుగోలు వ్యవహారంలో జరిగిన అక్రమాల వ్యవహారాల్లో రావు పాత్ర ఉందని అనుమానిస్తూ ఎపి ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. దీనిపై రావు క్యాట్‌ను ఆశ్రయించారు.క్యాట్ రావును ప్రభుత్వం సస్పెండ్ చేయడాన్ని సమర్ధించింది.దాంతో ఎపి హైకోర్టును ఆశ్రయించారు.ఆ న్యాయస్థానం సస్పెన్షన్ కొట్టివేసింది. హైకోర్టు తీర్పునే ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్‌చేసింది. సర్వీసులో ఉన్నఅధికారిని రెండేళ్ళకంటే ఎక్కువ కాలం సస్పెన్షన్‌లో ఉంచొద్దని ఆదేశిస్తూ సస్పెన్షన్ రద్దు చేసింది. వెంకటేశ్వర రావుకు పోస్టింగ్‌ను న్యాయస్దానం ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది.,ఈ పరిణా మాల నడుమ కొద్ది రోజులకే గతంలో ఏ కారణంతో సస్పెండ్ చేసారో,తిరిగి అదే కారణంతో మరోసారి ప్రభుత్వం రావునుసస్పెండ్‌దీంతో క్యాట్‌ను రావు ఆశ్రయిచడంతో విచారణ అనంతరం ఆయన సస్పెన్షన్‌ను కొట్టివేసింది.




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 99 పేజీలు: 16 వెల: 6.50

14న ప్రధాని మోడీ వారణాసిలో నామినేషన్ 5లో

జూన్ 4న దేశంలో తొలి ప్రైవేటు రైలు




కూటములు కట్టినా.. కుట్రలు చేసినా చివరికి చరిత్ర చెత్త బుట్టలో దుష్ట చతుష్టయం

సరికొత్త చరిత్ర లిఖిస్తూ జగన్

Issued by YSR Congress Party


# ఐదేళ్లుగా అభివృద్ధి శూన్యం



బుధవారం కలికిరి బహిరంగసభలో ప్రధాని మోడీకి జ్ఞాపికను బహూకరిస్తున్న మాజీ సిఎం కిరణ్‌కుమార్

## ఎన్డీఏ వస్తేనే సత్వర పురోభివృద్ధి

## 400 పైగా సీట్లతో అధికారంలోకి వస్తాం

## వైఎస్సార్సీ మంత్రులు ఇసుక మాఫియాలో కూరుకుపోయారు

## కలికిరి బహిరంగ సభలో ప్రధాని మోడీ

**పీలేరు, మే 8 ప్రభాతవార్త:** పీలేరు నియోజకవర్గం లోని కలికిరిలో బుధవారం ఎన్నికల ప్రచారం నిమిత్తం బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోడీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని మాట్లాడుతూ భారతదేశంలో మరోసారి 400 సీట్లుకు పైగా భారతీయ జనతాపార్టీ ఏర్పాటుచేస్తుందని అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రౌడీ రాజకీయాన్ని అణగదొక్కాలంటే ఎన్డీయే కూటమిని బలపరచాలని వైఎస్సార్ మంత్రులు ఇసుక మాఫియాలో కూరుకుపోయి పేద ప్రజల రక్తం పీల్చుకు తింటున్నారని, రాష్ట్రంలో 5 సంవత్సరాలుగా అభివద్ధి శూన్యం అని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే ప్రజల కళలు సహకారం చేసేందుకు సులభతరం అవుతుందని కలికిరి బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోడీ అన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేట పార్ల మెంటు బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఏర్పాటుచేసిన బహిరంగ సభకు లక్షలాదిమంది ప్రజల సమక్షంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగిస్తూ రాయలసీమ రైతులు రాష్ట్రానికి వెన్నుముఖ లాంటివారని రాయలసీమలోనే ఎంతోమంది ముఖ్యమంత్రులుగా కూడా పనిచేసిన చరిత్ర ఉందని, రాయలసీమలో ముఖ్యంగా టమోటా గిడ్డంగులు లేక రైతులు పండించిన పంటలను నిల్వచేయలేక నష్టపోతున్నారని వాటిని దష్టిలో ఉంచుకుని పార్టీ ఏర్పడిన అనంతరం స్టోరేజీ కోసం గిడ్డంగులు నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు. తిరుపతి వెంకన్నస్వామి సన్నిధిలో గతంలో కూడా ఎన్నోసార్లు వచ్చి స్వామి ఆశీస్సులు పొందానని అటువంటి వెంకటేశ్వరస్వామి రాయల సీమలో వెలసి ఉండటం రాయలసీమ ప్రజలు చేసుకున్న అధష్టమని ఆయన కొనియాడారు. మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఏర్ప డటం ఖాయమని దేశంలోనే ఆదర్శ వంత మైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశానికి బిజెపి >>2



బుధవారం విజయవాడ రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్

# విజయవాడలో మోడీకి బ్రహ్మారథం

## రోడ్‌షోలో ఒకే వాహనంపై మోడీతో పాటు చంద్రబాబు, పవన్

## మూడు పార్టీల జెండాలతో కళకళలాడిన బెజవాడ

**విజయవాడ.మే8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీకి విజయవాడ నగర ప్రజలు బ్రహ్మ రథం పట్టారు.నగరంలో బుధవారం సాయంత్రం తరువాత నరేంద్రమోడీ ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా స్థానికంగా స్టేడియం నుంచి ప్రధాని నరేంద్రమోడీ ప్రచారం రథం ఎక్కారు.అప్పటికే వివిధ ప్రాంతాలను భారీ సంఖ్యలో జనం అక్కడికి చేరుకుని, ప్రధానితోకలసి టిడిపి అగ్రనేత చంద్ర బాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు ఎక్కారు. బిజెపి, టిడిపి, జనసేన నేతలు, >>2

# పాలిసెట్‌లో 87.6% ఉత్తీర్ణత

## ఆరుగురికి 120/120 మార్కులు



బుధవారం పాలిసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న సాంకేతిక విద్యా కమిషనర్ నాగరాణి చదలవాడ

**విజయవాడ,మే8, ప్రభాతవార్త ప్రతినిధి:** పాలిసెట్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. విజయవాడలో సాంకేతిక విద్యా కమీషనర్ నాగరాణి చదలవాడ ఫలితాలను విడుదల చేసారు. ఏప్రిల్ 27న పాలిసెట్ నిర్వహించారు.మొత్తం 1.42లక్షల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజర య్యారు.వారిలో 1.24లక్షల మంది అర్హత సాధిం చారు. మొత్తం 87,61శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు సాంకేతిక విద్యాశాఖ ప్రకటించింది.ఇందులో బాలికలు 50,710 మంది అంటే 89.81శాతం, [illegible] శాతం ఉత్తీర్ణతల సాధించారు.ప్రవేశ పరీక్షలో మొత్తం మార్కులు ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులకు ర్యాంకులు కేటాయించినట్లు సాంకేతిక విద్యా కమీషనర్ నాగరాణి చదలవాడ తెలిపారు. విశాఖ జిల్లాలో 87.17శాతం మంది అత్యధికంగా అర్హత సాధించారు. అత్య ల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో >>2



## చంద్రబాబు బెయిలు రద్దుకేసు 10 వారాలు వాయిదా

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో విపక్షనేత నారా చంద్రబాబుకు రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దుచేయాలని కోరుతూ ఎపి ప్రభుత్వం వేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు 10 వారాలకు వాయిదా వేసింది. 17 ఏ అంశంపై త్రిసభ్య ధర్మాసనం నిర్ణయం వెలువడ్డాక దీన్ని పరిశీ లిస్తామని జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులిచ్చింది. విచారణలో ఎపి సిఐడి తరపున సీనియర్ న్యాయవాది రంజిత్‌కుమార్ వాదిస్తూ 17ఏ అంశాన్ని త్రిసభ్య ధర్యాసనానికి ప్రతిపా దించిన కేసు పెండింగ్‌లో ఉందని, దానిపై నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. జస్టిస్ త్రివేది స్పందిస్తూ ఆ అంశం తేలాక ఈ కేసును విచారణకు స్వీకరిస్తామని చెప్పొచ్చా అని ప్రశ్నిం చారు. చంద్రబాబు తరపున >>2

# మేం రాగానే మెగా డిఎస్సీ

## తప్పుచేస్తున్న అధికారులను ఇసి తొలగిస్తే గగ్గోలెందుకు?

## ఇసుక ఉచితంగా ఇస్తాం

## భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాం

## హనుమాన్ జంక్షన్ బహిరంగ సభలో పవన్



బుధవారం హనుమాన్‌జంక్షన్ బహిరంగ సభలో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

**హనుమాన్‌జంక్షన్(కృష్ణా), మే 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరో 25రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, తమ ప్రభుత్వం అధి.కారంలోకి రాగానే మెగా డిఎస్సీ ప్రకటిస్తామని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం కృష్ణాజిల్లా హను మాన్‌జంక్షన్‌లో జరిగిన బహిరంగసభలో పవన్ ప్రసంగిస్తూ రాష్ట్రఅభివృద్ధి కోసమే మూడుపార్టీలు కూటమి కట్టామని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా ఇసుక ఇవ్వటంతోపాటు భవననిర్మాణ కార్మికు లకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విజయవాడ కనకదుర్గమ్మ రథానికి ఉన్న వెండి సింహాలను దొంగిలిస్తే ఈప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడాలేదని మండిపడ్డారు. ఇంకా ఎదురు వెండిసింహాలు పోతే ఏంచేసుకుంటామని అనటం శోచనీయమన్నారు. దేవుళ్లని అవమానిస్తున్నారని, ఏమతానికి చెందిన దేవుడిని అయినా అగౌరవ పరచిన వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో విలువలు పాటించాలని విలువలు లేని నాయకుల్ని చిత్తుచేయాలని విజ్ఞప్తి చేసారు. తనను ఓడించేందుకు కూటమి కట్టారు అంటూ జగన్ శాపనార్థాలు పెడుతున్నారని మెము ఉన్నది నిన్ను గెలిపించటానికా ప్రశ్నించారు. >>2



## సీనియర్ ఐపిఎస్ అధికారి ఎబివి సస్పెన్షన్‌ను కొట్టేసిన 'క్యాట్'

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపిఎస్ అధికారి బి వెంకటేశ్వరరావు సస్పెన్షన్‌ను కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్) కొట్టివేసింది. ఆయనను రెండోసారి సస్పెండ్ చేయడం చట్ట విరుద్ధమని ఈ సందర్భంగా క్యాట్ వ్యాఖ్యా నించింది.ఒకే కారణంతో ప్రభుత్వం తనను రెండు సార్లు సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ క్యాట్‌ను ఎబివి రావు ఆశ్రయించారు.ఈ అంశంపై క్యాట్ సుదీర్ఘ విచారణను జరిపింది. చివరికి ఇటీవల విచారణ ముగించి క్యాట్ నేడు >>2

# ఓటుకు నోటు తీసుకుంటే ఉద్యోగులపై కఠిన చర్యలు

## సిఇఒ ఎంకె మీనా హెచ్చరిక



**విజయవాడ,మే 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసులు 40 వేలమందిని కలుపుకుని 4.3 లక్షల మంది ఇలా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుంటున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేసేందుకు 3.2 లక్షల మంది ఉద్యోగులకు అనుమతి ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. హోం ఓటింగ్‌కు 28వేల మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. అత్యవసర సర్వీసులు కింద 31,000 మందికి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ముఖేష్‌కుమార్ మీనా ఇప్పటికే రాష్ట్రంలో హోం ఓటింగ్ పూర్తి అయినట్లు తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగుల ఓటింగ్ కొనసాగుతోంది. ఇందులో ఉద్యోగులు చాలాచోట్ల ఓటుకు నోటు తీసుకుంటున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగుల ఓటుకు నోటు వ్యవహారంపై తగిన రీతిలో స్పంది స్తామని ఏపీలో చాలా మంది ఉద్యోగులు ఓటుకు నోటు తీసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా ఇవాళ తెలిపారు. ఇందులో 3 లక్షల 3వేల మంది ఇప్పటివరకూ ఓటు వేశారని ఎన్నికల ప్రధానాధికారి తెలిపారు. పలు కారణాలతో ఓటు వేయలేనివారి కోసం ఈరోజు, రేపు మరో అవకాశం ఇచ్చామన్నారు. ఓటు వేయలేకపోయిన ఉద్యోగులు వారు సొంత నియోజకవర్గానికి వెళ్లి పోస్టల్ ఓటు వేయవచ్చన్నారు. అయితే పోస్టల్ బ్యాలెట్ వేసే వారికి నగదు పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. ఉద్యోగులు నగదు తీసుకోవడం చాలా దారుణమని ఆయన తెలిపారు. పశ్చిమ గోదావరిలో నగద పంపిణీ చేస్తున్న నలుగురి అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఒంగోలులో యూపీఐ ద్వారా కొంతమంది ఉద్యోగులకు నగదు పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని సిఇఒ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవన్నారు.

# నీటి గుంతలో పడి ఇద్దరు మహిళా కార్మికుల మృతి

## ఎన్టీఆర్ జిల్లాలో విషాదం

**విజయవాడ,మే 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలో ఘోరవిషాదం చోట చేసుకుంది.కంచికచర్ల మండల శివారు దోనబండ క్వారీలో ఉన్న నీటి గుంతలో పడి ఇద్దరు మహిళలు మృతిచెందారు. ఒడిశాకు చెందిన అక్కా చెల్లెళ్లు క్వారీలో కార్మి కులుగా పనిచేస్తున్నారు.

ఈ రోజు పనిలేకపోవడంతో క్వారీ దగ్గరలోని నీటి గుంత వద్ద బట్టలు ఉతుకుతుండగా వారిలో ఒకరు కాలు జారి పడిపోయారు. ఆమెను కాపాడబోయి మరో మహిళ గుంతలో పడిపోయింది. ఆపై ఊపిరాడక వారిద్దరూ మృతి చెందారు.ఇది గమనించి వారిని రక్షించేందుకు సమీపస్తులు వచ్చినా ఫలితం లేకుండా పోయింది.ఈ ఘటన సమాచారం అందుకన్న పోలీసులు గుంత దగ్గరకు చేరుకొన్నారు. మృతదేహాలను వెలికి తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్వారీలో నిర్వాహకులు కనీస మౌలిక వసతులు కల్పించని కారణంగానే తరచు కార్మికులు ఇటువంటి ప్రమాదాలకు గురవుతున్నారని ఆ ప్రాంత నివాశితులు ఆరోపిస్తున్నారు,

## మరో ముగ్గురు పోలీసు అధికారులపై ఇసి బదలీ వేటు

2లో

వార్త

ఇతరుల్ని కష్టపెడుతూ నువ్వు కష్టపడకపోవచ్చు కానీ సంతోష పెట్టేటప్పుడు మాత్రం నువ్వు తప్పక సంతోషంగా ఉంటావు.

-సిసిరో

# కాంగ్రెస్‌కు హామీలు కలిసి వచ్చేనా!

**అధికారం చేపట్టేందుకు, బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు పెట్టిన హామీలు ఓటర్లు ఆదరించి ఆ పార్టీకి బాసటగా నిలుస్తారా.. ఎటువైపు మొగ్గు చూపుతారు అన్న చర్చ రాజకీయ వేడిని పుట్టిస్తుంది. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో వున్న బిజెపి ఓటమికి కాంగ్రెస్ ప్రకటించిన ఐదు న్యాయ'హామీ'లు విజయం తీరంవైపు నడిపిస్తాయా! హామీలు ఏ మేరకు ఫలితాలు ఇస్తాయన్న చర్చోపచర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు న్యాయాలపట్ల ఒకింత ప్రజలనుంచి సానుకూలత వ్యక్తమౌతున్నప్పటికి భౌతికంగా ఓటు రూపేణ ఆ పార్టీ మల్చుకుంటుందా అన్నప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.**

**గుర్రం రాం మోహన్ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు ఉంచిన హామీలు వాగ్దానాలు కలిసి వచ్చేనా! అన్న ప్రశ్నలు ఉదయి స్తున్నాయి. అధికారం చేపట్టేందుకు, బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు పెట్టిన హామీలు ఓటర్లు ఆదరించి ఆ పార్టీకి బాసటగా నిలు స్తారా.. ఎటువైపు మొగ్గు చూపుతారు అన్న చర్చ రాజకీయ వేడిని పుట్టిస్తుంది. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో వున్న బిజెపి ఓటమికి కాంగ్రెస్ ప్రకటించిన ఐదు న్యాయ'హామీ'లు విజయం తీరంవైపు నడిపిస్తాయా! హామీలు ఏ మేరకు ఫలి తాలు ఇస్తాయన్న చర్చోపచర్చలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు న్యాయాలపట్ల ఒకింత ప్రజలనుంచి సానుకూలత వ్యక్తమౌతున్నప్పటికి భౌతికంగా ఓటు రూపేణ ఆ పార్టీ మల్చుకుంటుందా అన్నప్రశ్నలు ఉత్పన్నమవుతు న్నాయి. ఇండియా కూటమిలో అనేక రాజకీయ పక్షాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ హామీలతోపాటు "యువ న్యాయం','నారీ న్యాయం' రైతు న్యాయం' 'శ్రామిక న్యాయం' 'సామాజిక న్యాయం' వంటి ఐదు గ్యారెంటీలను ప్రకటించింది. సి.పి.ఐ. సి.పి.ఐ.యం, ఆర్.జె.డి, సమాజ్ వాజ్ పార్టీ, డి.యం.కె. నేషనల్ కాన్ఫరెన్సు, పీపుల్స్ డెమాక్రటిక్ పార్టీ,శివసేన, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, జార్ఖండ్ ముక్తి మోర్చ, వంటి పార్టీలు కాంగ్రెస్ పార్టీతో జతకట్టి లోక్‌సభ ఎన్నికలు-2024 పోటీపడుతున్నాయి. ఇండియా కూటమిలోఉన్న పార్టీలు వేరు వేరుగా ఎన్నికల ప్రణాళికను ప్రకటించాయి. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీతో పలు పార్టీలు పొత్తుపెట్టుకోగా,మరికొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో జతకట్టకుండా ఆయా పార్టీలు ఎన్నికల గోదా లోకి తలపడుతున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ 5 గ్యారం టీల ప్రభావం చూపి విజయాన్ని ఏ మేరకు అందిస్తాయన్న ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను ఓటర్లు ఆదరిస్తారా! కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు గ్యారం టీలతోపాటు ఇతర హామీల వైపు మొగ్గు చూపుతారా అన్న అంశాలు గట్టిగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ లను ఒక్కసారి పరిశీలిద్దాం. సమన్యాయం, గ్యారంటిలో జనగణనతోపాటు ఆర్థిక, సామాజిక అంశాలతో కూడిన కులగణన, రిజర్వేషన్ హక్కుల రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్.సి. ఎస్‌టి. ఓ.బి.సిలకు..రిజర్వేషన్ 50శాతం మించ కూడదనే పరిమిత తొలగింపు, ఎస్.సి,ఎస్‌టిలకు ఏ ఉపప్రణాళిక, ఎస్.సి,ఎస్‌టి వర్గాల జనాభా ప్రాతిప్రదికన వార్షిక బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు, జల్ జంగల్ జమీ న్‌కై చట్టపరమైన హక్కులు అమలు, గిరిజన, ఆదివాసి సమస్యలను సత్వర పరిష్కారం చేస్తామని హామి ఇచ్చింది. రైతు సమన్యాయంలో స్వామినాథన్ కమిటీ సిఫారస్‌లను అనుసరించి పంటలకు మద్దతు ధర చట్టబద్ధత, రుణమాఫీ కమిషన్ ఏర్పాటుచేసి రుణమాఫీ కోసం కృషి, పంట నష్టం జరిగిన రైతులకు పంట బీమాపథకం ద్వారా 30 రోజుల్లో పరిహారం, రైతుల లాభసాటి స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తు లు, ఎగుమతులు, దిగుమతులు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ భరోసా ఇచ్చింది. కార్మిక న్యాయం, ఆరోగ్య హక్కు



చట్టం ద్వారా ప్రతి కార్మికునికి ఉచిత వైద్య పరీక్షలు మం దులు, ఆపరేషన్‌తో కూడిన ఆరోగ్య రక్షణ, కనీస వేతనం రోజుకు 400 చొప్పున జాతీయ ఉపాధి పథకం అమలు, పట్టణ ప్రాంతాల కార్మికులకు ఉపాధి చట్టం హామీ, అసం ఘటిత కార్మికులకు జీవిత భద్రత ప్రమాద భీమా వర్తింపు, కీలక ప్రభుత్వ రంగసంస్థల్లో కాంట్రాక్టు విధానం రద్దుచేస్తా మని స్పష్టమైన హామీను ఓటర్ల ముందు ఉంచింది. యువ న్యాయం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 30 లక్షల ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్, విద్యావంతులైన యువకులకునెలకు 8500 చొప్పున సంవత్సరానికి లక్షరూపాయలు ఉపకార వేతనం, అన్ని ప్రవేశపరీక్షల లీకేజీలను అరికట్టేందుకు కొత్త చట్టం, కార్మికులకు సామాజిక భద్రతతో కూడిన అనువైన పరిస్థితులు ఏర్పాటు, యువ కిరణాల పేరిట 5వేల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని మరో హామీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. మహిళ న్యాయం పేరిట పేద మహిళలకు సంవత్సరానికి లక్షరూపాయలు, కేంద్ర ప్రభుత్వాల ఉద్యోగా లతో 50శాతం రిజర్వేషన్‌లు, అంగన్‌వాడి, ఆశా, మధ్యా హ్న భోజన కార్మికుల వేతనాల పెంపు, ప్రతి గ్రామంలో మహిళల రక్షణ కోసం మహిళ అధికారిని నియమిస్తాం, ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు గృహ వసతి కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మరో గ్యారంటీని ఓటర్ల ముందు ఉంచింది. కాగా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. ఐ.టి. ఐ.ఆర్. ప్రాజెక్టు పునర్ ప్రారంభం, విభజన చట్టంలో పెర్కొన్న విధంగా ఖాజీ పేటలో కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, హైదరాబాద్ ఐ.ఐ.యం పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా, దక్షిణ భారతదేశంలో నీతి అయోగ్ కార్యాలయం హైదరాబాద్‌లో ఏర్పాటు, నూతన ఎయిర్‌పోర్టులు, మణుగూరు రామగుం డం నూతన రైల్వే నిర్మాణం,నాలుగు సైనిక పాఠశాలలు ఏర్పాటు, నవోదయ విద్యాలయ సంస్థల సంఖ్య పెంపు, జాతీయ క్రీడల విశ్వవిద్యాలయం ఏర్పాటు, భారత వ్యవ సాయ పరిశోధన సంస్థ ఏర్పాటు, నేషనల్ ఎవియేషన్ యూనివర్శిటి ఏర్పాటు,73, 74 రాజ్యంగ సవరణ కింద కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా పంచాయితీలకు బదిలీ చేయటం, ప్రతి ఇంటికి సౌరశక్తి సరఫరా, హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు, హైదరాబాద్ బెంగుళూరు కారిడార్, హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రీయల్ కారిడార్, సింగరేణి కారిడార్ ఏర్పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక వినోద కేంద్రం ఏర్పాటు, మేడారం సమ్మక్క సారలక్క జాతరలకు జాతీయ హోదా కల్పిస్తామని ప్రత్యేక హామీలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతానికి కురిపించిం ది. అటు జాతీయ స్థాయిలో గ్యారెంటీలను, ఇటు రాష్ట్రా నికి ఇచ్చిన హామీల విషయంలో ఓటర్లు, సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. 5 గ్యారంటీలతోపాటు ఇతర హామీలను కాంగ్రెస్ ఓటర్లకు వివరిస్తూ, ఆకట్టుకునే ప్రయత్నంలో నిమగ్నమయింది. కాంగ్రెస్ పార్టీ హామీలు ఎంతవరకు ఫలితాలను ఇస్తాయన్న విషయం జూన్ 4న తేలనున్నది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాత్రం, తాము ఓటర్ల ముందు ఉంచిన హామీల పట్ల సానుకూలత వ్యక్తం చేస్తున్నారన్న విశ్వాసంతో ఉంది. ●

# భాగ్యనగర వాసుల బాధలెన్నాళ్లు?


హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని ఒక పక్క పాలకులు కృషి చేస్తుంటే మరోపక్క కొందరు అధికారుల దళారుల అవినీతి,నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో భాగ్యనగర ప్రతిష్టకు మచ్చపడు తుండటమేననిపిస్తున్నది. హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం ప్రారంభమైన వర్షం చేసిన బీభత్సం అంతా ఇంతా కాదు. జనజీవనం అతలాకుతలమైంది. డజన్ మందికిపైగా మరణించినట్టు అనధికార వార్తలు అందుతు న్నాయి. హైదరాబాద్ బాచ్‌పల్లి సమీపంలో నిర్మాణంలో ఉన్న ఒక గోడ కూలి పసిపాపతోసహా ఏడుగురు మర ణించారు. వారంతా ఛత్తీస్‌ఘడ్, ఒడిశా రాష్ట్రాలకు చెంది న కార్మికులుగా గుర్తించారు. పొట్టకూటి కోసం నగరానికి చేరుకొని భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. ఇక భారీగా వీచిన ఈదురుగాలులకు చెట్లు కొమ్మలు విరిగి రోడ్లపై పడ్డాయి. అనేక ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారు లతోసహా అనేక రోడ్లు చెరువులను తలపించాయి. వర్షపు నీరు కొన్ని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి చొచ్చుకు వచ్చిం ది. ఇక ట్రాఫిక్ గురించి చెప్పక్కర్లేదు. వరద నీరు రోడ్ల పైకి రావడంతో ఎక్కడ వాహనాలు అక్కడ ఆగిపోవడం, గంటలపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఆఫీ సుల నుండి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు పడిన అవస్థలు అన్నీఇన్నీ కావు. కొందరు ఉద్యోగులు అయితే రాత్రి రెండు గంటల వరకు రోడ్లపైనే ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరోపక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సం బంధిత సీనియర్ అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. యుద్ధప్రాతిపది కపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. వర్షం కారణంగా నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించ వాలని కోరారు. అంతేకాదు ప్రభుత్వ యంత్రాంగం చేపట్టే సహాయ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సమస్య తీవ్రత ఎక్కువగా ఉండే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. మున్సిపల్ సిబ్బంది ఉన్నతాధికా రులతోసహా బుధవారం తెల్లవారుజామున వరకు నగరం లోనే పర్యటిస్తూనే ఉన్నారు. మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చారు. సహాయ కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. ఎన్ని ఓదార్పు మాటలు చెప్పినా, ఎంత డబ్బు ఇచ్చినా మరే సహాయం చేసినా పోయిన ప్రాణాలు తిరిగి రావు. ఓదార్పు మాటలు వారి శోకాన్ని తీర్చలేవు. దక్షిణ భారతదేశంలోనే గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరా నికి ఈ పరిస్థితి ఎందుకు వస్తున్నది? ప్రకృతి చేస్తున్న బీభత్సం సరే ఆ బీభత్సాన్ని ఎదుర్కొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై లేదా? ప్రకృతి కంటే తోటి మానవుడు చేస్తున్న కార్యక్రమాల వల్లనే నష్టాలు పెరుగుతున్నాయని, ప్రజలకు ఇబ్బందులు ఏర్ప డుతున్నాయనే వాదనలు కొట్టి వేయలేం. తెలంగాణ రాష్ట్రానికే కాదు దక్షిణ భారతదేశంలోనే స్థానిక సంస్థలకు ఆదర్శంగా ఉండాల్సిన ఈ కార్పొరేషన్ పరిస్థితి గత రెండు, మూడు దశాబ్దాలుగా దినదినం దిగజారిపోతు న్నది. ఒకపక్క నదిరోడ్లపై ఇల్లు నిర్మించినా పట్టించు కోరు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా కార్పొ రేషన్ నుంచి పొందిన ప్లాన్లలో మార్పులు చేసి నిర్మిం చుకోవడం పరిపాటిగా మారిపోయింది. ఏకంగా చెరువు లను ఆక్రమించుకొని ప్లాట్లు వేసి అమ్ముకునే కార్యక్రమం ఏనాడో మొదలైనా నేటికీ కొనసాగుతూనే ఉంది. చట్టాల్లో ఉన్న లొసుగులను అడ్డం పెట్టుకొని ఈ దిక్కుమాలిన వ్య రులను ఇష్టానుసారంగా ఆక్రమించుకున్నారు. చివరకు కాల్వలను కూడా వదిలిపెట్టడం లేదు. ఈ కాలువల ఆక్రమణ వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నదనే వాదన లేని వాస్తవం. డ్రైనేజీ పైపుల సైజులు పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. ఇటీవల కాలంలో హైరెయిజ్ బిల్డింగ్స్ అంటూ ఏకంగా యాభై, అరవై అంతస్తులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. దీంతో మురికినీరు పైపుల్లో పట్టక రోడ్లపైకి వస్తున్నది. ఈ పరిస్థితుల్లో వర్షపు నీరు కలవడంతో రోడ్లు చెరువులను తలపిస్తూ పొంగిపొర్లుతున్నాయి. నాలాలపై ఉన్న ఆక్రమణలను తొలగించే కార్యక్రమం అప్పుడప్పుడు చేపట్టినా పూర్తి చేయలేకపోతున్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో కొన్ని, రాజకీయ ఒత్తిడితో మరికొన్ని అలాగే కొనసాగు తున్నాయి. మురికి కాల్వలను ఆక్రమించుకొని కట్టిన భవనాలను కూలగొట్టేందుకు చాలాసార్లు ప్రయత్నాలు జరిగాయి. ఒకటి, రెండు నిర్మాణాలు కూలగొట్టగానే రాజకీయ జోక్యమో, మరే కారణమోకాని కానీ అర్ధాంత రంగానే ఆగిపోతున్నాయి. దీంతో ఒకరిని చూసి ఒకరు పోటీపడి నాలాలను యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నా రు. దీంతో అటు వరద నీరు, ఇటు మురికి నీరు వెళ్లేదారిలేక రోడ్లపైకి పొంగిపొర్లుతున్నాయి. ఇక గల్లీల పరిస్థితి వేరే చెప్పక్కర్లేదు. అన్నీ ఇన్నీ ఆక్రమణలు కావు. ఈ మురికినీటి వ్యవస్థను ప్రక్షాళన చేయకుండా ఆక్రమ ణలను తొలగించకుండా ఉన్నంత కాలం సమస్య అంత కంతకు పెరుగుతుందే తప్ప తగ్గే అవకాశం లేదు. ఈ యేడు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇది మొదటివర్షం. వర్షాకాలం అంతా ముందుంది. ఈసారి వర్షాలు సమృద్ధి గా కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనాలు వేస్తున్నారు.వర్షాలు నీటితో వచ్చే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్ద ఎత్తులు వేసేవాడు,పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించే వాడు మూర్ఖుడు.



డబ్ల్యు ఎమర్సన్

అధికారం ఉంటేనే గొప్పవారు కారు, దాన్ని వినియోగించే తీరును బట్టి గొప్పవారు అవుతారు.




ఆస్కార్‌వైల్డ్

# నిధుల కేటాయింపులు సరే.. ఖర్చు ఎక్కడ?

**మన్నారం నాగరాజు**

సమాజం ఎప్పటికప్పుడు మారుతుంది. ప్రజల్లో కూడా దానికి అనుగుణంగా మార్పులువస్తున్నాయి. ఇక రాజకీయ నాయకుల భవిష్యత్తు రాజకీయ పార్టీల భవిష్యత్తు ప్రజలు ఓటు ద్వారానే మారుస్తారని రాజకీయ నాయకులకు గుర్తెర గాలి. ఆధునిక టెక్నాలజీ అన్ని రంగాలకూ విస్తరిస్తోంది. ఈ పరిణామ క్రమంలో కులవృత్తులు, చేతివృత్తులు తమ అస్థిత్వా న్ని కోల్పోతున్నాయి. ఇంతవరకు ఈ వృత్తులపైనే ఆధారపడి న కులాలు, వర్గాలకు యాంత్రీకరణ, కార్పొరేటీకరణ దక్కాలి. కానీ ప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు. స్టీల్, ఐరన్, పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి,వడ్రంగి కులాలు తమ వృత్తు లను కోల్పోయాయి. ప్లాస్టిక్ పరిశ్రమ కారణంగా అనేక వృత్తు లు మరుగనపడ్డాయి.ఉమ్మడి రాష్ట్రంలో 1974లో బిసి కార్పొ రేషన్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి 2014 వరకు దీని ద్వారా లక్షలాది మందికి సబ్సిడీ రుణాలుఅందాయి. బిసి కార్పొరేషన్, ఫెడరేషన్ల ద్వారా ఇచ్చిన మార్జిన్, మనీ రుణాల ను మాఫీ చేయాలని బిసి సంఘాలు అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా 2007లో 18 లక్షల మంది బిసి లబ్ధిదారులకు చెందిన దాదాపు రూ.800 కోట్ల రుణాల ను మాఫీచేశారు. మార్జిన్ మనీ రుణాల స్కీము ఎత్తేయాలని, మొత్తం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరగా 20శాతం సబ్సిడీ రుణాల పథకాన్ని ప్రారంభించారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత సబ్సిడీ రుణాల పథకానికి మాజీ సిఎం కెసిఆర్ కొత్త రూపు ఇచ్చారు. లక్ష రూపాయల రుణం వరకు 80 శాతం, రెండు లక్షల వరకు 70శాతం, మూడు లక్షలవరకు 60 శాతం, ఆపై రుణాలకు 50 శాతం సబ్సిడీ ఇచ్చేలా స్కీములను డిజైన్ చేశారు. స్కీముల డిజైన్ బావుంది కానీ రుణాలు మాత్రం ఇవ్వడం లేదు. ఈ ఏడేళ్లల్లో 2015-16లో 3.36 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 50వేల మందికి, 2018లో 5.77 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 40వేల మందికి రుణాలు మంజూరు చేశారు. రాష్ట్రంలో 60 లక్షల బిసి కుటుంబాలు ఉంటే ఏడేళ్లలో 90వేల మందికే సబ్సిడీ రుణాలు ఇచ్చారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2015లో అత్యంత వెనుకబడిన తరగతుల కోసం ఎంబిసి కార్పొరేషన్ ఏర్పాటైంది. అయితే బిసి కార్పొరేషన్, ఎంబిసి కార్పొరేషన్లకు కొన్ని ఫెడరేషన్లకు మాత్రమే బడ్జెట్ కేటాయిస్తున్నారు. సబ్సిడీ రుణాలు మాత్రం ఇవ్వడం లేదు.సబ్సిడీ రుణాలు ఇస్తామని పదేళ్లలో రెండుసార్లు నోటిఫికేషన్లు ఇచ్చిబిసికులాల అభ్యర్థుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. 2014-15లో నోటి ఫికేషన్ జారీచేసినప్పుడు బిసి కార్పొరేషన్ ద్వారా1,62,000 దరఖా స్తులు, బిసి కులఫెడరేషన్ల ద్వారా 1,33,000 దర ఖాస్తులు వచ్చాయి.కానీ సబ్సిడీరుణాలు మంజూరు చేయలేదు. 2017లో మళ్లీ దరఖాస్తులను ఆహ్వానించగా అప్పట్లో 5,77,000 పైగా దరఖాస్తులు వచ్చాయి. 2018లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు 40వేల మందికి రూ.50వేల చొప్పున సబ్సిడీ రుణాలిచ్చి చేతులుదులుపుకున్నారు. మిగతా 5,37,000 మంది రుణాలు ఎప్పుడు వస్తాయని కాళ్లఅరిగేలా ఆఫీసుల చుట్టూ తిరుగుతు న్నా జవాబు చెప్పే దిక్కులేదు. ఒక్కో బిసి కుల ఫెడరేషన్‌కు రూ.200 కోట్లు కేటాయిస్తామని గత సిఎం కెసిఆర్ హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో చూస్తే పదిపైసలు కూడా కేటాయిం చలేదు. ఫెడరేషన్లలో పనిచేసేవారి జీతభత్యాలకు కూడా నిధులు కేటాయించ లేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతి దరఖాస్తు దారునికి సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించారు. వాస్తవానికి రాష్ట్రంలో 60లక్షల బిసి కుటుంబాలున్నాయి. అయితే గత ప్రభుత్వంలో సరైన ప్రచారం లేకపోవడంతో సబ్సిడీ రుణాలకు 5,77,000 దరఖాస్తులే వచ్చాయి. తొమ్మి దేళ్లలో సంక్షేమానికి చేసినఖర్చు అంతంత మాత్రంగానే ఉంది. ప్రకటనలో ఊదరగొట్టడంలో ఉన్న గొప్ప అమలులో లేదన్నది ప్రభుత్వ లెక్కలే స్పష్టం చేస్తున్నాయి. బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు, వాస్తవంగా ఖర్చు చేసిన మొత్తం వివరాలు పరిశీలిస్తే అసలు సంగతి అర్థమైతుం ది. సంక్షేమంపై చేసిన ఖర్చు వివరాలతో గతంలో ఒక రిపోర్టు తయారుచేశారు.దీంట్లో మొన్నటి వరకు ఒక్కో వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్లో ఎన్ని ఫండ్స్ ఖర్చు చేశారో పొందుపరిచారు. దీని ప్రకారం రాష్ట్రంలో వెల్ఫేర్ను పట్టించుకోలేదనేది తెలుస్తు న్నది. నాలుగు వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్లలో ఒక్కదాంట్లో కూడా ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.5వేలకోట్లు దాటిఖర్చు పెట్టలేదు.గత యేడాది మాత్రమే అదీ దళితబంధు కొంతమేర అమలు చేసినందుకు ఎస్సీవెల్ఫేర్ ఖర్చు పెరిగింది. 2014-15 నుంచి 2022-23 వరకు రాష్ట్ర ప్రభుత్వం బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వెల్ఫేర్కు మొత్తం రూ.1.35లక్షల కోట్ల మేర బడ్జెట్ కేటాయింపులు గత ప్రభుత్వం చేసింది. అయితే ఇందులో రిలీజ్ చేసిన నిధులు సగం మాత్రమే. రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్నబిసిలకు ప్రభుత్వం ప్రతియేటా బడ్జెట్‌లో చేస్తున్న కేటాయింపులు నాలుగు శాతం మించడం లేదు. కేటాయించిన మొత్తంలో ఖర్చు చేస్తున్నది రెండు నుంచి మూడు శాతమే ఉంది. రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు బిసి సంక్షే మానికి మొత్తం రూ. 37,862 కోట్లు కేటాయించారు. ఈ మొత్తం ఖర్చు చేసింది రూ. 24,487 కోట్లు మాత్రమే.అనేక సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోలేదు. సబ్సిడీ స్కీములు అటకెక్కాయి. కళ్యాణలక్ష్మి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు తూతూ మంత్రంగా నిధులు విడుదల చేశారు.స్కాలర్‌షిప్‌ల కోసం రెండే ళ్లు ఆగాల్సిన పరిస్థితిఉంది. రాష్ట్రంలో దళితులకుమూడెకరాల భూమి,సబ్సిడీ లోన్లు, ఇట్లా సర్కారు ఇచ్చిన హామీలన్నీ పత్తా లేకుండాపోయాయి. దళితబంధు అని ఆర్భాటంగా ప్రకటించిన ప్పటికీ పైలెట్ ప్రాజెక్టు మినహా స్కీమ్ ముందుకు పడలేదు. స్కీములు ప్రకటించడం, బడ్జెట్లో నిధులు కేటాయించడం తప్ప ఫండ్స్ రిలీజ్ చేసి వాటిని అమలు చేయడం లేదని దళితులు మండిపడుతున్నారు. ఎస్సీ డెవలప్‌మెంట్ కింద రూ.55,655 కోట్లు కేటాయించగా, రూ.29,188 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.ఎస్టీ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న ఖర్చు నామమాత్రంగా ఉంది. ●



# ప్రజావాక్కు

### మహిళా సాధికారతకు కృషి చేయాలి

**రాష్ట్రంలో** కొద్ది రోజుల్లో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందేలా పథకాలు రూపొందించి అమలుచేయాలి.డ్వాక్రా, స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహకాలు అందించాలి. చేతి వృత్తుల వారికి, కుటీరపరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడాని కి బ్యాంకులద్వారా రాయితో కూడిన రుణాలను అందిం చాలి. స్థానికసంస్థల్లో, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేష న్లు అమలు చేయాలి. దారిద్ర్యరేఖకు దిగువున ఉండే కు టుంబాలకు ఉచిత,విద్య,వైద్యసదుపాయాలు కల్పించాలి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేయాలి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

### ప్రత్యేక ప్రణాళిక అవసరం

**కేంద్రప్రభుత్వం** సికిల్ సైకిల్‌మిషన్ ప్రవేశపెట్టిన తరువాత కూడా భారత్‌లో రక్తహీనత శాతం మునుపటి ఆరోగ్య సర్వే కంటే ఇప్పటి ఆరోగ్య సర్వేలో పెరగడం విచారించాల్సిన విషయమే. అంత మాత్రమే కాదు. ప్రభుత్వ సమగ్ర పిల్లల అభివృద్ధి కార్యక్రమాన్ని, ఇరవై సూత్రాల పథకాన్ని 1975 లో ప్రవేశపెట్టిన ఇంకా పిల్లలకు రక్తహీనత ముఖ్యంగా ఆడవాళ్లలో ఎక్కువగా ఉండడం చాలా బాధాకరం. ఇక గిరిజనుల బాధలు చెప్పనలవి కాదు. ఇంతకుముందు ఉన్న తెలంగాణ మొదటి ప్రభుత్వం గిరిగోరు ముద్దలు ప్రవేశపెట్టి అమలు అంతంత మాత్రంగా జరిపినారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని తెలంగాణలో ఉన్న గిరిజనుల కోసం ప్రత్యేక గిరిజన ప్రణాళికను తయారు చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### వెనక్కు తగ్గని పుతిన్

**అనుకున్నదే అయింది.** రష్యా, ఉక్రెయిన్‌పై దాడులు తీవ్రతరం చేసింది. ఉక్రెయిన్‌లో మార్పు వచ్చేంత వరకు దాడులు చేస్తూనే ఉంటాం అని పుతిన్ ప్రకటించడం కల వర పెడుతోంది. ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాలు సహాయం చేస్తున్నామా సమగ్రతకు,మా సార్వభౌమాధికారానికి భం గంకలిగితే ఊరుకోం అనిఉక్రెయిన్,దాని మిత్ర దేశ్శాలకు గట్టి హెచ్చరిక చేసింది. అందు నిమిత్తమే ఉక్రెయిన్ సమీ పంలో ఆయుధవిన్యాసాలు మొదలుపెట్టాడు. అదిచూసి అయినాఉక్రెయిన్‌వెనక్కు తగ్గుతుందనిరష్యా ఆశాభావం.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### ప్రజాస్వామ్య పండుగ

**పద్దెనిమిదవ** సార్వత్రిక ఎన్నికలు మనదేశంలో జరుగుతున్న వేళ, అతిపెద్ద ప్రజాస్వామ్య,లౌకికవాద దేశంగా ప్రపంచం మనల్ని చూస్తున్న వేళ, గత పదిహేడు సార్వత్రిక ఎన్నికలు పరిశీలిస్తే 70శాతం ఓటింగ్ నమోదు కాకపోవడం కొంత మన నిర్లక్ష్యానికి,ఓటువిలువ గుర్తించకపోవడానికి నిదర్శనంగా చెప్ప వచ్చు. ఓటంటే ఈ దేశ ఇంటి నిర్మాణానికి ఇటుకల వంటివి. కేవలం మన ఓటు ద్వారా మాత్రమే మనదేశంలో వివేకానంద, గాంధీజీ, అబ్దుల్‌కాలం వంటి మహానుభావుల ఆశయాలను నిజం చేయగలం. ఉన్నత విద్యావంతులుగా ఉంటూ ఉన్న ఉద్యోగాలు చేసే యువ ఓటర్లు అధికంగా ఉండే పట్టణాల్లో ఓటింగ్ శాతం చాలా తక్కువగా ఉండటం ఈ దేశ భవిష్యత్తుకు ప్రమాదం. ఓటర్ల తీరు మారాలి. ఈ దేశపు రూపు మారాలి.

-పి.అరుణ్‌కుమార్, నాగర్ కర్నూల్

### ఎన్నికల్లో ఓటరు నిర్ణయమే కీలకం

**ఒకనాటి** పొరపాటు కాకూడదు ఐదేళ్లగ్రహపాటు అంటూ ఎన్ని కల ప్రచారసరళితో ఓటరుని తమవైపు ప్రసన్నం చేసుకోవాలని ఎన్నికల్లో నిలుచున్న రాజకీయనాయకులైన అభ్యర్థులను ఎన్ను కునే విధానంలో భారతదేశ ప్రజాస్వామ్య పాలనలో ఎన్నికలు ప్రత్యేకత,వాటి అవశ్యకతను ఒకకోణంలో పరిశీలిస్తే దేశ భవిత కోసం, సంక్షేమం కోసం ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే పాలించుకునే అత్యుత్తమ ప్రజాస్వామ్య విధానం అనుసరిస్తున్న భారతదేశం పాత్ర కీలకమైనది. 18 యేళ్ల వయస్సు దాటిన తర్వాత అన్నినేపథ్యాల ప్రజలకు సమాన ఓటుహక్కు కల్పిం చిన మనదేశంలో మంచి ఫలితాలను ఆశిద్దాం. ఓటు హక్కును వినియోగించుకుని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకొని ఐదేళ్ల సుఖమైన జీవితానికి బాటలు వేసిన వాళ్లమవుతాం.

-డా. చిటికెన కిరణ్ కుమార్, రాజన్న సిరిసిల్ల

### ఓటు హక్కు వజ్రాయుధం

త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతీ ఓటరు ఓటు హక్కు ఓటు వేయాలి. ప్రజాస్వామ్యం ప్రజలకు కల్పించిన గొప్ప వరం ఓటు. ఎండవేడి వడగాలులు ఉన్నాయని కారణంతో ఓటు హక్కుకి దూరంగా ఉండే అవకా శం ఉంది. ఓటింగ్ శాతం తగ్గే అవకాశం ఉందని అంటున్నా రు. ఓటు హక్కు విలువైనది. ఓటర్లు మీ అమూల్యమైన ఓటు ను మీకు నచ్చిన నాయకుడికి వేయండి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రైతును నిర్లక్ష్యం చేస్తే పార్టీలకే ముప్పు!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

రెండువేల ఇరవై నాలుగు సార్వత్రిక ఎన్నికల సమరం ఉన్నట్టుండి మరింత ఆసక్తిగా మారిం ది. దేశంలో రైతులు నిశ్చితంగా ఉండేలా, ఎన్నికల్లో రైతుల సంక్షే మాన్ని సమకూర్చగలమా? గెలిచిన తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పాలకులు ప్రప్రథమంగా ఎదుర్కోవా ల్సిన సవాల్ ఇది. స్వాతంత్ర్యానం తరం వ్యవసాయక పెట్టుబడులు ఇతోధికంగా పెరిగినాయి. దానితో రైతుల జీవన స్థితిగతులు దిగజారాయి. ఎన్నికల వేళా అన్ని పార్టీలు రైతు కేంద్రంగా దిగజారుతున్నాయి. అత్యా శలతో అందలం ఎక్కాలను కున్న రైతన్న సమస్యలకు పరిష్కారం దొరకక ఆత్మహత్యలే గత్యంతరం అవుతు న్నాయి. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు దోచిపెట్టే విధంగా రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి, రైతన్నల నడ్డి విరిచింది. ఎన్నికల వేళ తాజా బడ్జెట్‌లో రైతులు కంటున్న కలలను నెరవేరుస్తుందని అంతా ఎదురుచూసినా వారికి దింపుడు కళ్లం ఆశలే మిగిలాయి. ఏ మాత్రం రాజకీయ సంకల్పం లేకపోతే ఇలాగే ఉంటుంది. భారతరత్న ఎం.ఎస్ స్వామి నాథన్ సిఫారస్ చేసిన ప్రకారం రైతుల కుటుంబ సేవల తోపాటు సేద్యపు వ్యయం ఖర్చులకు ప్రతి వంద రూపా యలకు 50 శాతం కలిపి కనీస మద్దతు ధర ప్రకటించి, చట్టబద్ధత కల్పించాలని, శషభిషలు లేకుండా కమిషన్ చేసిన సిఫారసులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొక్కి పెట్టింది. బ్యాంకుల ద్వారా కార్పొరేట్ సంస్థలకు వేల కోట్లు మాఫీ చేసిన ప్రభుత్వం రైతుల విషయంలో మాత్రం బడ్జెట్‌లో అలాంటి ఔదార్యం చూపడం లేదనే విమర్శ ఉంది. తెలంగాణ విభజనను తప్పుబట్టి, తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని పదే, పదే ఘంటాపథంగా చెప్పిన మోడీని నమ్మి తెలంగాణలో బిజెపిని గెలిపిస్తే రైతుల మోటార్లకు మీటర్లు పెట్టడం ఖాయం. దేశీయంగా సాగు రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు సరైన ఆదాయాలు లభించేలా చూడ డం ప్రభుత్వాల కనీస బాధ్యత.అయితే వ్యవసాయ రంగం లో పాలకుల అనాలోచిత నిర్ణయాలు, తాత్కాలిక విధానాల వల్ల సాగుదారులకు తీవ్ర నష్టాలు తప్పడం లేదు. మోడీ ప్రభుత్వ పాలనలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామనే నినాదం దేవుడెరుగు కానీ, తెచ్చిన మాయదారి నల్ల చట్టాల తో తలప్రాణం తోకకొచ్చింది. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఎముకలు కొరికే చలిలో, వానకు తడిచి,



ఎండకు ఎండి యేడాదిపాటు చేసిన పోరాటంలో 700 మందికిపైగా ప్రభుత్వం జరిపిన దాడిలో అసువులుబాశారు. రైతుల దయనీయ స్థితిని ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. రైతులకు ఏదో మేలు చేయాలన్న ఉద్దేశ్యం కూడా ఎక్కడా కన్పించలేదు. మనదేశంలో ఏదైనా చట్టాన్ని రూపొందించేట ప్పుడు పూర్తిగా పేటెంట్ విధానానికి వెళ్లకుండా రైతుల ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టుకొని చట్టాలు చేయా ల్సిన అవసరం ఉంది. ఉత్తరభారతంలో వీస్తున్న ఎదురు గాలిని భర్తీ చేసుకునేందుకు తన మాటల గారడితో, ఎప్పటి కప్పుడు అలవికాని హామీలు ప్రకటిస్తూ ఓట్ల కోసం ప్రజ లను ఆశల పల్లకిలో ఊరేగిస్తున్నారు. ఇంకా రైతులపై పైశాచికంగా దాడిచేసినా ఓట్లు తమకే దక్కుతాయన్న ధోరణిలో కేంద్ర ప్రభుత్వం ఉంది. రైతాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ చట్టాలు దేశంపై దండెత్తుతుంటే వచ్చే కాలంలోనైనా రైతు సంక్షేమం తప్పనిసరిగా పట్టించుకోవా ల్సిన ఎజెండాగా రాజకీయ యవనికపై నిలుస్తుందేమో చూడాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నేర్చుకోవాల్సిన పాఠం చాలా స్పష్టంగా కన్పిస్తోంది. దేశవ్యాప్తంగా వ్యవసాయ సంక్షోభంలో చిక్కుకున్న రైతులు తమ సమస్యలను ఏదో మేరకు గుర్తించి, పరిష్కరించిన చోట ప్రభుత్వాలను అందల మెక్కిస్తున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలలో రైతు భరోసా లో నియమ నిబంధనలు ఖరారు కానందున పాత పద్ధతి లోనే పెట్టుబడి సాయం అందించింది. రైతురుణ మాఫీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఆగస్టు 15లోపు త్వరితగతిన మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 'పంచ్ న్యాయ్'లో రైతులకు పెద్దపీట వేసింది. అధికారం కోల్పోయిన బిఆర్‌ఎస్ మాత్రం నాలుగు నెలలుగా రైతులకు జరిగిన మేలేమిటి? తెలంగాణ ప్రజలు ఆకాంక్షలు మాకు తెలిసినట్టు మరెవరికి తెలియదు. పార్లమెంట్ ఎన్నికల్లో మాకే ఓటెయ్యండని కెసిఆర్ కాలుకు బలపం కట్టుకొని తిరుగుతున్నారు.దశాబ్దాలపాటు అధికారంలోఉండి కుటుంబ సభ్యుల పెత్తనంతో చీదరించుకున్న ప్రజలతో మాకు అవ కాశం ఇస్తే అద్భుతాలు జరుగుతాయని ప్రచారం చేయడం, విశృంఖల రాజకీయాలకు పూనుకున్నదనే అభిప్రాయం నెలకొంది. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో జాప్యం కాకుండా ఉండాలంటే కత్తి ఒకరికి ఇచ్చి, యుద్ధం మరొకరిని చేయమంటే ఎట్లా? అంటూ ప్రజాస్వామ్య వాదులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే రేవంత్ ప్రభుత్వం 64 లక్షల రైతులకు రైతు భరోసా సాయం అందకుండా కుట్రలు తెరలేపారు. శాసనసభ ఎన్నికల్లో రైతు సాయం అందని కారణంగా కాంగ్రెస్‌కు కలిసి వచ్చిందనే ప్రచారం ఉంది. అప్పుడు రైతుబంధు ప్రారంభంలోనే అడ్డుకుంటే, రైతు భరోసాను మధ్యంతరం ఆపడాన్ని ఏమిటని రైతాంగం ప్రశ్నిస్తున్నది. రాజకీయాల కోసం రైతును నిర్లక్ష్యం చేసిన రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో పతనం తప్పదు. ●

09-5pg5exHNWMJQEf.qxd:09-5pg5exHNWMJQEf.qxd 1/1/02 6:19 AM Page 1

## రోడ్డు ప్రమాదంలో కుటుంబం బలి!

ట్రక్కు డ్రైవర్ చేసిన ఘోరతప్పిదానికి ఓ కుటుంబం బలైంది. ఈ ఘటన రాజస్థాన్ రాష్ట్రంలో ఆదివారం చోటుచేసుకోగా.. తాజాగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఓ కుటుంబం సికార్ జిల్లా నుంచి రణతంబోర్‌లోని త్రినేత్ర గణేష్ ఆలయానికి కారు బయల్దేరింది. ఈ క్రమంలో వీరు ప్రయాణిస్తున్న కారు బనాస్‌నది వంతెన సమీపంలో ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్ వైపెకిరాగానే ఒట్రక్కు బలంగా ఢీకొట్టింది. ముందుకువెళ్తున్న ఓ ట్రక్కు ఒక్కసారిగా రాంగ్ యూటర్న్ తీసుకోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు అక్కడిక్కడే మరణించారు.


# వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 99 పేజీలు: 16 వెల: 6.50


## దేశంలో కరోనా తాజా కేసులు-118

భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 118 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,38,066కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,45,03,660మంది కోలుకోగా 810 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,596కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.






# 'దక్షిణాది వారు ఆఫ్రికన్లలా కన్పిస్తార్ను

## మరో వివాదంలో శామ్ పిట్రోడా



**న్యూఢిల్లీ,మే 8:** భారత్‌లో భిన్నత్వంపై కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెరలేపాయి. దక్షిణాది వాళ్ల ఆఫ్రికన్లలా, తూర్పు భారతీయులు చైనీయుల మాదిరిగా కన్పిస్తారని ఆయన అన్నారు.లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యలు హస్తం పార్టీకి తలనొప్పిగా మారుతున్నాయి. ఇటీవల వారత్వం 'పన్ను'పై మాట్లాడి వివాదంలో చిక్కుకున్న ఆయన.. అది సద్దుమణగక ముందే కొత్త దుమారానికి తెరలేపారు. భారత్‌ను విభిన్న దేశంగా అభివర్ణించే క్రమంలో ఆయన చెప్పిన పోలికలు వివాదస్పదమయ్యాయి. దీనిపై బిజెపి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆయన జాతి వివక్షకు పాల్పడుతున్నారని దుయ్యబట్టింది.'ది స్టేట్స్‌మన్' పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో భారత ప్రజాస్వామ్యం, భిన్నత్వం గురించి ఆయన మాట్లాడారు.'లౌకిక దేశాన్ని సాధించడం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిషర్లతో పోరాడారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి మన దేశమే ఉత్తమ నిదర్శనం. మనది వైవిధ్యమైన దేశం. తూర్పునఉన్న ప్రజలు చైనీయుల్లా.. పశ్చిమ వాసులు అరబ్బులుగా కన్పిస్తారు. ఇక ఉత్తరాది వాళ్ల శ్వేతజాతీయులుగా.. దక్షిణాది వాళ్ల ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారు. ఇవన్నీ ఎలా ఉన్నా.. మనమంతా సోదర సోదరీమణులమే.. భాషలు, మతాలు, సంప్రదాయాలు, పరస్పరం గౌరవించుకుంటాం. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మన మూలాల్లో పాతుకుపోయాయ్ను అని అన్నారు. అయితే, భారతీయుల రూపురేఖలపై శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు తాజా వివాదానికి తెరలేపాయి.



## ట్రంప్‌తో ఏకాంతంగా గడిపా..

### కోర్టులో శృంగార తార సాక్ష్యం

**వాషింగ్టన్, మే 8:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఏకాంతంగా గడిపానని శృంగార తార స్టార్మీ డేనియల్ పేర్కొన్నారు. ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడకుండా ఉండేందుకు తనకు డబ్బులుకూడా ముట్టచెప్పారన్నారు. అధ్యక్ష ఎన్నికల సమయంలో తనపై వ్యతిరేకంగా మాట్లాడకుండా అడ్డుకోవడానికి ట్రంప్ అడ్డదారులు తొక్కారనే ఆరోపణలపై విచారణ జరుగుతోన్న క్రమంలో న్యూయార్క్ కోర్టులో ఆమె వాంగ్మూలం ఇచ్చారు. 2006లో జరిగిన ఓ గోల్ఫ్ టోర్నమెంట్‌లో ట్రంప్‌ను తొలిసారి కలిశా. ఆ తర్వాత ఓ బాడీగార్డ్ ద్వారా నన్ను డిన్నర్‌కు ఆహ్వానించారు. అనంతరం హోటల్ సూట్‌కు తీసుకెళ్లారు. ఆయన ఉద్దేశం ఏంటో అర్థమైంది. అక్కడ ఇద్దరం ఏకాంతంగా గడిపాం. ఆ తర్వాత పలుమార్లు భేటీ అయినప్పటికీ సన్నిహితంగా మెలగలేదు. మా సంబంధం గురించి ఎంతో మందికి తెలుసు అని డేనియల్ వివరించారు.

2011లో ఓ బ్లాగ్ ద్వారా ఈ విషయం బయటకు వచ్చిందని, 2016 ఎన్నికల సమయంలో 1,30,000 డాలర్ల మొత్తాన్ని ట్రంప్ న్యాయవాది మైఖేల్ కోహెన్ నుంచి స్వీకరించానని శృంగారతార తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. అయితే ట్రంప్ నుంచి డబ్బులు వసూలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు. ఆమె చేసిన ఆరోపణలను ట్రంప్ తరఫున న్యాయవాదులు తోసిపుచ్చారు. కేవలం డబ్బుల కోసమే మాజీ అధ్యక్షుడిపై ఆమె తప్పుడు ఆరోపణలు చేస్తోందని వాదించారు. ఆ సమయంలో మాజీ అధ్యక్షుడు కూడా కోర్టు రూమ్‌లోనే ఉన్నారు.

## బిజెపి చీఫ్ జెపి నడ్డాకు

# బెంగళూరు పోలీసులు సమన్లు!

**బెంగళూరు, మే 8:** ఎన్నికల సీజన్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టి వైరల్‌చేయడం వంటి వాటికి కర్నాటక పోలీసులుచెక్‌పెట్టారు. తాజాగా భారతీయ జనతాపార్టీ చీఫ్ జెపినడ్డా, ఆ పార్టీ ఐటిసెల్‌చీఫ్ అమిత్‌మాలవీయలకు కర్నాటక పోలీసులు సమన్లు జారీచేసారు. వారం రోజులలోపు తమ ముందుకు హాజరుకావాలని కోరుతూ సమన్లు జారీఅయ్యాయి. అంతే కాకుండా హైగ్రౌండ్స్ పోలీస్‌స్టేషన్‌లో ఇందుకు సంబంధించి ఎఫ్‌ఐఆర్ కూడా నమోదుచేసారు. వివాదాసప్పద పోస్టులో ఒక విడియో కూడా ఉంది. ఆ విడియోలు కాంగ్రెస్ పార్టీముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు సానుకూలంగా ఉందని, ఎస్సీ ఎస్టీ ఇతర ఒబిసిలనుంచి రిజర్వేషన్లు తీసుకుని ముస్లింలకు ఇచ్చే కుట్రలుచేస్తోందని అన్నారు. ఇదే ఆరోపణను బిజెపికిచెందిన అనేక మంది సీనియర్ నాయకులు కూడా అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా గత కొన్నిరోజులుగా ఇదే ప్రస్తావనకు తెచ్చారు. కర్ణాటక ఎన్నికల సిఇఒ ఇందుకు సంబంధించి ఆపోస్టును వెంటనే తొలగించాలని రాష్ట్ర బిజెపి యూనిట్‌కు ఆదేశాలిచ్చారు. అయినా కూడా ఆచరణలోకి రాకపోవడంతో ఎన్నికల సంఘం సోషల్‌మీడియా దిగ్గజం ఎక్స్‌కు నోటీసులు జారీచేసి వెంటనే తొలగించాలని ఆదేశించింది. ఈ పోస్టు న్యాయపరమైన నిబంధనలు, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిందని ఎక్స్‌కు పంపించిన నోటీస్‌లో వెల్లడించింది. ఇందుకు సంబంధించి ఎఫ్‌ఐఆర్ ఇప్పటికే రిజిస్టరు అయిందని, అంతేకాకుండా కర్ణాటక సిఇఒ కూడా సైబర్‌క్రైమ్ డివిజన్ బెంగళూరల నుంచి ఈనెల ఐదవ తేదీ ఈ అభ్యంతరకర పోస్టు తొలగించాలనికూడా ఆదేశాలిచ్చారని కోరారు. ఐటిచట్టంపరిధిలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నోటీసులో వెల్లడించారు. అయినా కూడా ఈపోస్టును ఇప్పటికీ తొలగించలేదని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. అయితే తాజాగా ఈ పోస్టును చూడాలని ప్రయత్నిస్తేమాత్రం పేజ్ అందుబాటులో లేదని, ఎర్రర్ సందేశం వస్తోందని సైబర్‌క్రైమ్‌పోలీసులు గుర్తించారు. అయినా కూడా నడ్డా, ఐటివిభాగం చీఫ్‌లకు సమన్లు జారీచేసి వారంరోజుల్లోపు తమముందు హాజరుకావాలని పేర్కొనడంతో ఇపుడు కాంగ్రెస్, బిజెపిలమధ్య సోషల్‌మీడియా వార్ పతాకస్థాయికి చేరుకున్నది.



# కొవిషీల్డ్ వ్యాక్సిన్‌ను రద్దు చేసిన ఆస్ట్రాజెనెకా!



**లండన్, మే 8:** ప్రపంచ వ్యాప్తంగా ఆస్ట్రాజెనెకా సంస్థ తయారుచేసిన కొవిషీల్డ్ వ్యాక్సిన్‌ను మార్కెట్ నుంచి తొలగిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. కొన్ని వాణిజ్య కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది.టీకా తీసుకున్న వారిలో థ్రోంబోసైటోపెనియా సిండ్రోమ్ (టీటీఎస్) కారణంగా చాలా అరుదుగా థ్రోంబోసిస్ అనే అనారోగ్య సమస్యలు వస్తున్నట్లు కంపెనీ అంగీకరించింది. కొన్ని మీడియా నివేదికల ప్రకారం టీకా తీసుకున్న వారిలో చాలా అరుదుగా రక్తం గడ్డకట్టడం, ప్లేట్‌లెట్‌కౌంట్ తగ్గపోవడం వంటి దుష్ప్రభావాలు ఏర్పడుతున్నాయని గుర్తించారు. ఈ మేరకు సంస్థ వీటిని ధ్రువపరుస్తూ యూకే కోర్టులో పత్రాలనుఅందజేసింది. అనంతరం ఆస్ట్రాజెనెకా తనకొవిడ్ వ్యాక్సిన్‌ను ప్రపంచ వ్యాప్తంగా ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. కొత్తకొవిడ్ వేరియంట్‌లతో పోరాడే వ్యాక్సిన్‌ను ఇకపై సంస్థ తయారు చేయదని, దానికి సంబంధించిన డ్రగ్‌ను సరఫరా చేయదని సంస్థ స్పష్టం చేసింది. ఐరోపాలో సరఫరా చేస్తున్న కొవిడ్ వ్యాక్సిన్ వాక్స్‌జెవ్రియా మార్కెటింగ్ తొలగిస్తున్నట్లు చెప్పింది. అధిక సరఫరా వల్ల దీనికి డిమాండ్ తగ్గిందని పేర్కొంది. ఇకపై ఈ వ్యాక్సిన్ ఉత్పత్తి జరగదని వివరించింది.వ్యాక్సిన్‌ను రూపొందించడానికి గతంలో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఆస్ట్రాజెనెకా ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. యూకే ఆధారిత ఫార్మా కంపెనీ కూడా ప్రపంచ వ్యాప్తంగా కొవిషీల్డ్ అందించేందుకు పరస్పరం ఒప్పందం చేసుకున్నాయి. అయితే తాజా నిర్ణయంతో ఆ ఒప్పందాలు రద్దయినట్లు తెలిసింది. యూకేకు చెందిన జామీ స్కాట్ అనే వ్యక్తి 2021లో కొవిషీల్డ్ టీకా వేయించుకున్నాడు. అప్పటి నుంచి నిత్యం అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. పూర్తి వైద్యపరీక్షలు చేసిన అనంతరం తన శరీరంలో రక్తం గడ్డకడుతుందని వైద్యులు గుర్తించారు. అయితే టీకా వేయించినప్పటి నుంచి ఈ సమస్య ఉండడంతో తన అనారోగ్యానికి అదే కారణమని అనుమానం వ్యక్తం చేశారు. మరిన్ని వైద్యపరీక్షలు చేసినతర్వాత తన పరిస్థితికి టీకా కారణమని నిర్ధారణ అయింది. తాను థ్రోంబోసైటోపెనియా, థ్రాంబోసిస్ బారిన పడినట్లు తేలింది. దాంతో యూకే కోర్టులో దావా వేశారు. తాజాగా కంపెనీ వివరణఇస్తూ చాలాఅరుదుగా ఇలాంటి అవకాశం ఉందని అంగీకరించింది.

## జూన్ 4న దేశంలో తొలి ప్రైవేటు రైలు!

**తిరువనంతపురం,మే 8:**దేశంలో తొలి ప్రైవేట్ రైలు సర్వీసు జూన్ 4నుంచి కేరళలోని తిరువనంతపురం నుంచి గోవా మార్గంలో రాకపోకలు ప్రారంభించనుంది. ఎస్ఆర్ఎంపీఆర్ గ్లోబల్ రైల్వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ రైలు సర్వీసును నిర్వహించనుంది. ఈ రైలు ప్రధానలక్ష్యం పర్యాటకులను ఆకర్షించడం. భారత్ గౌరవయాత్ర ప్రాజెక్టులో భాగంగా భారతీయ రైల్వే,ప్రిన్సి వరల్డ్ ట్రావెల్స్ లిమిటెడ్ సంయుక్త సహకారంతో ఈ ప్రైవేటు రైలు సర్వీసును నిర్వహించనున్నారు. తిరువనంతపురం నుంచి గోవా మార్గంలో త్రివేండ్రం, కొల్లాం, కొట్టయం, ఎర్నాకులం, త్రిస్సూర్, కోజికోడ్,కన్నూర్,కాసర్‌గోడ్‌సహా పలు స్టేషన్లలో రైలును ఆపుతారు. ఇందులో ఏకకాలంలో 750 మంది ప్రయాణం చేయొచ్చు. 2 స్లీపర్‌క్లాస్ కోచ్‌లు, 11 థర్డ్‌క్లాస్ ఏసీ కోచ్‌లు, 2సెకండ్‌క్లాస్ ఏసీ కోచ్‌లు ఉన్నాయి. వైద్యనిపుణులు సహా మొత్తం 60మంది సిబ్బంది అందుబాటులో ఉంటారు.

## ప్రజ్వల్ వీడియోల స్టోరీకి డైరెక్టర్, ప్రొడ్యూసర్ కుమారస్వామే

### కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్



**బెంగళూరు, మే 8:** హాసన ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించిన అశ్లీల వీడియోల వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్ తోసిపుచ్చారు. ఆ దృశ్యాలు వైరల్ ఆకవడం వెనుక ఉన్నది ప్రజ్వల్ బాబాయ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామే అని ఆరోపించారు. ఆయన బ్లాక్ మెయిలింగ్ కింగ్ అని ఈ మొత్తం స్టోరికి డైరెక్టర్, ప్రొడ్యూసర్, ప్రధాన పాత్రధారి ఆయనే అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ పెన్‌డ్రైవ్ వ్యవహారంగురించి కుమారస్వామికి మొత్తం తెలుసు. దీనిపై కొందరు ఇప్పటికే మాట్లాడుతున్నారు. కుమారస్వామి నా రాజీనామా అడుగుతున్నారు. వక్కళిగల నాయకత్వం కోసం పోటీ ఉన్నట్లు కనిపిస్తోంది. ఆయన కోరుకున్నట్లుగా నన్ను రాజీనామా చేయనివ్వండి అని ఎద్దేవా చేశారు. రాజకీయంగా ఒకరి తర్వాత ఒకరిని తొక్కేయడం ఆయన పని. ఆయన బ్లాక్‌మెయిలింగ్ కింగ్. అధికారులు, రాజకీయనాయకులతో సహా అందరినీ బెదిరిస్తుంటారు. ఆయన పని చేసుకోనివ్వండి. సమయం వస్తుంది. అప్పుడు అన్నింటిని అసెంబ్లీలో చర్చిద్దాం అనిఅన్నారు. ఈ వ్యవహారంలో తనపేరు, తన తండ్రి దేవెగౌడ పేరు లాగొద్దని, రేవణ్ణ కుటుంబం వేరని ఇదివరకు కుమారస్వామి వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై డికె స్పందిస్తూ మరి అలాంటప్పుడు ఆయన ఎందుకు ఆందోళన చెందుతున్నారు. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, దోషులకు శిక్ష పడాలని చెప్పిన ఆయన ఎందుకు మాట్లాడుతున్నారు అని ప్రశ్నించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ కుమారస్వామి రాష్ట్రంలో తొలివిడత ఎన్నికలకు ముందు హాసన, బెంగళూరు గ్రామీణ నియోజకవర్గాలతో పాటు రాష్ట్రమంతటా అశ్లీల వీడియోలు విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రణాళిక సిద్ధం చేసుకుందని నిందించారు. ఇందులోభాగంగా 25 వేలకు పైగా పెన్‌డ్రైవ్‌లను ఉప ముఖ్యమంత్రి శివకుమార్ సూచనతో కార్యకర్తలు పంపిణీ చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనతో పనిచేసే సిట్‌నురద్దు చేసి సిబిఐ ద్వారా ఈ కేసును విచారించాలని డిమాండ్ చేశారు.

# 'పోల్' పదనిసలు

## 72 యేళ్లలో హిమాచల్ నుంచి కేవలం ముగ్గురుమహిళలే లోక్‌సభకు!

### ఈముగ్గురు రాయల్ కుటుంబాలకు చెందినవారే



**సిమ్లా, మే 8:** హిమాచల్‌నుంచి లోక్‌సభకు గడచిన 72 ఏళ్ల ఎన్నికల చరిత్రను చూస్తే కేవలం ముగ్గురు మాత్రమేమహిళలు ఎన్నికయ్యారు. ఈసారి ఇద్దరు బరిలో నిలిచారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్లలో 49శాతం మంది మహిళలే ఉన్నారు. గతంలో రాజ్‌కుమారి అమృత్‌కౌర్, చంద్రేశ్‌కుమారి, ప్రతిభాసింగ్ ఈముగ్గరే ఇప్పటివరకూ లోక్‌సభకు హిమాచల్‌నుంచి ప్రాతినిధ్యం వహించారు. అయితే ఈముగ్గురు కూడా రాయల్ కుటుంబానికిచెందినవారే. రాష్ట్రంలోని నాలుగు లోక్‌సభ స్థానాలకుగాను జూన్ ఒకటవ తేదీ ఎన్నికలు జరగనున్నాయి. బిజెపి, బిఎస్‌పి పార్టీలు రెండూ కూడా మహిళా అభ్యర్థులను బరిలోకి దించాయి.

మండి నుంచి బాలివుడ్‌నటి కంగనా రనౌత్ పోటీచేస్తుంటే బిఎస్‌పి టికెట్‌పై కాంగ్రెస్‌నుంచి రేఖారాణి పోటీచేస్తున్నారు. 49శాతం మంది ఓటర్లున్నా ఆ నిష్పత్తిమేరకు మహిళాప్రాతినిధ్యం లేదని చరిత్రపరిశోధకులు చెపుతున్నారు. హిమాచల్‌లో రాజకీయ పార్టీలు కూడా చట్టసభల్లోకి మహిళలనుప్రోత్సహించడంలేదని పరిశీలకుల అంచనా. మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పార్టీలు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళుతున్నాయే కానీ చట్టసభల్లో వీరిప్రాతినిధ్యం పెంచేవిధంగా కృషిజరగడంలేదన్నది చరిత్ర కారుల అంచనా. అంతేకాకుండా పురుషుల ఓట్లకంటేమ మహిళల ఓట్లే అత్యధికంగా పోల్ అవుతున్నాయి. దీన్నిబట్టిచూస్తే మహిళా ఓటర్లలో చైతన్యం పెరుగుతున్నదని తెలుస్తోంది. మొత్తంగాచూస్తే ఈసారి హిమాచల్ ఎంపి స్థానాల్లో కేవలం ఇద్దరు మాత్రమే పోటీపడుతున్నారు. బిజెపి అభ్యర్థి కంగనా రనౌత్‌చేసే వివాదాస్పద వ్యాఖ్యలకు ఇపుడు బిజెపి హైకమాండ్ తలపట్టుకుంటున్నది.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించితే

# మేం మద్దతిస్తాం: జెజెపి



**చండీఘర్, మే 8:** హర్యానాలోని నాయిబ్‌సింగ్‌సైనీ ప్రభుత్వం మెజార్టీ కోల్పోయిందని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని హర్యానా కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌చేసింది. ముందురోజు హర్యానాలోని నాయిబ్‌సింగ్ సైనీ ప్రభుత్వానికిముగ్గురు స్వతంత్రులు మద్దతు ఉపసంహరించడంతో మెజార్టీలో ఉన్నప్రభుత్వం మైనార్టీలో పడింది. అంతకుముందు జన్‌నాయక్ జనతాపార్టీకూడా హర్యానా ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకుంది. పార్లమెంటు ఎన్నికల వేళ హర్యానా ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభం ఒకవిధంగా బిజెపికి తలనొప్పిగానే మారిందని భావించవచ్చు. జెజెపి నాయకుడు దుష్యంత్‌చౌతాలా మాట్లాడుతూ విపక్షనేత భూపేందర్‌సింగ్ హుడా ప్రస్తుత గణాంకాలప్రకారం ప్రభుత్వాన్ని గద్దెదించాలని ప్రయత్నిస్తే అందుకు మేం సంపూర్ణమద్దతు నిస్తామని ప్రకటించారు. ఇక హర్యానాలోప్రభుత్వాన్ని గద్దెదించే అంశంపై కాంగ్రెస్ పార్టీయే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చౌతాలా అన్నారు. హర్యానా సీఎం నాయబ్‌సింగ్‌సైనీ స్వతంత్రుల మద్దతు ఉపసంహరణపై సిర్సాలో మీడియాతోమాట్లాడుతూ తమ ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమీలేదని, ప్రభుత్వం చిక్కుల్లో లేనేలేదని స్పష్టంచేసారు. అయితే కాంగ్రెస్‌చీఫ్ ఉదయ్‌భాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం మైనార్టీలో ఉందని, ఇక ఆప్రభుత్వం కొనసాగేవీలులేదని, అందువల్లనే ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్‌చేయాలనిగవర్నర్‌కు లేఖరాస్తామని స్పష్టంచేసారు. అదేవిధంగా జెజెపికూడా ప్రభుత్వాన్ని డిస్మిస్‌చేయాలని లేఖరాయాలని సూచించారు. ఐఎన్‌ఎల్‌డి అభయ్‌సింగ్ చౌతాలా, స్వతంత్ర ఎమ్మెల్యే బాల్‌రాజ్ కుందులు కూడా ఇదేవిధంగా గవర్నర్‌కు లేఖలు రాస్తారన్నారు. ముగ్గురు స్వతంత్రులు తమ మద్దతును ఉపసంహరించుకుంటున్నట్లు ఇప్పటికే గవర్నర్‌కు లేఖరాసారని పిసిసిచీఫ్ అన్నారు. అయితే బిజెపి కథనం మరోలా ఉంది. సైనీ ప్రభుత్వం గత మార్చి 13వ తేదీ విశ్వాసపరీక్షలో నెగ్గిందని, సభలోమెజార్టీ నిరూపించుకోవాలనిపిస్తే మళ్లీ నిరూపించు కుంటుందని, నెగ్గితీరుతుందని బిజెపి ఎమ్మెల్యే జవహర్ యాదవ్ అన్నారు. ప్రభుత్వానికిమరో ఇద్దరుమద్దతు ఉన్నప్పటికీ మరో ఇద్దరు మద్దతు ఉంటేనేమెజార్టీ మార్కు దాటుతుంది. ప్రస్తుతం సభలో 88 మంది సభ్యులుంటే మెజార్టీ మార్కు 44 అవసరం అవుతుంది. ప్రస్తుత సభలో బిజెపికి 40 మంది ఎమ్మెల్యేలుంటే కాంగ్రెస్‌కు 30 మంది, జెజెపికి పది మంది సభలో ఉన్నారు. అవిశ్వాస పరీక్షకు తీర్మానం పెడితే బిజెపి అవసరమైతే జెజెపి ఎమ్మెల్యేలను హాజరుకావద్దని విజ్ఞప్తి చేసే అవకాశం ఉంది. కురుక్షేత్రనుంచి ఎంపిగా ఎన్నికైన సైనీ ఇపుడు కర్నాల్ అసెంబ్లీనుంచి ఉప ఎన్నికలో ఎన్నికవుతారు. ఆయన ఎన్నికయితే అసెంబ్లీలోబిజెపి బలం 41కి పెరుగుతుంది.

## 14న మోడీ వారణాసిలో నామినేషన్

### ముందురోజు నగరంలో భారీ ర్యాలీ

**న్యూఢిల్లీ, మే 8:** ప్రధాని నరేంద్రమోడీ తాను పోటీచేసే వారణాసి నియోజకవర్గంలో ఈనెల 14వ తేదీ నామినేషన్ దాఖలుచేస్తారని బిజెపి నగరఅధనయక్షుడు విద్యాసాగర్‌రాయ్ తెలిపారు. నామినేషన్‌కు ముందురోజు మోడీ నియోజకవర్గంలో 13వ తేదీ రోడ్‌షో కూడా నిర్వహిస్తారని అందుకు సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నట్లు ఆయన తెలిపారు. రోడ్‌షో రూటును కూడా ఖరారుచేసామని ఆమార్గంలోనేమోడీ రోడ్‌షో జరుగుతుందన్నారు. 14వ తేదీ నామినేషన్ దాఖలుచేసిన తర్వాత వారణాసిలోకూడా మోడీ ప్రసంగిస్తారని చెప్పారు. 2019 ఎన్నికల్లోప్రధానిమోడీ 6,74,664 ఓట్లు అంటే 63.62శాతం ఓట్లు సాధించారు. ఆయన సమీప ప్రత్యర్థిసమాజ్‌వాదిపార్టీనుంచి పోటీచేసిన అభ్యర్థి షాలినీ యాదవ్‌కు 1,95,159 ఓట్లు లభించాయి. అంటే 18.40శాతం ఓట్లు పోల్ అయ్యాయి. కాంగ్రెస్‌నుంచి పోటీచేసిన అజయ్‌రాయ్‌మూడోస్థానంలో నిలిచారు. ఆయనకు 1,52,548 ఓట్లు వచ్చాయి. అంటే మొత్తం ఓట్లలో 14.38 శాతం అజయ్‌రాయ్‌కు లభించాయి. ఈసారి కూడా కాంగ్రెస్ పార్టీయుపి కాంగ్రెస్ చీఫ్ అజయ్‌రాయ్‌నే బరిలోకి దించింది. బిఎస్‌పి నుంచి అథర్‌జమాల్ లారిపోటీచేస్తున్నారు.

9-5pg6exHMNWJQE.qxd:9-5pg6exHMNWJQE.qxd 1/1/02 6:09 AM Page 1



## ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక అదనపు ఓపిఓను కేటాయించండి

**అనంతపురం న్యూటౌన్, మే 8 ప్రభాతవార్త** ప్రతి పోలింగ్ కేంద్రానికి అదనపు మరో ఓపిఓను అదనంగా నియమించాలని అత్యవసర సమయంలో వేసవి కాలం, పోలింగ్ అధికారుల ఇతర అవసరాలకోసం రిలీవర్‌గా వీరు ఉపయోగపడతారని ప్రధాన ఎన్నికల అధికారికి నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దాదాపు 48 గంటల సమయం పోలింగ్ విధుల్లో కొనసాగే క్రమంలో వేసవి కాలం, అనారోగ్యం,

ఇతర అవసరాల కోసం రిలీవర్‌ను కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్‌కు ఒకే సమయంలో జరగడం ఉద్యోగులకు కొంత ఒత్తిడి ఉంటుంది అని ఈ క్రమంలో అదనంగా ఒక ఓపిఓను కేటాయించి ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరగడానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

## రైల్వే పాఠశాల ప్రధానోపాధ్యాయుని పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

**గుంతకల్లు రైల్వే, మే 8 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న గుంతకల్లులోని చందమామ (సౌత్) ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుని పోస్టుకు అర్హులైన అభ్యర్థుళ న ఉంచి దరఖాస్తులను ఆహ్వానిస్తు సంఘం పాఠశాల కార్యదర్శి సురూప్ సింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఏదేని విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పట్టభద్రులు (పోస్టు గ్రాడ్యుయేషన్), రెగ్యులర్ విధానంలో బిఇడి విద్యార్హత గల అభ్యర్థులు అర్హులు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని ఆమె నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. వీటితోపాటు ఈ ఏడాది ఏప్రిల్ 30 నాటికి 15 సంవత్సరాల ప్రధానోపాధ్యాయిని/సహాయ ప్రధాన ఉపాధ్యాయునిగా అనుభవం కలిగి ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషలతోపాటు కంప్యూటర్ నాలెడ్జ కలిగి ఉండాలని అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 25లోగా పాఠశాల కార్యదర్శి, రైల్వే చందమామ ప్రాథమిక పాఠశాల, సైత్ కాలనీ, అరవింద్ నగర్, గుంతకల్లు 515801 చిరునామాకు పంపవలసిందిగా ఆమే తమ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులకు వ్రాంత పరీక్ష (ఉత్తీర్ణులైన వారికి), మౌఖి పరీక్షలు నిర్వహిస్తామని తుది నిర్ణయం సెలక్షన్ కమిటిదేనని ఆమె తమ క్రటనలో స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా టిడిపిలో చేరిన 23 వైఎస్సార్సీ కుటుంబాలు

**కళ్యాణదుర్గం టౌన్, మే 8 ప్రభాతవార్త** కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి వైసీపీకి చెందిన ఎలుగు కుటుంబం శ్రీనివాసులు, గోవింద, తిప్పేస్వామి, తిమ్మరాజు, భాస్కర్, గణేష్, ప్రశాంత్, కార్తిక్, చిదానంద, తిమ్మరాజు, ఆనంద్, రాజు, శశికల, లక్ష్మిదేవి, శాంతి, నాగేంద్ర, నాగవేణి, ఆదిలక్ష్మి, మంజునాథ్, తరుణ్‌సాయి, ఫజల్, గణేష్, అరుణ కుటుంబాలు కళ్యాణదుర్గం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి ఎ మ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా వైసీపీకి రాజీనామా చేసి కళ్యాణదుర్గం తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలో చేరారు.



రామకుప్పంలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

# అవినీతి ప్రభుత్వం పోవాలి ప్రజాప్రభుత్వం రావాలి

### - చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

**కుప్పం, మే 8 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఉన్న అవినీతి ప్రభుత్వం పోవాలని ప్రజాప్రభుత్వం రావాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా బుధవారం రామకుప్పం పట్టణం, బందార్లపల్లి, పెద్దగరిగపల్లి, పల్లికుప్పం, పిఎంకె తాండా, కుప్పం మండలం కంగుంది, దాసేగానూరు, తంబిగానిపల్లి తదితర 14 గ్రామాల్లో ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధే తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ధ్యేయమన్నారు. తమ జెండాలు వేరైనా అజెండా ఒక్కటే అన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలన అంధకారం నుంచి ఆంధ్రులు బయటకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఐదేళ్ల పాలనలో వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజలకు చుక్కలు చూపించిందని విమర్శించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, గంజాయిమయం చేశారన్నారు. మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో చివరకు స్మశాన భూములను సైతం వదలక కబ్జాలు చేశారని విమర్శించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం భూకబ్జాలకోసమేనని, ప్రజల భూములు తీసుకునే హక్కు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలో వచ్చి ప్రజల జీవితాలు నాశనం చేశారన్నారు. ప్రజలు చేయిచేయి కలిపి ప్రజల ప్రభుత్వం తేవాలని కోరారు. గతంలో చం ద్రబాబు ముస్లింల కోసం అనేక పథకాలు అమలు చేశారని మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

**చంద్రబాబు బ్రతికేది ప్రజల కోసమే :** ప్రజల కోసమే చంద్రబాబునాయుడు బ్రతుకుతున్నారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలనేదే ఆయన తపన అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. అలాంటి సమయంలో కూడా చంద్రబాబును చూసి రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రతి జిల్లాను ఓ హబ్‌గా తయారు చేయాలని చంద్రబాబు ఆలోచించారన్నారు. తద్వారా భూముల విలువ పెరిగి ప్రజలు సంతోషంగా ఉంటారని భావించారన్నారు. అయితే వైఎస్సార్సీ రాక్షస ప్రభుత్వం వచ్చాక వారి అరాచకాలు భరించలేక పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని విమర్శించారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టినా ఒక్కటికూడా నిరూపించలేకపోయారన్నారు. 53 రోజులు తాను బయటకు వచ్చి పోరాటం చేశానన్నారు.

## జగన్‌రెడ్డిని అధికారంలో నుంచి దించుతాం

### - మే 13న సామాజిక విప్లవం చూస్తారు - రాష్ట్ర పెన్షనర్స్ పార్టీ



మాట్లాడుతున్న దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, మే 8 ప్రభాతవార్త** ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక వర్గం ఆగ్రహం ఎలా ఉంటుందో.. జూన్ 4వ తేది వచ్చే ఫలితాలు చూసి సీఎం జగన్‌కు తెలిసి వస్తుందని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ అధ్యక్షులు సుబ్బరాయన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ చేపట్టిన సుదీర్ఘ యాత్ర బుధశారంతో ముగిసింది. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని డిసెంబర్ 17వ అనంతపురం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా సాగింది. 4700 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న తర్వాత ఈ యాత్ర అనంత పురంలోనే ముగిసింది. ఈ సందర్భంగా హోటల్ మాసినేనిలో వారు సమావేశమయ్యారు. అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌ను గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమ మద్దతు దగ్గుపాటికి ఉంటుందని, ఆయన అనంతపురం నగరంలో మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సుబ్బరాయన్ మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఎంతో మేలు చేసిన చంద్రబాబును కాదని, గత ఎన్నికల్లో జగన్‌ను గెలిపించుకున్నందుకు తాము ఎన్నో ఇబ్బందులు పడ్డామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సమయానికి పింఛను, ఆర్థిక ప్రయోజనాలను చంద్రబాబు అందించారని, ఈసారి ఆయనకే మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఉద్యోగులు, పింఛనుదారుల సమస్యలపై ప్రశ్నించేందుకే ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ స్థాపించామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ ఒకటో తేదిన పింఛను ఇవ్వలేదన్నారు.

## ఎన్నికల బడ్జెట్ నిధులు ముందుగానే ఇవ్వాలి:

### గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం డిమాండ్

**విజయవాడ, మే 8, ప్రభాత'వార్త' :** 2024 సాధారణ ఎన్నికల్లో పోలింగ్ బూతులు వద్ద టెంట్లు, కుర్చీలు, వాటర్, భోజన సదుపాయాలకు, ఇతర సదుపాయాలకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అధికారుల ఆదేశాలిచ్చారే కానీ ఇప్పటివరకు ఎటువంటి బడ్జెట్ నిధులను విడుదల చేయాలేదని, ఆనిధులను వెంటనే విడుదల చేయాలని ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం డిమాండ్ చేసింది. బుధవారం ఈ మేరకు సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. సదుపాయాలు కల్పించాలని ఆదేశాలిస్తున్న అధికారులు నిధుల విడుదల చేయలేదన్నారు. ఇలాగే ప్రతిసారి కింది స్థాయిలో వున్న విఆర్‌ఓలతో డబ్బులు ఖర్చు పెట్టిస్తున్నారే కానీ ఫండ్స్ మాత్రం ఇవ్వట్లేదన్నారు. అలాగే గత రెండు సంవత్సరాలుగా బిఎల్‌ఓలకు రావాల్సిన నిధులు కూడా ఇవ్వట్లేదన్నారు.

## 4 శాతం రిజర్వేషన్‌కు ఎలాంటి ఢోకా లేదు

### - ఐదేళ్ల పాలనలో బిజెపితో అంటకాగింది జగనే - సిఎఎతోపాటు అనేక చట్టాలకు ఆయన మద్దతు పలికారు - మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్

**అనంతపురం అర్బన్, మే 8 ప్రభాతవార్త** ముస్లిం మైనార్టీలంతా టిడిపికి అండగా ఉన్నారన్న అక్కసుతో వైసీపీ వారిలో ఎన్డీయేకి వ్యతిరేకంగా విషపు బీజాలు నాటుతోందని మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధశారం అనంతపురం నగరంలోని టిడిపి అర్బన్ కార్యాలయంలో ఆయన మైనార్టీ నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాటు బిజెపితో అంటకాగి.. ఇప్పుడు టిడిపిపై విష ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. తనపై ఉన్న 32 కేసుల నుంచి తప్పించుకోవడానికి బిజెపి ఏం చెప్పినా వారు వంత పాడాలరన్నారు. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)తోపాటు బిజెపి మైనార్టీలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన అనేక చట్టాలకు అడగకపోయినా మద్దతు తెలిపారు. ఎంపిలు మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డిలు ఈ చట్టాలకు వంతపాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జగన్‌ను విశ్వసించవద్దని మైనార్టీ వర్గాలకు విజ్ఞప్తి చేస్తూ, రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధికి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నాయకత్వం ఎంతో అవసరమన్నారు. ముస్లిం రిజర్వేషన్లకు ఎలాంటి డోకా ఉండదని, ఈ రిజర్వేషన్లు కొనసాగు తాయని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లు తీసేస్తారంటూ కొంత మంది వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. ముస్లింలకు మత ప్రాదికన రిజర్వేషన్లు ఇవ్వలేదని, పేదరికం, ఆర్థిక సామాజిక వెనుకబాటుతనం ప్రాతిపదికన రిజర్వేషన్లను ఇచ్చారని గుర్తు చేశారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ల అంశం ఆర్టికల్ 16 ప్రకారం రాష్ట్ర పరిధిలోనిదని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లు నాడు చంద్రబాబు కాపాడారని స్పష్టం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ముస్లిం రిజర్వేషన్ల న్యాయస్థానాల్లో ఉన్న అడ్డంకులను తొలగిస్తామని ఇగ్బాల్ హామీ ఇచ్చారు. అలాగే దుల్హాన్ పథకం, విదేశీ విద్య వంటి పథకాలకు మించిన పథకాలు వర్తింపజేస్తామని ఇప్పటికే హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మహ్మద్, మాజీ జడ్పి చైర్మన్ చమన్‌సాబ్ తనయుడు డాక్టర్ ఉమర్, టిడిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సైఫుద్దీన్, మాజీ ఎంపిపి ఇస్మాయిల్, కార్పొరేటర్ జనబలం బాబా, ఐఎంఎం బాషా తదితరులు పాల్గొన్నారు.



నృత్యనీరాజనాలర్పిస్తున్న కళాకారిణులు

## అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం

**ఇంద్రకీలాద్రి, మే 8, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో అక్షయ తృతీయ సంధర్భంగా ఈనెల 10న శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు నిర్వహించే ఈ యాగంలో పాల్గొన దలచిన భక్తులు రు.1000 లు రుసుము చెల్లించి పాల్గొంటే వారికి శేషవస్త్రము, రవిక, పెద్దలడ్డు, చక్రపొంగలి, పులిహోర ప్రసాదములను అందిస్తామన్నారు. అలాగే 12వ తేదీన జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు శ్రీ అమ్మవారి ఆలయం ఎదురుగా గల రావిచెట్టు వద్ద వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5 గంటలకు నగరోత్సవం నిర్వహిస్తామనా న్నరు. ఈ నగరోత్సవం కనకదుర్గానటర్, కెనాల్‌రోడ్డు, వినాయకుని గుడి, రథం సెంటర్, దుర్గాఘాట్ రోడ్డు మీదుగా కొండపైకి చేరుతుందన్నారు. దుర్గమ్మను నృత్యనీరాజనంతో కళాకారులు అర్చించారు. బుధవారం ధర్మపథంలో భాగంగా జరిగిన నృత్య ప్రదర్శనలో విశాఖపట్నానికి చెందిన శ్రీసాయి నాట్య భారతి అకాడమికి చెందిన నాట్యకళారత్నం శిరీషారాణి నేతృత్వంలో అయిగిరి నందిని అంటూ ప్రారంభమై, శివపార్వతులు, అన్నమయ్య కీర్తనలు, అష్టలక్ష్మి స్తోత్రం తదితర భక్తి తరంగాలకు కళాకారులు నాట్యవిన్యాసంతో భక్తులను అలరించారు.

## సిఎం హోదాలో అవినీతి చేయలేదని కాణిపాకంలో ప్రమాణం చెయ్

### - కిరణ్‌కుమార్‌కు ఎంపి మిథున్ సవాల్

**పుంగనూరు,మే 8 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా తాను పనిచేసిన పదవీకాలంలో ఎటువంటి అవినీతికి పాల్పడలేదని కిరణ్‌కుమార్‌రెడ్డి కాణిపాకంలో ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమైతే, తాము కూడా ఎటువంటి ప్రమాణానికైనా సిద్ధమని రాజంపేట ఎంపి, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ మిథున్‌రెడ్డి ప్రతిసవాల్ విసిరారు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం చిత్తూరు జిల్లా పుంగనూరు యువగళం సభలో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పెద్దిరెడ్డి తన కాళ్ళుపట్టుకున్నాడని, కాదంటే కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధం కావాలని సవాల్ చేశారు. దీనిపై ఎంపి మిథున్‌రెడ్డి బుధవారం మీడియా ఎదురుగా మాట్లాడుతూ పై విధంగా స్పందించారు. అంతే కాకుండా కిరణ్‌కుమార్ తన తండ్రి అమరనాథరెడ్డికే జన్మించి ఉంటే తాను అవినీతికి పాల్పడలేదని కాణిపాకం గణపతి సాక్షిగా ప్రమాణం చేయాలన్నారు. లేదంటే కిరణ్ తేడా వ్యక్తి మాదాగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. చెప్పులపార్టీ తరువాత కిరణ్‌కుమార్ అసలు ప్రజల సంక్షేమం విస్మరించి పారిపోయాడన్నారు. ఇపుడు ఎన్నికల సందర్భంగా డబ్బు సంచుల కోసం పరుగులు తీసుకుని వచ్చాడన్నారు. చంద్రబాబు, కిరణ్‌లు ముస్లింలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. తాను 4శాతం రిజర్వేషన్ రద్దుచేయనని కూటమి వెంటనే మోదీ వద్ద చెప్పించాలన్నారు. పుంగనూరు నియోజకవర్గాన్ని చంద్రబాబు ఇపుడు పట్టించుకుంటానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పుంగనూరును నిర్లక్ష్యంచేసి కక్ష్య సాధించారన్నారు. పాలు, మామిడి కాయల కమీషన్లు తప్పుడు మాటలని, నీటి సదుపాయం లేక అవస్థల పాలవుతున్న పడమటి మండలాలలో తాగు, సాగునీరందించేందుకే మూడు రిజర్వాయర్ల నిర్మాణానికి సిఎం వద్దనుంచి అనుమతి సాధించామన్నారు. పుంగనూరులో 40వేలకు పైచిలుకు ఓట్లతో తన తండ్రి, తాను విజయం సాధిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపదకళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, పిఎంకె ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి, బోయకొండ కమిటీ ఛైర్మన్ నాగరాజరెడ్డిలు పాల్గొన్నారు.

## రైల్వే కార్మికుల సేవలు స్పూర్తిదాయకం

### మహిళా సంక్షేమ సంఘం డివిజనల్ అధ్యక్షురాలు అంజనీసింగ్



రైల్వేలో సేవలందిస్తున్న కార్మికులకు సత్కరించిన మహిళా సంఘం

**గుంతకల్లు రైల్వే, మే 08 ప్రభాతవార్త:** దక్షిణ మధ్యరైల్వే గుంతకల్లు రైల్వే డివిజన్‌లో గత రెండు దశాబ్దాలుగా వృత్తిపట్ల నిబద్ధత, చిత్తశుద్ధిలతో డివిజన్ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న మీ సేవలు స్పూర్తిదాయకం అని రైల్వే మహిళా సంక్షేమ సంఘం గుంతకల్లు డివిజనల్ అధ్యక్షురాలు అంజనీ సింగ్ పేర్కొన్నారు. నూట ముప్పై మూడవ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని, గుంతకల్లు రైల్వే డివిజనల్ మహిళా సంక్షేమ సంఘం, డివిజన్‌లో గత ఇరవై ఏళ్లకు పైగా సర్వీసు పూర్తి చేశారన్నారు.

## కదిరి ఆర్‌ఓ, డిఎస్‌పిలపై ఇసికి ఫిర్యాదు - మీడియా సమావేశంలో వజ్ర

**కదిరి, మే 8 ప్రభాతవార్త** కదిరి డివిజన్ రిటర్నింగ్ అధికారి, డిఎస్పీలపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధశారం ఆయన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 7న స్థానిక బాలికల పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్‌లో తాను జనరల్ ఏజెంట్‌గా ఉన్నానన్నారు. అయితే పోలింగ్ పరిస్థితులను పరిశీలించడానికి వెళ్లినప్పుడు అక్కడే ఉన్న ఆర్‌ఓ జనరల్ ఏజెంట్‌కు లోపలికి వ ఎళ్లడానికి వీలు లేదంటూ అడ్డుకున్నారు. పోలింగ్ బూతు వద్ద టిడిపి ఏజెంట్లు ఉన్నప్పటికీ తనను అడ్డుకోవడంతోపాటు బుధవారం జరుగు పోలింగ్‌లోకి రావడానికి కూడా వీలు లేదంటూ ఆర్‌ఓ హెచ్చరికలు జారీ చేసినట్లు తె లిపారు. ఇదే సందర్భ:లో డిఎస్పీ శ్రీలత, వారి సిబ్బంది మూకుమ్మడిగా చుట్టుముట్టి భయా దోళనకు గురి చేశారన్నారు. తాను ఓ ఉన్నతమైన పనిలో ఉన్నానని, జనరల్ ఏజెంట్‌గా ఉన్నందునే పోలింగ్ బూత్‌లో పరిస్థితులను పరిశీలించాలన్నారు.

# తిరుమల సమాచారం

## నారాయణగిరి ఉద్యానవనంలో 17నుండి పద్మావతి పరిణయోత్సవాలు



**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించిన తొలిరోజుల్లో నారాయణవనంలోని ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన శుభసందర్భంలో నేటికీ వైశాఖమాసంలో పద్మావతి పరిణయోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. మూడురోజులపాటు జరిగే ఈ పరిణయోత్సవాల్లో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి రోజుకో వాహనంపై వేంచేపుచేసి నారాయణగిరి ఉద్యానవనాల్లోని పెళ్ళివేదికకు చేరుకుంటారు. ఇక్కడ మంగళవాయిద్యాల నడుమ, ఛత్రచామరలతో కల్యాణవేదికలో అమ్మవార్లు, స్వామివారిని కొలువుదీర్చి కల్యాణఘట్టాన్ని శాస్త్రోక్తంగా జరిపిస్తారు. తొలిరోజు మే 17వతేదీ శుక్రవారం సాయంత్రం ఆలయంనుండి ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి గజవాహనంపై కల్యాణవేదికకు చేరుకుంటారు. అక్కడ ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల, పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణమండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చుతారు. ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపిస్తారు. కొలువు, ఎదురుకోలు, పూలబంతులాట ,నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపిస్తారు. తొలిరోజు వేడుక ముగిసిన తరువాత స్వామిఅమ్మవార్లు తిరిగి మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుంటారు. 18వతేదీ శనివారం సాయంత్రం యధావిధిగా స్వామివారు, అమ్మవార్లు అశ్వవాహనంపై, పల్లకీపై నారాయణగిరి ఉద్యానవనం చేరుకుంటారు. అక్కడ శాస్త్రోక్తంగా కల్యాణఘట్టాన్ని నిర్వహిస్తారు. యధాతథంగా రెండవరోజు పూలబంతులాట ముగిసిన తరువాత ఆలయానికి వేంచేపుచేస్తారు. చివరగా 19వతేదీ ఆదివారం సాయంత్రం మలయప్పస్వామి తనకెంతో ఇష్టమైన గరుడవాహనాన్ని అధిరోహించి, అమ్మవార్లు పల్లకీపై నారాయణగిరి ఉద్యానవనాలకు చేరుకుంటారు. అక్కడ శాస్త్రోక్తంగా వివాహఘట్టాన్ని జరిపించి నివేదనలు సమర్పిస్తారు. ఈ మూడురోజుల కల్యాణఘట్టానికి నారాయణగిరి ఉద్యానవనంలోని వేదికను పూర్తిగా అలంకరిస్తారు.

## 22న నృసింహజయంతి వేడుకలు



**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసం స్వాతినక్షత్రంలో తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 22వతేదీ బుధవారం నృసింహస్వామి జయంతి వేడుకలు జరగనున్నాయి. ఆలయంలోపల యోగ నరసింహస్వామి మూలమూర్తికి ప్రత్యేక అభిషేకం చేస్తారు. తిరుమల వసంతమండపంలో మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు నరసింహస్వామి పూజ నిర్వహిస్తారు. ఎస్వీబిసి ప్రత్యక్షప్రసారం చేస్తుంది. తిరుమల శ్రీవారి ఆలయ మొదటి ప్రాకారంలో గర్భాలయానికి ఈశాన్యంవైపు మండపంలో పడరమగా యోగనరసింహస్వామి ఉప ఆలయం ఉంది. యోగనరసింహస్వామి విగ్రహాన్ని శాస్త్రప్రకారం రూపొందించారు. ఇక్కడ స్వామివారు యోగముద్రలో ఉంటారు.

## రేపటి నుండి భగవద్ రామానుజ అవతార మహోత్సవాలు



**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి దివ్యప్రబంధప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈనెల 10వతేదీ నుండి 12వరకు అన్నమాచార్యకళామందిరంలో రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా మూడు రోజులు పాటు సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8.30గంటల వరకు భగవద్ రామానుజాచార్యులపై సాహితీసదస్సు, సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. 10వతేదీ సాయంత్రం 5.30గంటలకు టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి మంగళశాసనాలతో రామానూజాచార్యుల అవతార మహోత్సవాలు ఆరంభమవుతాయి.

## టిటిడి సహకారంతో తమిళనాడు భక్తులకు సులభదర్శనం

### - తమిళనాడు మంత్రి రామచంద్రన్



**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై తమిళనాడు వాసులు ఎంతో భక్తివిశ్వాసాలు కలిగి ఉంటారని, పలు రకాలుగా దర్శన టిక్కెట్లతో తిరుమలకు వస్తున్న తమిళభక్తులకు మరింత సులభంగా స్వామివారి దర్శనం చేయించేందుకు టిటిడి అధికారుల సహకారం కోరామన్నారు. తమిళనాడు పర్యాటకశాఖామంత్రి రామచంద్రన్ కుటుంబంతో కలసి బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## టర్కీలో జరిగే టోర్నమెంట్‌లో పాల్గొంటున్నా

### - టేబుల్‌టెన్నీస్ క్రీడాకారిణి జైస్వాల్



**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** టర్కీదేశంలో త్వరలో జరగబోయే టోర్నమెంట్‌లో తాను పాల్గొననున్నానని టేబుల్ టెన్నీస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నానన్నారు. కుటుంబసభ్యులతో కలసి బుధవారం ఉదయం తిరుమలకు వచ్చిన టేబుల్ టెన్నీస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు ఆమెకు స్వాగతం పలికి వెంకన్న దర్శనం చేయించారు. శ్రీవారి ఆశీస్సులతోబాటు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం, 9 మే, 2024


## అమరావతి రాజధానికి కూటమి కట్టుబడి ఉంది

### విశాఖ ఎంపి అభ్యర్థి శ్రీభరత్



విశాఖపట్నం,మే 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ పాలన పారద్రోలడానికి మూడుపార్టీలు కలసి కూటమిగా ఏర్పడ్డాయని రాష్ట్ర రాజధాని అమరావతేనని, దానికే కట్టుబడి ఉన్నామని విశాఖ లోక్‌సభ టీడీపీ అభ్యర్థి శ్రీభరత్ తెలిపారు. ఆయన ఒక టీవీ కార్య క్రమంలో మాటలు వక్రీకరించారని పేర్కొన్నారు. తాను మాట్లాడిన మాటలు ప్రపంచంలో అన్ని దేశాలకు - మిగతా 11లో

## కొండకర్ల ఆవను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

ఎలమంచిలి నియోజకవర్గంలో కూటమి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ ప్రచారం


10లో

## అప్పన్న చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష


11లో

## స్టీల్‌ప్లాంట్‌పై జగన్‌వి డ్రామాలు

గాజువాక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు


12లో

## ఆర్వోలు అప్రమత్తంగా ఉండాలి

అధికారుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మల్లికార్జున



11లో

## వైసిపి గెలుపే మన లక్ష్యం

పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్


11లో

## మజ్జివలసలో గంటా విస్తృత ప్రచారం

సినీ నటి నమిత, టిడిపి నేతలు హాజరు


12లో

## రంపచోడవరంలో గీత ప్రచారం

రాష్ట్రంలో లిక్కర్ , భూ మాఫియా రాజ్యమేలుతుందని విమర్శ


10లో

## మైనార్టీల రిజర్వేషన్ రద్దు చేస్తామనడం దారుణం

ఇమాములు, మౌలానాల ఆత్మీయ సమావేశంలో బొత్స ఝాన్సీ


11లో



కూటమి లోక్‌సభ అభ్యర్థి కార్యాలయంలో మత్స్యకారుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. దీనికి శ్రీభరత్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మత్స్యకారులను తప్పక ఆదుకుంటామని హామీ ఇచ్చారు. విశాఖపట్నం, ప్రభాతవార్త


## మీతో ఉన్నవ్యక్తిని ఆశీర్వదించండి

పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నపురెడ్డి అదీప్ రాజు


11లో

## స్వార్వత్రిక ఎన్నికల్లో కూటమిదే విజయం

సుందరపు విజయ్ సమక్షంలో 50 మంది వైసిపి నుంచి జనసేనలో చేరిక


10లో

## అయ్యన్న సమక్షంలో 50 కుటుంబాలు టిడిపిలోకి..


12లో

## యువత వైసిపిలో చేరడం శుభపరిణామం

- ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు


11లో

## ముస్లింల ఆత్మీయ సమావేశంలో కెకెరాజు, ఝాన్సీ


11లో

## ఆనంద్‌ని గెలిపిస్తే ఐదేళ్లు మీతోనే ఉంటారు

ఎన్నికల ప్రచారంలో ఆడారి సోదరి పిల్లా రమాకుమారి


11లో

## బాబును విమర్శించే స్థాయి బూడికి లేదు

- వైసిపి దిగజారుడు రాజకీయాలు చేస్తోంది
- త్వరలో రాష్ట్ర ప్రజలు వారికి బుద్ధి చెబుతారు
- కూటమిపై అసత్య ఆరోపణలు చేయడం తగదు
- అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సిఎం రమేష్


11లో

## వంశీకృష్ణకు మైనార్టీల మద్దతు


8లో

## భీమిలిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

లోకల్ మేనిఫెస్టోను విడుదల చేసిన మాజీమంత్రి గంటా


12లో

## ముత్తంశెట్టి అసెంబ్లీకి వెళ్లడం తథ్యం

నియోజకవర్గ ఓటర్లు .. 45వ రోజూ ఎన్నికల ప్రచారం


12లో

# తూర్పులో హోరెత్తిన వెలగపూడి ప్రచారం

### కంచర్ల ఆధ్వర్యంలో నిర్వహణ - కూటమితోనే పేదలకు పూర్తిస్థాయిలో సంక్షేమం

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు ఉపకార్ చారిటబుల్ ట్రస్టు అధినేత సినీ నిర్మాత కంచర్ల అచ్చుతరావు ఆధ్వర్యంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్ధి వెలగపూడి రామకృష్ణ బాబుకు సంబందించి ఎన్నిక ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. నగరంలో ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్ది వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి అచ్చుత రావు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అచ్చుతరావు అభిమానులు, స్దానిక ప్రజలు వెలగపూడికి అడదుగుడుగునా బ్రహ్మరధ పట్టారు. ఈసందర్భంగా రామకృష్ణ బాబు మాట్లా డుతూ అభివృద్ధి చేసేందుకు ప్రజలంతా మరోసారి తనకు అవకాశం కల్పించలని కోరారు. అనంతరం కంచర్ల అచ్చుతరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం హయంలో పేదలకు ఎటువంటి మేలు జరగలేద న్నారు. అమ్మఒడి, పేరుతో పేదలను విద్యార్థుల తల్లిదండ్రులను సీఎం మోసం చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతినెల 1500తో పాటు ఇంటిలో ఎంతమంఇ విద్యార్థులున్నా వారికి ఏడాదికి రూ. 15వేలు అందిస్తామన్నారు ఆర్టీసీ బస్సు సౌకర్యంతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారన్నారు. ఈఎన్నికల ప్రచారంలోమాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఎస్సి కార్పొరేషన్ కార్యదర్శి పారిపల్లి రామారావు ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఇంచార్జి సుదీర్, నెహ్రూ నగర్ అధ్యక్షుడు పొట్టి అప్పారావు, ఎర్ని దుర్గ నగర ప్రెసిడెంట్ లీల సుందర్ నగర్ ప్రెసిడెంట్ సన్యాసిరావు, చారిటబుల్ ట్రస్టు సభ్యులు శివాలయం కమిటీ మెంబర్ బాషా,టీడీపీ నేతలు సత్యం, యువనేత చిన్న 13వ వార్డు రాజు, ఉమ్మడి పార్టీ నేతలు పాల్గొన్నారు.

# మునగపాక మండలం పాటిపల్లి పంచాయితీ మంగళవారిపేటలో జనసేనకు షాక్

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



ఎలమంచిలి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా యువి రమణ మూర్తి రాజు (కన్నబాబు) మాజీ డిసిపిబి చైర్మన్ యు సుకుమార్వర్మ (తేజ) సమక్షంలో రాష్ట్ర బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నాయకులు కాంద్రే గుల చందు సర్పంచ్ ఆడారి త్రిమూ ర్తులు సరిస శ్రీను ఆధ్వర్యంలో మున గపాక మండలం పాటిపల్లి పంచాయితీ మంగళ వారి పేట గ్రామం నుంచి వై నవీన్ ఏ పవన్, జె జగదీష్, వై కార్తీక్, ఏ కిరణ్, వంశీ, వైఎస్ జగన్, కె జగదీ ష్, నరసింహామూర్తి ఏ హరీష్ చిన్న తరతదిరులు జనసేనను వీడి వైసీపీలో చేరారు. వీరికి కన్నబాబు పార్టీ కండువాలు వేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు యువత మాట్లాడుతూ తమలో కొంతమంది మొట్టమొ దటి ఓటును ఫ్యాను గుర్తుపై వేసి కన్నబాబుకి జగన్మోహన్రెడ్డికి తమ మద్దతు తెలియజేస్తామని కాంద్రేగుల చందు, సరిస శ్రీను సారథ్యంలో పార్టీకి పనిచేస్తామని తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయిస్తామని వారు అన్నారు.మునగపాక మండలం ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# కె కె రాజుకి మద్దతుగా మహిళల ఆత్మీయ సమావేశం

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి అక్కయ్యపా లెం సెలబ్రేషన్స్ హోటల్స్ వైసీపీ నాయకురాలు మల్లే శ్వరి ఆధ్వర్యంలో మహిళా ఆత్మీయ సమావేశం నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు హాజరయ్యారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత కనిపిస్తున్నారని కావున ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీ పార్టీనిగెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కె సుశీల తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల గాజువాకకు పరిష్కారం మన చేతుల్లోనే ఉంది

### ఉక్కు పరిరక్షణ ఆర్ కార్డుల దారులకు ఉద్యోగాలు సాదించాలి - రీహెబిటేషన్ 14గ్రామాల వడ్లపూడి పలిల్లలకు మంచి జరుగుతుంది - హీరో బాలకృష్ణ కుమార్తె ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండా నిలిచిపోయిన సమస్యలతో గాజువాక ప్రజలు ఎదురుచూస్తున్న పరిష్కారంమన చేతలల్లోనే ఉంది అని హీరో బాలకృష్ణ కుమార్తె ఎంపీ అభ్యర్థి ఎం శ్రీభరత్ సతీమణి తేజస్విని అన్నారు. కేంద్రంలో బలమైన స్వరం వినిపించి పార్లమెంటులో దీటైన గళంతో ఇక్కడి ప్రతి సమస్యని ప్రస్తావించి పరిష్కారాలను రాబట్టే సమర్థత ఉన్న యువనేత భరత్ అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ, ఇక్కడి ఆర్ కార్డుల దారులకు ఉద్యోగాలు సాధించాలని ఆమె గుర్తు చేశారు. ఇక్కడి 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ నేతృత్వంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమం విస్తృతంగా జరిగింది. ఆర్య వైశ్య వీధి పద్మశాలి వీధి గవర వీధులలో సాగింది ఇక్కడి యువజ డి సమస్య ఆర్ నెంబర్లుకు ఉండి ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్న యువత ఇక్కట్లు ఇక్కడివారు తేజస్విని దృష్టికి తీసుకువచ్చారు. సుమారు 25వేల మంది ఓటర్లు వున్న వార్డులో ప్రధాన సామాజిక వర్గాలైన గవరలు కాలింగులు పడుతున్న ఇబ్బందులు తేజస్విని ముందు ఉంచారు ఇక్కడి 23కులాలు 18కులాలు కళాశీలలో ఉన్నారని తెలిపారు. రీహెబిటేషన్ 14గ్రామాలు వడ్లపూడి పిల్లలకు మంచి జరగాలని ఆశించిన తేజస్విని ఎంపిగా శ్రీభరత్ ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావులను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గ్రామ అధ్యక్షుడు సూరి శెట్టి పెంటారావు వార్డు అధ్యక్షుడు రాజర్ రాజు ప్రధాన కార్యదర్శి బొద్దేటి సత్తి బాబు,ప్రగడ దానయ్య,కల్లెపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జోన్ 3 నేడు త్రాగునీటి సరఫరాకు అంతరాయం

### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



విశాఖ నగరపాలక సంస్థ జోన్ 3 పరిధిలో గల మంచినీటి సరఫరా చేయుప్రధాన పైపులైన్ మరమ్మతులకు గురైనందున 9వ తేదీన 3లోగల పలు వార్డులకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆయా వార్డు ప్రజలు సహకరించవలసిందిగా జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ బుధవారం పత్రిక ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విశాఖ నగర పాలక సంస్థ జోన్ 3 పరిధిలోగల శ్రీనగర్ వెజిటేబుల్ మార్కెట్ వద్ద టిఎస్ఆర్ నుంచి బ్లాక్ 6, 7 రిజర్వాయర్ కు మంచి నీటి సరఫరా చేయు 600ఎంఎం డి ఐ జిఆర్ పి పంపింగ్ ప్రధాన పైపులైను మరమ్మతులకు గురైనందున 8వ తేదీ బుధవారం మరమ్మత్తులు జరుగుచున్నం దున జోన్ 3లో ఈనెల 9వ తేదీన బుధవారం మరమ్మత్తులను పూర్తి చేయుటకు జీవిఎంసీ మంచినీటి సరఫరా విభాగం యుద్ధ ప్రాతిపదికన చర్యలను చేపట్టిందని కమిషనర్ తెలిపారు.

**9న మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగు ప్రాంతాలు:**

వార్డు నెంబర్ 16పి కేఆర్ఎం కాలనీ శివాలయం వార్డు నెంబర్ 22పి న్యూ రిసెప్షనపాలెం పిఠాపురం కాలనీ పిఠాపురం ఉడా క్వార్టర్స్ పితలవానిపాలెం శివాజీపాలెం వార్డు నెం 23పి మద్దిలపాలెం ఆటో మొబైల్ రోడ్డు కృష్ణ కాలేజీరోడ్డు మద్దిలపాలెం ఆర్టీసి డిపో రోడ్డు గాయత్రి స్కూల్ రోడ్డు పెద్ద నువ్వు ఏరియా వార్డు నెంబర్ 24పి వేణుగ్నగర్ ఏరియా మొదలగునవి కావున ప్రజల త్రాగునీటికి అసౌకర్యము కలుగకుండా ప్రత్యామ్నాయంగా జీవిఎంసీ నీటి సరఫరా విభాగం టాంకర్ల ద్వారా మంచి నీటిని సంబంధిత ప్రాంతాలకు సరఫరా చేయునని పైన తెలిపిన ప్రాంతాలలో నీటి సరఫరాలో కలుగు అసౌకర్యానికి సహకరించవలసినదిగా కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మద్యం మత్తులో పురుగుల మందు త్రాగిన వ్యక్తి మృతి

రాజవొమ్మంగి, మే 8, ప్రభాతవార్త



మద్యం మత్తులో మంచినీళ్లు అనుకొని పురుగుల మందు త్రాగిన వ్యక్తి మృతి చెందటం జరిగింది. రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ఎస్ఐ గి.రఘునాథరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జెడ్డంగి గ్రామ దళితవాడకు చెందిన వేమిరి రాజేష్ (31)సం.లు ఏడో తేదీ మంగళవారం రాత్రి సమయంలో మద్యం మత్తులో నిద్రపోయేముందు దాహం వేయడంతో ప్రక్కనే ఉన్న గడ్డి మందు త్రాగి వెంటనే గ్రహించిన తన అన్న సహాయంతో జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడం జరిగింది.అక్కడ ప్రాథమిక చికిత్స చేసి ఏలేశ్వరం తరలించారు. అక్కడ నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. అక్కడ వైద్యసేవలు పొందుతూ బుధవారం తెల్లవారుజామున రాజేష్ మరణించినట్లు ఎస్ఐ వివరించారు. సెక్షన్ 174 క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నామన్నారు.

# 24వ వార్డులో సమీక్ష సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరైన కె కె రాజు

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



24వ వార్డు పరిధి నక్కవానిపాలెం సి అపార్ట్మెంట్ స్థానిక 24వ వార్డు కార్పొరేటర్ సాడిపద్మారెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిధుగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ది కె కె రాజు పాల్గొన్నారు., ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డితో విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలోని 435కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టడం జరిగిందని అంతేకాకుండా ఈ ప్రాంతంలో సుమారు 1500కోట్ల రూపాయల పెట్టుబ డితో ఇనార్బిట్ మాల్ ఐటీ టవర్స్, కన్వెన్షన్ సెంటర్ తీసుకురావడం జరిగిందని అన్నారు. తద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి 15000నుంచి 18000వేల వరకు ఉపాధి అవకాశాలు మెరుగుపడు తున్నాయని అన్నారు. కావున అభివృద్ధి కొనసాగాలి అంటే ఈ ఎన్నికల్లో వైసీపీ పార్టీని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కర్రి మురళీకృష్ణ రెడ్డి, ఆశీక్రెడ్డి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వంశీకృష్ణ శ్రీనివాస్కు మద్దతు తెలిపిన ముస్లింలు

### కూటమి విజయానికి తమవంతు తోడ్పాడతామని హామీ

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్కు మద్దతు ప్రకటించిన ముస్లింలు అనంతరం వారు మాట్లాడుతూ కూటమి విజయానికి కృషి చేస్తామని వెల్లడించారు. 42వ వార్డు నాయకుడు అబ్దుల్ షఫీ మాట్లాడుతూ వాసుపల్లికి రెండుసార్లు అవకాశం ఇచ్చాము, ఉపయోగంలేదు ఈసారి వంశీకృష్ణ కు మద్దతు ఇస్తున్నాము అని అన్నారు. అబ్దుల్ సలామ్ మాట్లాడుతూ పదేళ్ళు అవకాశం ఇచ్చాము అని తాము లీజుకు తీసుకున్న షాపులను వాసుపల్లి గణేష్ కుమార్ కూల్చివేశారు అని అన్నారు. మా కుటుంబాలు రోడ్డునపడ్డామని అన్నారు. మత్స్యకారుల బోట్లు కాలిపోయినప్పుడు వాసుపల్లి ఎక్కడ వున్నారని అని అన్నారు. ఈకార్యక్రమంలో అబ్దుల్ సలీం ఎండి హీరా అబ్దుల్ గఫార్ ముజీబి ఖాన్, ఎస్ కే హబీబ్ ఫహీం భాయ్ అబ్దుల్ రహీం మౌలానా బాయ్ సయ్యద్ సలీం అబ్దుల్ సమాద్, అన్ను సయ్యద్ ముస్తఫా ఎండి యాసీన్, ఎండి గౌస్ ఎండి వలి, రెహమాన్ ముంతాజ్ భాయ్ తదితర ముస్లిం నాయకులు బదులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి సీనియర్ వైసీపీ నేత డి ఎన్ రెడ్డి

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



వైఎస్ కుటుంబానికి విధేయుడుగా ఉంటూ విశాఖపట్నం పోర్టు కార్మిక సంఘానికి నాయకత్వం వహిస్తున్న బిఎస్ఆర్ గ్రూప్ కంపెనీల అధినేత డిఎన్రెడ్డిగా విశేష గ్రూపు కంపెనీల అధినేత డి ఎన్రెడ్డిగా విశేష ప్రాచుర్యం గల ద్వాంకానాధ్ రెడ్డి నగర తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు గండి బాబ్జీ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అఖిల భారత సైరా రెడ్డి సంక్షేమ వ్యవహరిస్తున్న డిఎన్రెడ్డి వైఎస్ జగన్మోహన్రెడ్డి విదేయుడిగా పోర్టు పూల్ వర్కర్ల సమస్యలపై పోర్టు యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి కేంద్రమంత్రి ద్వారా ప్రభావితం చేసి వారికి న్యాయం చేశారు. ఫలితంగా సుమారు 1500కుటుంబాలు లభాపడ్డాయి డిఎన్రెడ్డి అంటే మంచి పేరుంది. వారికి నాయకుడిగా వారి సమస్యలను నేరుగా ముఖ్యమంత్రితో చర్చింగల సమర్ధుడుగా డిఎన్రెడ్డి పేరుతెచ్చుకున్నారు. ఈమధ్య కాలంలో ప్రభుత్వం అనుసరిస్తున్న కొన్ని విధానాలవల్ల తనంత తానుగా ఆ పార్టీకి దూరమయ్యారు అయితే ఆయన అభిమానులు సన్నిహితులు అయిన రాజకీయాలకు దైరంగా ఉండడం ఇష్టపడక టీడీపీ పెద్దలతో సంప్రదింపులు జరిపారు. ఈసందర్భంగా డిఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు విశ్వసనీయమైన సేవ చేయగలగితేనే రాజకీయాలలో ఉండాలని టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టో తనకు నచ్చిందని ఆ పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చాక మ్యానిఫెస్టో లోని వాగ్దానాలన్నిన ప్రజలకు అందించేందుకు తాను కృషి చేస్తానని ఇతర రకాల అర్హులకు పెన్షన్లు లభించేందుకు ప్రభుత్వానికి వారికి మధ్య వారధిగా పనిచేస్తానని, కార్మిక లోకానికి అన్నిరకాల ప్రయోజనాలు సిద్దంచేలా ప్రభుత్వం తో చర్చించి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. లంచగొడితనానికి దౌర్జన్యాలకు అక్రమాలకు చోటులేని చంద్రబాబు పాలన ప్రజలకు సంతోషం కలిగించేలా చూపిస్తానని తెలియజేశారు.

# సిక్కు కుటుంబాల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కెకెరాజు

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి సీతమ్మధార పి అండ్ టి కాలనీలో సిక్కు వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఆనందసింగ్ ఆధ్వర్యంలో సిక్కు కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకెరాజు పాల్గొని వారితో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస పార్టీతోనే అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్లబాబురావు ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి, వైసిపి నగర అధ్యక్షుడు కోలాగురువులు, మాజీ ఎమ్మెల్సీ పిన్నింటి వరలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు లక్ష్మీపార్వతి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం మండలంలో టిడిపిలో చేరికలు

### హాజరైన ఆయుర్వేద వైద్యులు జమాల్ఖాన్

కూనవరం, మే 8, ప్రభాతవార్త :



అల్లూరిజిల్లా కూనవరం మండలంలో అయ్యవారిగూడెం, రేగుల పాడు గ్రామాల్లో పలు గిరిజన కుటు ంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరా రు. ఈ మేరకు వారికి పార్టీ కండు వాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ఏజన్సీలో విశేష సేవలందిస్తున్న ఆయుర్వేద వైద్యు లు జమాల్ఖాన్ హాజరయ్యారు. ఆయన సమక్షంలోనే వీరిని పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు ఆపద్భాకాలంలో ఉన్నప్పుడు ఆదుకోవాల న్నారు. ప్రకృతి విపత్కర పరిస్థితుల్లో ఆదుకుంటేనే గుర్తుంటామన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలకు అన్ని విధాలా మేలు జరుగుతుందన్నారు. అలాగే తన ట్రస్టు ద్వారా ప్రజలకు సేవలందిస్తానన్నారు. కూటమి అభ్యర్థులైన రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి శీరీషా దేవిని, పాడేరు ఎంపి అభ్యర్థిని కొత్తపల్లి గీతను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు యడవల్లి భాస్కర్, టిడిపి మండల కన్వీనర్ పరపాటి ప్రకాష్, మాజీ ఎంపిపి పొడియం అప్పారావు, సుఫి పారి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కడుపుబ్బ నవ్వించిన హ్యూమర్ క్లబ్ల లఘునాటికలు

జగదాంబ, మే 38, ప్రభాతవార్త



ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ (విశాఖ, హైదరాబాద్), హైదరాబాద్ హ్యూమర్క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో వినోదాల విందుకు విచ్చేసిన ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది. ఈ కార్యక్రమంలో భాగంగా కామెడీ స్కిట్స్, యాక్సిడెంట్ రక్షించింది. డాక్టర్ పేషెంట్, విడాకులు, మ్యారే జ్ బ్యూరో, పార్టీ, ఇంటర్వ్యూ తదితర లఘునాటికలు ప్రదర్శించారు. జెఎల్ నరసింహం స్కిట్ ముష్టివా డు కామేశ్వరరావు, హాస్యప్రసంగం అలరించాయి. నటించిన నటులు ఎం.వి.సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్, జెఎల్ నరసింహం, కెఎల్ కామేశ్వరరావు, డేవిడ్రాజు, కుమారి, రావిగోపి, భానుప్రకాష్, శివ జ్యోతి, ఇమంది ఈశ్వరరావు, నాయుడు, దుర్గాప్రసాద్, లక్ష్మి, శారదా, భాస్కరాచారి తదితరులు పాల్గొ ని వారిపాత్రల్లో జీవించారు. అనంతరం కళాకారులకు అతిధులు నందూరి రామకృష్ణ, తిలక్పట్నాయక్, మాల్యాద్రి,నాగరాజారావు, పూర్ణచంద్రరావు చేతుల మీదుగా శాలువతో సత్కరించారు. ఇటీవల నందిఅ వార్డు గ్రహీత,హాస్యనటుడు డేవిడ్రాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం యావత్తు ఎం.వి. సుబ్రహ్మణ్యం నిర్వహించారు.

# కూటమిని గెలిపించుకుందాం

### ఎంపీ అభ్యర్థి ఎం శ్రీభరత్ కజిన్ వెంకటరాయుడు

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



ఈ ఎన్నికల్లో కూటమిని గెలిపించుకుని అభివృద్ధి సంక్షేమంలను అందిపుచ్చుకుందామని విశాఖ కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ కజిన్ వెంకటరాయుడు పిలుపునిచ్చారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 47వ వార్డు అధ్యక్షులు చెంగల శ్రీనుబాబు సహితంగా బుధవారం ఉదయం ఇంటింటి ప్రచారం చేపట్టారు దారి పోడువునా మహిళలు హారతులు పట్టారు. పూలవర్షం కురిపించారు. జైభరత్ జై విష్ణుకుమార్ రాజు అంటూ నినదించారు. తెలుగు దేశం జనసేన బిజెపీ నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రెట్టించిన ఉత్సాహంతో సాగిన ప్రచార యాత్రలో చంద్రబాబు నాయుడు రూపొందించిన సూపర్ 6పధకాలు ప్రతి ఒక్కరూ జీవితంలో వెలుగులు నింపుతుందని చెప్పారు.

# ఆనంద్ని గెలిపిస్తే ఐదేళ్ళు మీతోనే ఉంటారు

### ఆడారి సోదరి రమాకుమారి



విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

మీ పిల్లలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కావాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని యలమంచిలి మున్సిపల్ చైర్మన్ విశాఖ డైరీ డైరెక్టర్ పిల్లా రమాకుమారి అన్నారు. జీవీఎంసీ 62వ వార్డు కార్పొరేటర్ పల్లా లక్ష్మణరావు ఆధ్వర్య ంలో దుర్గా నగర్లో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రమాకుమా రికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఒక్కసారి ఆనంద్ కుమార్ను ఎమ్మెల్యేగా గెలిపించి అవకాశం కల్పిస్తే ఐదు సంవత్సరాలు పాటు మీకు సేవలు అందిస్తారని తెలిపారు. వైసీపీ నాయకులు గాని కార్యకర్తలు గాని ప్రజలకు పార్టీలకతీతంగా ఆనంద్సేవలు అందిస్తారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్ది బొత్స ఝాన్సీకి తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో 62వ వార్డు అధ్యక్షులు బిశెట్టి గణేష్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ మననమ్మకం..గెలిపించేందుకు సిద్ధం..!

### చింతలపూడి,అంతాడ,రాజేంద్రపాలెంలో వైసిపినేతల ముమ్మరప్రచారం

కొయ్యూరు, మే8, ప్రభాతవార్త



జగన్ మనందరి నమ్మకమని, అందుకే అతనిని గెలిపించేందుకు అంతా సిద్ధమని పలువురు వైసిపినే తలు అన్నారు. బుధవారం మండలంలోని చింతలపూడి పంచాయితీలో ఎంపిపి బడుగుర మేష్, వైస్ఎంపిపిలు అప్పన వెంకటర మణ, అంబటి నూకా లమ్మ, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, జెసిఎస్కన్వీనర్ బండిసుధాకర్, సీనియర్వైసిపినేత గాడి సత్యనారాయణ, సర్పంచ్ సెగ్గిరమా దేవి, దూపంశ్రీను, మేడాకృష్ణ తదితరుల ఆధ్వర్యంలోనూ, అలాగే అంతాడ పంచాయితీలో సర్పంచ్ సుర్లచంద్ర రావు, పి.కన్నబాబు, వీరరాజు, ఎర్రిబాబు, బుజ్జిబాబు, వార్డుమెంబర్లు లక్ష్మణరావు, దారమ్మ, కన్వీనర్లు సెగ్గిబాలరాజు, కూడాధర్మరాజు నేతృత్వంలోనూ, అలాగే రాజేంద్రపాలెంలో నర్సిక్రిష్ణ, గోకిరిచిన్నా రావు, కాకరబాల రాజు, దిబ్బారాజుబాబు, దిబ్బాకుమారి తదితరుల ఆధ్వర్యంలోనూ, మరియు రామ రాజుపాలెం, గానుగుల గ్రామాల్లో జెడ్పీటిసి వారా నూకరాజు, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి గోవర్ధన్గిరి, నేతలు నీలాపు సూరిబాబు, రీమెలగంగాధర్ తదితరుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అర్హులందరికీ సంక్షేమాన్ని అందిస్తున్న జగన్ మరలా సిఎం కావాలంటే వైసిపిపాడేరు అసెంబ్లీఅభ్యర్ధి మత్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని, అలాగే అరకుపార్లమెంటు వైసిపిఅభ్యర్ధిని గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. సంక్షేమపథకాలన్నీ యధావిధిగా అమలుకావాలంటే మరలా రాష్ట్రంలో సిఎంగా జగన్ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వేర్వేరుగా సాగిన ఈ కార్యక్రమాల్లో పలువురు వైసిపిశ్రేణులు పాల్గొన్నారు.

# నిజమైన కార్యకర్తలపేరుతో నేతలవ్యాపారం!

### టిడిపికి బిసిసెల్ రాష్ట్రకార్యదర్శి ఖాన్ రాజీనామా?

కొయ్యూరు, మే8, ప్రభాతవార్త



ఎన్నికలు వచ్చాయంటేచాలు టిడిపిలోని నిజమైనకార్యకర్తల పేరు చెప్పి కొంతమంది నేతలు రాజకీయ వ్యాపారం చేసుకుంటూ ఆర్థికంగా లబ్ధిపొందుతున్నారని, పార్టీవిజయానికి కష్టపడే నిజమైన కార్యకర్తలు మాత్రం ప్రతిసారీ మోసపోతూనే ఉన్నారని టిడిపిమాజీ మండలాధ్యక్షుడు, బిసిసెల్ రాష్ట్రకార్యదర్శి ఎస్కెబిఖాన్ ఆవేదన వ్యక్తంచేసారు. బుధవారం స్థానిక విలేకరులకు లిఖితపూర్వకంగా ఇలా తెలియజేసారు. ఇటువంటి నేతలకా రణంగా టిడిపిలో కొనసాగలేకపోతున్నానని, రేపోమాపో టిడిపికి రాజీనా మా చేయనున్నట్టు ఖాన్ వివరించారు. పార్టీద్వారా పోటీచేసే అభ్యర్థులు కూడా ఇటువంటి నేతలనే నమ్ముతున్నారని ఆవేదన వ్యక్తంచే సారు. గతంలో నియోజకవర్గ, మండల టిడిపిలో ఆరోగ్యకర వాతావరణం ఉండే దని, అంతా ఒక కుటుంబంలా ఉండేవారని, ప్రస్తుతం అటువంటి పరిస్తితి లేదన్నారు. ఇప్పుడు కొంతమంది నేతలు తమ ఆర్థికప్రయోజనాలే ధ్యేయంగా పార్టీకి నష్టంచేకూర్చుతూ, పరోక్షకంగా ఎదుటపార్టీకి లాభం చేకూర్చుతున్నారన్నారు. తాను రాజీనామా చేసేముందు అటువంటినేతల భాగోతాన్ని మరింత బయటపెడతానని ఖాన్ హెచ్చరించారు.

# పశ్చిమ నియోజకవర్గంలో గణబాబుతోనే అభివృద్ధి సాధ్యం

### ఆరోపణలు కాదు నిరూపణ చేయండి - స్థానికునికే పట్టం కట్టండి - తేదేపా వార్డు అధ్యక్షుల డిమాండ్

గోపాలపట్నం, మే 8, ప్రభాతవార్తః



విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన శాసనసభ్యుడు పి.గణబాబు పై బురద జల్లే కార్యక్రమానికి దిగుతు దిగజారుడు రాజకీయాలకు పాల్పడు తున్న వారు నిరూపణ చేయాలని పలువురు తెలుగుదేశం పార్టి వార్డు అధ్యక్షులు బుధవారం డిమాండ్ చేసారు. దశాబ్దాల కాలంగా అపరి ష్కృతంగా వున్న ఎన్నో పధకాలను పరిష్కరించిన ఘనత గణబా బుకే దక్కుతుందని, ఆయన ఆమోదయోగ్యమైన పరిపాలనను చూసి ఓర్వలేక ఆధారాలు లేని ఆరోపణలకు దిగుతున్నారని విమర్శించారు. 89 వార్డు అధ్యక్షుడు బొద్దేటి విజయ్, 90 వార్డు అధ్యక్షుడు యలమంచలి ప్రసాద్, 91 వార్డు అధ్యక్షుడు నారిపిన్ని సత్తిరాజు, 92 వార్డు అధ్యక్షుడు మూర్తిపట్నాయక్లు మూర్తి కోరారు.

# విశాఖలో జస్ట్డయల్ కార్యకలాపాలు విస్తరణ

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

విశాఖ కేంద్రంగా జస్ట్ డయల్ కార్యకలాపాలను మరింత విస్తరించినట్లే ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు నగరంలోన ఇఎంఎస్ఎంఈ లకు మరింత సహాయ చేయడానికి సంభావ్య కస్టమర్లతో కనెక్ట్ ఆవ్వడానికి, మార్కెట్లో తమ ఉనికిని పెంచుకోవడానికివ్యాపారాల కోసం జస్ట్డయల్ సమగ్ర డిజిటల్ సేవలను అందిస్తుంది దాని విస్తరమైన డేటాబేస్తో జస్ట్డయల్ విశాఖలోని ఎంఎస్ఎంఈలకు వారి పరిదిని విస్తరించడానికి ఒక విలువైన వనరుగా నిలిస్తుంది నిర్మాణ సంస్థ అయిన జీఆర్ అసోసియేట్స్కు చెందిన సాయి గోపాల్ జస్ట్డయల్ యొక్క ప్లాట్ఫారమ్ పై ఉన్నము మేము ప్రయత్నించిని ఇతర ప్లాట్ పారమ్ల పనితీరును అధిగమిస్తూ స్దిరంగా మంచి, నిజమైన లీడ్లను అందిస్తుంది. జస్ట్ డయల్ నుంచి వచ్చి నలీడ్స్ను శ్రద్ధగా అనుసరించడం ద్వారా మేము మా వ్యాపారాన్ని సమర్థవంతంగా కొన సాగించ చగలి గాము, అభివృద్ధి చేయగలిగాము అని అన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, KOYALADA LAKSHMI W/O KOYELADA SAMBA MURTHY R/O 8-2-12/2, JOGAVANIPALEM GAJUWAKA, VIZAG changing my name from KOYALADA LAKSHMI to KOYELADA ADILAXMI W/O KOYELADA SAMBA MURTHY henceforth being called as KOYELADA ADILAXMI for all purposes. (Ro.No. 5786)

**RECRUITMENT**

★ Urgently Required 50 Smartphone Users to work for MNCs.Earn 50-60,000/Month working from home Min 8th pass ,Mail CV–info@cranfield-tech.pro (Ro.No. 5689)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పిల్లలు,మహిళల శ్రేయస్సుకు మద్దతు ఇచ్చే జాతీయ ఉద్యమం

జగదాంబ, మే 8, ప్రభాతవార్త

భారతదేశం అంతటా 14 లక్షల మంది అంగన్‌వాడీలను సమూలంగా మార్చే లక్ష్యంతో నంద్‌మర్ ఒక జాతీయ ఉద్యమం అగర్ బచ్‌పన్ సే పూచా ఖానా ఖాయా, తోహ్‌దేశ్‌కా కల్ బనాయా–ను నటుడు మనోజ్ బాజ్‌పేయితో ఆవిష్కరించింది.నంద్‌మర్ యొక్క ఈ ఉద్యమం సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన పౌష్టికాహారం మరియు పిల్లలకు అత్యుత్తమ ప్రీస్కూల్ విద్యను అందించడం ద్వారా భారతదేశ భవిష్యత్ తరాన్ని పోషించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఉద్యమంలోచేరిన మనోజ్‌బాజ్‌పేయిని స్వాగతించిన వేదాంత చైర్మన్ అనిల్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ నంద్‌ఘర్ అనేది ఆరోగ్యం పోషకాహారంపై దృష్టిసారించి పిల్లలు, మహిళల మొత్తం శ్రేయస్సుకు మద్దతు ఇచ్చే జాతీయ ఉద్యమం.

## 27వ వార్డులో యువనేత సందీప్ ప్రచారం

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌కి మద్దతుగా కుమారుడు, యువనేత సందీప్ 27వార్డులో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ ప్రాంతాల్లో ప్రజలను నేరుగా కలిసి గాజుగ్లాస్ గుర్తుపై తన తండ్రి వంశీకృష్ణ శ్రీనివాస్‌కు సైకిల్ గుర్తుపైనా, ఎంపి అభ్యర్థి శ్రీభరత్‌కు ఓటు వేసి గెలిపంచాలని అభ్యర్థించారు. స్థానిక పెద్దల ఆశీర్వాదం తీసకుంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తల నాయకుల్లో ఉత్సాహాన్ని నింపుతూ ప్రచారం కొనసాగించా రు. ఆయా వార్డు పరిధిలో గల యువకులు, మహిళలతో కలియతిరిగి యువనేత ప్రచారంలో పాల్గొనడంతో పండగ వాతావరణంలా ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గొలగాని వీరరావు, గుండుసురేష్‌బాబు, వెంకటకుమా ర్‌రాజు, కారాల మహేష్, బాబి, పెదరాజు, లలిత, తాతబాబు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభరత్‌కు తెలుగు చిత్ర పరిశ్రమ కార్మికుల మద్దతు



విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్ శ్రీభరత్‌కు తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ సినీ కార్మికులు తమ మద్దతును ప్రకటించారు బుధవారం పార్టీ కార్యాల యంలో శ్రీభరత్‌ను కలిసినచిలన చిత్రరంగ కార్మిక నాయకులు, కార్మికులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెవెళ్లారు. కూటమి ప్రభుత్వంలో తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌కుమార్, కార్యదర్శి పిఎస్ఎన్ దోర తమ ఫెడరేషన్ తరపున 24అనుబంధ సంఘాల కార్మికుల మద్దతును ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులకు తెలియజేస్తున్నాట్లు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ బిజేపీ, జనసేన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించటానికి తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రాష్ట్రప్రజల నెత్తిన రుణభారం

### పశ్చిమ నియోజకవర్గంలో ఎంపి అభ్యర్థి శ్రీభరత్



విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు పూర్తిగా దెబ్బతిన్నాయని మరో పక్క ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ప్రజల నెత్తిన రుణభారం పెరుగుతోందని విశాఖ పార్లమెంట్ అభ్యర్థి ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి.గణబాబుతోకలిసి బుధవారం ఆయన 104 ఏరియా భవానీనగర్‌లో జరిగిన ప్రచార సభలో పాల్గొన్నారు. రాష్ట్ర పరిస్థితి గురించి ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం. మంత్రుల స్థానంలో ఉన్నవారు స్థాయి మరచి బూతులు మాట్లాడడం చేస్తున్నారుని వారికి వచ్చే ఎన్నికలలో బూత్‌లోనే సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. ఐదు సంవత్స రాలుయువత జీవితంలో ఎంతో విలువైనవని అలాంటిది ఏ ఉద్యోగ అవకాశం లేకుండా ఉత్తుత్తి మాటలతో కాలం వెళ్ళదీశారని వారి భవిష్యత్‌ను నాశనం చేశారని పైగా మరోసారి అవకాశం అంటూ వూసిపి నేతలు ప్రజలు ముందుకు వస్తున్నారని వాటిని నమ్మితే ఘోర తప్పిదం జరుగుతుందన్నారు. కూటమి అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపించడం ద్వారా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రసంగించిన పశ్చిమ అభ్యర్థి గణబాబు మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి ప్రభుత్వ నిర్లక్షయ వైఖరి వల్ల విశాఖ శాంతిభద్రతల పరిస్థితులు దిగజారిపోయాయన్నారు.గంజాయి కేంద్రంగా విశాఖ పేరు వినిపించడం భాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విశాఖ అభవృద్ధికోసం ప్రతి ఒక్కరు కూటమి ప్రాధాన్యతను అర్థం చేసుకుని పశ్చిమ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేసారు.


శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

ఆహ్వానము

శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం



సింహాచలం, విశాఖపట్నం జిల్లా

శ్రీ స్వామి వారి చందనోత్సవము (నిజరూపా దర్శనం)

తేది. 10-05-2024 శుక్రవారం శ్రీ స్వామి వారి చందనోత్సవం కావున భక్తులు అందరూ విచ్చేసి శ్రీ స్వామి వారి దర్శించి - తరించ ప్రార్ధన.

తేది. 10-05-2024 న జరుగు శ్రీ స్వామి వారి చందనోత్సవము రోజున శ్రీ స్వామి వారి సన్నిధిలో పరోక్ష సేవ ద్వారా భక్తుల యొక్క గోత్రనామములు చదువబడును. ఈ పరోక్ష సేవలో పాల్గొను భక్తులకు చందన ప్రసాదము మరియు స్వామి వారి ప్రసాదము పోస్టు ద్వారా పంపబడును. ఈ సేవకు ప్రత్యక్షముగా పాల్గొను అవకాశము లేదు. ఈ సేవకు పరోక్షముగా పాల్గొను భక్తులు ఆన్లైన్ వెబ్‌సైట్ ద్వారా www.aptemples.ap.gov.in నందు రూ॥ 1116/- రుసుములు చెల్లించవచ్చును.

website : www.aptemples.ap.gov.in & Email id: endow-eoslnsd@gov.in, Contact: 9390501082

శ్రీ సింహాద్రినాథ నిత్య అన్నప్రసాద పథకమునకు విరాళములు ఇవ్వండి- శ్రీ స్వామి వారి కృపకు పాత్రులుకండి.

శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు, అనువంశిక ధర్మకర్త

ఎస్.శ్రీనివాసమూర్తి, కార్యనిర్వాహణాధికారి, సింహాచలం దేవస్థానం


## అల్లూరికి పలువురు ప్రముఖుల నివాళి



జగదాంబ, మే 8, ప్రభాతవార్త

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారా మరాజు వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఎవిఎన్ కళాశాల ప్రాంగణంలోని అల్లూరి విగ్రహం వద్ద పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జీవిత చరిత్రపై సినిమా తీసిన సినీ నిర్మాత కూరదల్లిబాబు (రాజసాగి సత్యనారాయణ రాజు,ఎవిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సింహాద్రినాయుడు,ఎవిఎన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని ఎం.వి.భాను మతి అల్లూరి కుటుంబ సభ్యులైన పెన్మెత్స,అరణకుమారి (మనుమరాలు) విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయకు ప్లాటినం ఆభరణాల అందుబాటులో ప్రత్యేక శ్రేణి

జగదాంబ, మే 8, ప్రభాతవార్త

రానున్న అక్షయ తృతీయను పురస్కరించుకుని ప్లాటినం ఆభరణాల ప్రత్యేక శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు పిజిఐ ఇండియా ఎండి వైశాలి బెనర్జీ, కళ్యాన్‌జీ, జ్యువెల్లర్స్ ఈడి రాజేష్ కళ్యాణరామన్, జోయాలుక్కాష్ చైర్మన్ జాయ్‌లుక్కాస్, సెన్‌కో గోల్డ్ అండ్ డైమండ్స్ ఎండి సువంకర్ సేన్, కళామందిర్ డైరెక్టర్ మిలన్‌షా చెప్పారు. ప్లాటినం ఆభరణాలు దాని స్వచ్ఛత, కాలాతీత సౌందర్యం ఉంటుందన్నారు. ప్లాటినం ఎంతకాలమైనా వన్నె కోల్పో దని,మహిళలకోసం'ప్లాటినం ఎవారా, జంటల కోసం ప్లాటినం లవ్ బ్యాండ్ లుగా అందుబాటులో ఉన్నాయన్నారు. స్వచ్ఛత కారణంగా ప్లాటినం ఆభరణాలను ప్రత్యేకంగా వినియోగదారులు ఇష్టపడుతున్నారన్నారు.

## పద్మశాలి ఆత్మీయ సమావేశం

### తామంతా అదీప్‌తోనే అని చెప్పిన సంఘం సభ్యులు



విశాఖపట్నం,మే 8 ప్రభాతవార్త

పద్మశాలికు లస్తులతో తనకు ఎంతో అనుబంధం ఉందని తనకు ప్రాణ స్నేహి తులు కూడా ఉన్నారని పెందుర్తి అభ్యర్థి అదీప్‌రాజ్ అ న్నారు. రాత్రి వేప గుంటలో గల పద్మశాలి సంక్షేమ సంఘం ప్రతిని ధులతో ఆత్మయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు వారు ఘనస్వాగం పలికి ఆదీప్‌కి జై కొడుతూ జగన్‌మోహన్‌రెడ్డి వర్ధిలాలని నినాధాలు చేశారు. తమ మద్దతు అదీప్‌రాజ్‌కు ఉంటుందని సంఘం ప్రతినిధులు ముక్తకంఠంతో ప్రకటించారు. మరోసారి వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి వస్తుందని తప్పకుండా సంఘం అభ్య న్నతికి తనవంతు సహకారం అంది స్తానని అదీ ప్‌రాజ్ ప్రకటించారు. సంఘం ప్రతినిధులు సూరిశెట్టి సూరిబా బు, చల్లపల్లి మోహన్‌రావు, వలివెలి అమృత వల్లి, చిక్కా సత్యనారాయ ణ, రావర్తి సుబ్బారావు, పసగాడి సూర్యనా రాయణ, శేసెట్టి కోటేశ్వరరా వు, వానపల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తమ అగ్రి టెక్ కార్యకలాపాలను విస్తరించిన కోరమండల్

అల్లిపురం, మే 8, ప్రభాతవార్త

భారతదేశపు సుప్రసిద్ధ అగ్రి సొల్యూషన్స్ కంపెనీ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సుప్రసిద్ధ క్లైమేట్ స్మార్ట్ టెక్నాలజీ పరిష్కారాల ప్రధాత ఎకోజెన్‌లో తమ పెట్టుబడిని పెంచినట్లు వెల్లడించింది. దాని పూర్తి యాజమాన్య అనుబంద సంస్థ,కార్పొరేట్ వెంచర్ క్యాపిటల్ విభాగం డేర్ వెంచర్స్ లిమిటెడ్ ద్వారా రూ. 24కోట్ల పెట్టుబడి పెట్టింది. దీనితో ఎకోజెన్‌లో తన వాటాను 3.13శాతం వృద్ధి చేసుకుని 5.54శాతంకి కోరమండల్ పెంచుకుంది ఇండియాలోని 180, లక్షల మంది రైతుల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసిన సౌరశక్తి ఆధారిత నీటిపారుదల, కోల్డ్ చైన్ సిస్టమ్స్ వంటి వినూత్నమైన, పర్యావరణ అనుకూల పరిషా ్కరాలకు ఎకోజెన్ ప్రసిద్ధి చెందింది. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రెసిడెంట్ కార్పొరేట్ సిఎఫ్ఓ జయశ్రీ శఠగోపాన్ తెలిపారు.

---

## Format C-1

(for candidate to publish in News papers, TV)

**DECLARATION ABOUT CRIMINAL CASES**

As per the Judgment in vide W.P. No. 536/2011 of Hon'ble Supreme Court Dt. 25-09-2018 (Public Interest and others Vs. Union of India and another)

Name and Address of the Candidate : **SAMARDI RAGHUNADH S/o Late Gasi, R/at# C.Colony, Araku Valley (Vill & PO), Araku Valley (Mandal), Alluri Sita Ramaraju Dist—531149**

Name of the Political Party : **Independent.**

Name of the Election : **General Election of Legislative Assembly of Andhra Pradesh - 2024**

Name of the Constituency : **28, Aruku Valley Assembly.**

I, Samardi Raghunadh, being the candidate for the above mentioned elections declare the following details about my criminal antecedents for the public information.

**(A) Pending Criminal Cases**

| SI. No | Name of the PS | Cr. No & Sec of Law | Date of FIR | Stage of the Case |
|---|---|---|---|---|
| 1 | Araku Valley | Cr.No.6/2024 U/s 341, 323, 506 1/w 34 IPC | 10.01.2024 | UI (Arres Pending) |
| 2 | Araku Valley | Cr.No.42/2014 U/s 107 Cr.PC | 02.04.2014 | Respondent was Bound over by Hon'ble MEM Court, Araku |

**(B) Details about conviction criminal cases:**

| SI. No | Name of the Court and details of order | Description of the offences and Punishment | Maximum punishment inposed |
|---|---|---|---|
| 01 | NA | NA | NA |

In the case of election to council of states or election to legislative council by MLA's, mentioned the election concerned in place of name and constituency.

**SAMARDIRAGHUNADH**

---

**DECLARATION ABOUT CRIMINAL CASES**

Asper the Judgement in vide W.P.No. 536/2011 of Hon'ble Suoreme Court Dt. 25-09-2018 (Public Interest and others Vs. Union of India and another)

**Name and Address of the Candidate :**

**REGAM MATYA LINGAM**

S/o Late Bojanna, R/at# 5-21, Konthili (Vill & PO), Hukumpeta (Mandal), Alluri Sita Ramaraju Dist – 531077

**Name of the Political Party :**

Yuva Jana Sramika Rythu Congress Party.

**Name of the Election :**

General Election of Legislative Assembly of Andhra Pradesh – 2024

**Name of the Constituency :**

28, Aruku Valley Assembly.

I, Regam Matya Lingam, being the candidate for the above mentioned elections declare the following details about my criminal antecedents for the public information.

(A) Pending Criminal Cases

| SL. No | Name of the Court | Case No. & Details | Status of the Case | Section of law & brief description of the case |
|---|---|---|---|---|
| **1.** | **N.A** | **Cr. No. 6/2024 Dt. 10-01-24** | **Under Investi gation** | **341,323,506,509 r/w 34 of IPC, alleged have been abused and beat the husband of the defacto complainant during YSR Congress rally on 09-01-2024.** |

(B) Details about conviction criminal cases :

| SL. No. | Name of the Court and details of order | Description of the offences and punishment | Maximum Punishment inposed |
|---|---|---|---|
| 01 | NA | NA | NA |

In the case of election to council of states or election to legislative council by MLA's, mentioned the election concerned in place of name and constituency.

**REGAM MATYA LINGAM**

---

## Format C-1

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **GANGADHARASWAMI SETTY S/o Appalaswamy, Sivalingapuram Village, Kothuru (Post), Ananthagiri Mandal, A.S.R. District, Andhra Pradesh.**

Name of political party : **INDIAN NATIONAL CONGRESS**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **AP Assembly General Election 2024**

Name of Constituency : **028 – ARAKUVALLEY (S.T) Assembly Constituency**

I **GANGADHARASWAMI SETTY**, a candidate for the above mentioned election, declares for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section(s) of Acts Concerned And vbrief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | MEM COURT ARAKUVA LLEY | Cr.No .17/ 2019 | RESPONDENT BIND OVER BY HON'BLE MEM COURT | U/S 107 Cr.P.C SECURITY FOR KEEPING THE PEACE IN OTHER CASES |
| 2 | MEM COURT ANANTHA GIRI | Cr.No .08/ 2019 | RESPONDENT BIND OVER BY HON'BLE MEM COURT | U/S 107 Cr. P.C SECURITY FOR KEEPING THE PEACE IN OTHER CASES |
| 3 | MEM COURT ANANTHA GIRI | Cr.No. 18/2020 | RESPONDENT BIND OVER BY HON'BLE MEM COURT | U/S 107 Cr.P.C SECURITY FOR KEEPING THE PEACE IN OTHER CASES |
| 4 | MEM COURT ANANTHA GIRI | 98/2020U / S447, 341, 323, 506,509 | CASE COMPROMIS ED ON 16.03.2024 | CASE COMPROMISED ON 16.03.2024 |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court &date (s) of order (s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | No / Nill | No / Nill | No / Nill |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mentionthe election concerned in place of name of constituency.

**GANGADHARASWAMI SETTY**

## పల్లా వెంటే మేమంతా ..

### పల్లాకు మద్దతు తెలిపిన గాజువాక గౌరీయులు -వైసీపీ హయాంలో గవర సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం -అన్నింటా ప్రాధాన్యత కల్పిస్తాం : కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా

గాజువాక, మే8,ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గ వ్యాప్త గౌరీయుల ఆత్మీయ సమావేశం 70వ వార్డు, శ్రామిక నగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. నాయకులు కెవిఎస్ నాయుడు, బొడ్డేడ రమణ, సూరిశెట్టి పెంటారావు, పెంటకోట వెంకట అప్పారావుల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో జనసేన, బీజేపీ, తెదేపా కూటమి విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ఐదేళ్ళు పాలించిన వైసీపీ ప్రభుత్వం గవర సామాజిక వర్గాన్ని ఏనాడు పట్టించుకోలేదన్నారు. పదవులతో పాటు రాజకీయంగా ప్రాధాన్యత ఇస్తామని చెప్పి మోసం చేసారని ఆరోపించారు. పీలా గోవింద్ మాట్లాడుతూ అనకాపల్లిలో అమర్నాథ్ చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. అక్కడి ప్రజలు ఛీదరించుకుంటేనే ఇక్కడికి వచ్చారన్నారు. మంత్రిగా ఉంటూ అనకాపల్లిని అన్ని విధాలా దోచేసారని ఆరోపించారు. అటువంటి వ్యక్తికి గాజువాక ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. మంత్రి హోదాలో ఒక్క పరిశ్రమ తేలేని వ్యక్తి గాజువాకను ఉద్ధరిస్తాడంటే ప్రజలు నమ్ముతారా అంటూ ప్రశ్నించారు. అభ్యర్థులు భరత్,పల్లా మాట్లాడుతూ తెదేపా గౌరీయులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చిందని అన్నారు. కూటమి గెలిస్తే మరింత ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్, కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, ఆడారి రామకృష్ణ, వెంకట అప్పారావు, భీశెట్టి రమణబాబు, సింహాచలం, ఆడారి రాము, అన్ని గౌరీ సంఘాల పెద్దలు పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని గౌరీయులు సుమారు 14 వందల మంది సమావేశానికి హాజరయ్యారు.

## రంపచోడవరంలో గీత ప్రచారం..

రంపచోడవరం, మే 8, ప్రభాతవార్త

అరకు పార్లమెంట్ అభ్యర్థిని కొత్తపల్లి గీత, రంప చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థినీ మిరియాల శిరీష దేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో అరకు ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుకమాఫియా, భూమాఫియా, లిక్కర్ మాఫియా రాజ్యమేలుతున్నాయనీ, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి అమలు చేశారా అని ప్రజలను ప్రశ్నించారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు నాలుగు రేట్లు పెరిగాయనీ, మద్యం పేరుతో ఈరోజు విషాన్ని పేదలకు అమ్ముతున్నారని, విషమద్యం తాగి రాష్ట్రంలో 35 లక్షల మంది లివర్లు పాడైపోయాయనీ, 30,000 మంది పైనే చనిపోయారనీ రాష్ట్రం నుండి 30 వేల మంది ఆడపడుచులు కనిపించకుండా పోయారనీ ఎక్కడికి వెళ్లారో ఇప్పటికీ తెలియదనీ, రాష్ట్రంలో మాఫియా మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే నడిపిస్తుందనీ విమర్శలు చేశారు. జే బ్రాండ్ ఎందుకు పెట్టారో రాష్ట్రంలో అధికారంలో ఉంటూ సొంత బ్రాండ్లు పెట్టుకొని ఎవరైనా అమ్మకాలు చేస్తారా అని ప్రశ్నించారు. మద్యం షాపులో డబ్బులు తప్ప డిజిటల్ పేమెంట్ ఎందుకు తీసుకోవట్లేదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో తొమ్మిది సార్లు కరెంట్ బిల్లును పెంచి, చెత్త పన్ను పెట్టిన చెత్తగా మిగిలారనీ, 60 నెలలు పాటు అనుక్షణం దోచుకున్నారనీ జగన్మోహన్ రెడ్డికి ఓటు అనే ఆయుధంతో గట్టిగా బుద్ధి చెప్పాలని దెబ్బకు దిమ్మ తిరిగిపోవాలనీ ఓటర్లను కోరారు. రాష్ట్రంలో ఇసుకమాఫియా, భూమాఫియా, లిక్కర్ మాఫియా రాజ్యమేలుతున్నాయనీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం నేనున్నాను అంటూ పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చి కూటమి ఏర్పాటుచేసి రాష్ట్ర బాగుకోసం పనిచేస్తున్నారని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో చారిత్రాత్మక కూటమి ఏర్పడిందనీ, ఎన్డీఏ కూటమి విజయం ఖాయమని తెలిపారు.

## బాబును విమర్శించే స్థాయి బూడికి లేదు

### వైసీపీ నీచ రాజకీయాలు చేస్తుంది : కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్

అనకాపల్లి, మే 8, ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడికి లేదని కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పలు పథకాలను కూటమి నాయకులు ఎన్నికల కమిషన్‌ను ఫిర్యాదు చేసి ఆపారని బూడి ఆరోపణలు వెనుక కుట్ర దాగి ఉందని అన్నారు. చంద్రబాబు ఫిర్యాదు మేరకు డీబీటీ పథకాలను ఎన్నికల కమిషన్ ఆపిందని చెప్పడం సరికాదని అన్నారు. మార్చి 2న బటన్ నొక్కితే ఇంతవరకూ లబ్ధిదారులకు ఎందుకు నిధులు అందించలేదని అన్నారు. ఇపుడే హఠాత్తుగా లబ్ధిదారులపై ఎందుకు ప్రేమ పుట్టుకువచ్చిందని, వైసీపీ దీనిని తమకు అనుకూలంగా మార్చుకోవాలనే ప్రయత్నాలను ఎన్నికల కమిషన్ అడ్డుకుందని అన్నారు. పోలింగ్ అయిన వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు వేయమని కమిషన్ చెప్పిందని, కేవలం వారం రోజులలో లబ్ధిదారులకు అన్యాయం జరిగిపోతుందంటూ హైకోర్టు ను ఆశ్రయించడం విడ్డూరంగా ఉందన్నారు. మరి రెండు నెలల పాటు లబ్ధిదారులకు నిధులు అందించకుండా ఎందుకు జాప్యం చేసారో తెలపాలని అన్నారు. తనపై హత్యాయత్నం చేశారని బూడి ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీజేపీ నాయకునిపై బూడి వర్గీయులు దాడి చేసి గాయపరిచి, అక్రమ కేసు పెడితే పరామర్శించడానికి వెళ్లిన తనపై బూడి అనుచరులు దాడి చేసారని, తన కారును కూడా ధ్వంసం చేశారని అన్నారు. ఎవరు నీచులో...నీచపు రాజకీయాలకు పాల్పడు తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## జనసేన నుంచి వైసీపీలోకి చేరికలు

### పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

మునగపాక, మే 8, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న యు.వి.రమణమూర్తి రాజు (కన్న బాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు. సుకుమార్ వర్మ (తేజ) సమక్షంలో రాష్ట్ర బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నాయకులు కాండ్రేగుల చందు, సర్పంచ్ ఆడారి త్రిమూర్తులు, సరిస శ్రీను ఆధ్వర్యంలో మునగపాక మండలం పాటిపల్లి పంచాయితీ మంగళవారి పేట గ్రామం నుండి వై నవీన్, ఏ.పవన్, జె.జగదీష్, ఏ.మనోజ్, వై.మణికుమార్, పి.జగదీష్, వై.కార్తీక్, ఏ.కిరణ్, ఎస్.వంశీ, ఎస్.జగన్, కె.జగదీష్, కె.లోకేష్, కె.నరసింహమూర్తి, ఏ.హరీష్, ఏ.చిన్న తదితరులు జనసేనను వీడి వైసీపీలో చేరారు. వీరికి కన్నబాబు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. యువత మాట్లాడుతూ తమలో కొంతమంది మొట్టమొదటి ఓటును వినియోగించనున్నామని మా ఓటును ఫ్యాను గుర్తుపై వేసి కన్నబాబుకి, జగన్మోహన్ రెడ్డికి తమ మద్దతు తెలియజేస్తామని కాండ్రేగుల చందు, సరిస శ్రీను సారథ్యంలో పార్టీకి పనిచేస్తామని తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండలం నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బాగు కోసం కూటమికి ఓటెయ్యండి

ఎస్.రాయవరం, మే 8, ప్రభాతవార్త



రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కూటమి గెలవాలని పాయకరావుపేట నియోజకవర్గ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గుర్రాజుపేట, రామయ్యపట్నం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందని, మాట తప్పం మడమ తిప్పం అంటూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఈ వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని, కూటమి అధికారంలోకి వస్తే అనే అభివృద్ధి పనులు చేయవచ్చుని,పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కురందాసు శ్రీనివాస్, తెదేపా మండల అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కోన అప్పలరాజు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండకర్ల ఆవను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

అనకాపల్లి, మే 8, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా యలమంచిలి నియోజకవర్గంలో పర్యటిస్తున్న బీజేపీ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ కొండకర్ల ఆవను సందర్శించి బోటు షికారు చేశారు. ఆయనతో పాటు ఒడిస్సా రాజ్యసభ సభ్యులు భువనేశ్వర్ కలిటా కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ కొండకర్ల లోవలోవున్న ఆవ అద్భుతంగా ఉందన్నారు. ఇంతటి సుందరమైన ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేయకపోవడం సరికాదన్నారు. దీనికి పురాతన పర్యాటక కేంద్రంగా పేరు ఉందన్నారు. లోతును పెంచడం ద్వారా నీటిని నిల్వ చేయవచ్చన్నారు. తద్వారా నీటి నిల్వ కారణంగా చుట్టు ప్రక్కల ప్రాంతం నీటి ఎద్దడి తగ్గి, త్రాగు నీరు సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. పర్యాటక రంగంగా అభివృద్ధి కావడం వలన చుట్టు ప్రక్కల యువతకు, మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. రాజ్యసభ సభ్యులు భువనేశ్వర్ కలిటా మాట్లాడుతూ కేంద్రంలోను, రాష్ట్రంలోను ఎన్డీయే ప్రభుత్వం రావాలని కోరారు. కూటమి అభ్యర్థులైన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్, యలమంచిలి అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయకుమార్ లను గెలిపించారని కోరారు. సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ కేంద్రంలో పలుకుబడి కలిగిన సీఎం రమేష్ లాంటి వ్యక్తి ఈ ప్రాంతం నుండి పోటీ చేయడం అందరి అదృష్టంగా భావించాలన్నారు.

## కూటమిదే విజయం..

### జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుందరపు

మునగపాక, మే 8, ప్రభాతవార్త

మేజర్ పంచాయితీ మునగపాక గ్రామం నుంచి జనసేన పార్టీలోకి 50 మంది డేంజర్ గాయ్స్ జనసేన పార్టీ నాయకులు బొడ్డేడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. యలమంచిలి ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గాజు గ్లాస్, కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉమ్మడి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కొత్తపల్లి గీత

### మండుటెండైనా... జోరువానలోనైనా ప్రచారంలో దూకుడు

రంపచోడవరం, మే 8, ప్రభాతవార్త

మంగళవారం జోరు వానలో ప్రచారం నిర్వహించిన అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత అంతే హుషారుతో బుధవారం మండుటెండలోనూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రంపచోడవరం నియోజవర్గం వై.రామవరం మండలంలో కొత్తపల్లి గీత రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిని మిరియాల శిరీషాదేవితో కలిసి గీత ఇంటింటికీ తిరిగారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గీత మాట్లాడుతూ ఏపీలో ఇసుక, భూ, లిక్కర్ మాఫియా రాజ్యమేలుతున్నాయంటూ జగన్ ప్రభుత్వంపై ఆమె నిప్పులు చెరిగారు. మద్యపానాన్ని నిషేధిస్తామని చెప్పి దానినీ అమలు చేయలేదంటూ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు నాలుగు రేటట్లు పెరిగాయని, మద్యం పేరుతో పేదలకు విషాన్ని విక్రయిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విష మద్యం తాగి రాష్ట్రంలో 35లక్షల మంది అనారోగ్య బారిన పడ్డారని, 30వేల మందికి పైగానే మృతి చెందారని ఆరోపించారు. ఏపీలో 30 వేల మంది మహిళలు అదృశ్యమైపోతే ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారంలో ఉంటూ జే బ్రాండ్ పెట్టారని దుయ్యబట్టారు. మద్యం దుకాణాల్లో నగదు తప్ప డిజిటల్ పేమెంట్లు ఎందుకు అంగీకరించడం లేదని ప్రశ్నించారు. తొమ్మిది సార్లు విద్యుత్ బిల్లుల్ని పెంచి, చెత్తపైనా పన్ను వేసి చెత్తగా మిగిలారని ఎద్దేవా చేశారు. 60నెలల పాటు అనుక్షణం దోపిడీకి పాల్పడ్డారని, ఓటు అనే ఆయుధంతోనే జగన్‌కు బుద్ధి చెప్పాలన్నారు. ఏపీ ప్రజల బాగు కోసం నేనున్నానంటూ పవన్ కల్యాణ్ ముందుకొచ్చి కూటమి ఏర్పాటు చేశారని, చారిత్రక కూటమి ఏర్పాటైందని, వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమిదే విజయం ఖాయమని ప్రజలనుద్దేశించి కొత్తపల్లి గీత స్పష్టం చేశారు.

## ముస్లిం గ్రామాల్లో అనితమ్మకు విశేష ఆదరణ

### ముస్లింలకు అండగా ఉంటా... ఎన్నికల ప్రచారంలో అనితమ్మ

నక్కపల్లి, మే 8, ప్రభాతవార్త



ముస్లింలకు టిడిపి ఎప్పుడు అండగా ఉందని ఏనాడు కూడా ఎవరిని విశ్వరించలేదని రిజర్వేషన్ ఎప్పుడు కట్టుబడి ఉన్నామని పాయకరావుపేట అసెంబ్లీకి పోటీల్లో ఉన్న ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత అన్నారు. నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పెద్ద దొడ్డి గళ్ళు, బోదు గళం, గుల్లిపాడు, ముకుంద రాజుపేట, దోసలపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో మంగళవారం పెద్దఎత్తున నిర్వహించారు. ముస్లిం గ్రామాల్లోకి అడుగుపెట్టిన అనితమ్మకు అడుగడుగునా ఆదరణ లభించింది వృద్ధులు ఎదుర్పడి ఆమెను ఆశీర్వదిస్తూ అల్లా నీకు తోడుగా ఉన్నారమ్మ నువ్వు అసెంబ్లీకి వెళ్తావ్ అంటూ దరి చేర్చుకొని ఆశీర్వదిం చారు. మెరక గ్రామాల్లో అనితమ్మకు విశేష ఆదరణ లభించింది. ఇంటింటికి అనితమ్మ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను తెలియజేస్తూ సైకిల్ గుర్తుపై ఎమ్మెల్యేకి ఓటు వేసి అసెంబ్లీకి పంపాలని అదే కాకుండా అనకాపల్లి పార్లమెంటు సభ్యులుగా పోటీలో ఉన్న ఎన్డీఏ అభ్యర్థి సీఎం రమేష్‌కు కమలం గుర్తుపై ఓటు వేయాలని ఆమె ప్రచారాన్ని ముమ్మరంగా కొన



సాగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో స్టాప్ లైన్ జీ పై ఆమె మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు ఉన్న రిజర్వేషన్లు తొలగిస్తారని వైసీపీ చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మవద్దని ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన వెంటనే ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్లు కొనసాగిస్తూ వారికి ప్రత్యేకంగా ఇళ్ల స్థలాలను కేటాయిస్తామని తెలిపారు. అదేవిధంగా ఇమామ్ మౌజాలకు ఐదు వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని, చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న ముస్లింలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ముస్లిం పండగలకు మసీదు మరమ్మత్తులకు కొత్త మసీదులు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ముస్లిం మైనారిటీలకు 50 సంవత్సరాలకే నాలుగు వేల రూపాయల పెన్షన్ వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఆడపిల్ల పెళ్ళికానుక కింద ఇచ్చే 25 వేలను లక్ష రూపాయలకు పెంచుతామని, అదేవిధంగా ప్రతి ఆడ బిడ్డకు నెలకి రూ.1500 ఆర్థిక సహాయం బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదర సోదరీమణులకు లక్ష రూపా యలు అందజేస్తామని అనితమ్మ అన్నారు. చంద్రబాబు నాయుడు ఇంతకుముందు ముస్లిం మైనారిటీల కోసం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గమనించి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమెతోపాటు బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు పోలినాటి నానాజీ, కోసూరు శ్రీనివాసరావు, వెలగ శ్రీను, సుధాకర్, శాంతి గోసల చిన్న తాతారావు, కోసూరి నాని, పాము గణేష్, గుణగాల రామకృష్ణ, గూడుపు తోపాటు నాయకులు ఉన్నారు.

## యాదవులకు అండగా ఉంటాం..

### ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసింది జగనన్నే.. పాలేంల్లో కంబాలకు విశేష ఆదరణ.. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి కంబాల జోగులు..

నక్కపల్లి, మే 8, ప్రభాతవార్త



యాదవులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసింది ఈ దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తప్ప ఎవరూ లేరని అటు చట్టసభల్లో గాని ఇటు సంక్షేమ కార్యక్రమాల్లో గాని ప్రాధాన్యత కల్పించింది ఆయనని పాయక రావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజం శాసనసభ్యులు కంబాల జోగులు అన్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, మాజీ సర్పంచ్ మనబాల తాతారావు, జిల్లా విద్యార్థి విభాగం వైఎస్సార్ కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ దేవుళ్ళు, కొలనాటి బుజ్జి, సిద్ధ బత్తుల నూకతాత కాంగ్రెస్ పార్టీ నాయకులు సారథ్యంలో మండలంలోని ఉపమాక శివారు కుర్రవాని పాలెం, సారిపల్లి వారి పాలెం, మన బాలబానిపాలెం, అయ్యన్నపాలెం, కొండ వెనుకపాలెం గ్రామాల్లో మంగళవారం కంబాల జోగులు విస్తృతంగా వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామకృష్ణ కంబాల జోగులను ప్రతి ఒక్కరికి పరిచయం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం ఉందని బాగా చదువుకున్న వ్యక్తిని ఇటువంటి వ్యక్తిని అసెంబ్లీకి పంపితే పాయకరావుపేట నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందుతుందని చెబుతూ ప్రచారాన్ని కొనసాగించారు. కంబాల జోగులు మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా ఊహించిన అభివృద్ధిని రాష్ట్రంలోని చేసిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని మరోసారి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలని పిలుపునిచ్చారు. తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న బూడి ముత్యాల నాయుడుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కంబాల జోగులు కరపత్రాన్ని అందజేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ముందుగా డబ్బులు పోయినా జోగులకు పూలమాలలు వేసి హారతులు పడుతూ ఘనంగా స్వాగతం పలికారు. పల్లెల్లో ఆదరణ చూసిన కంబాల జోగులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో సింహాచల దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, అల్లాడ రమణబాబు తోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ అరకు ఎంపి అభ్యర్థి డా.గుమ్మ తనూజరాణి విస్తృత ఎన్నికల ప్రచారం

అరకులోయ, మే 8, ప్రభాతవార్త



వైసిపి అరకు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి డా.తనూజరాణి ఎన్నికల ప్రచారంలో తన దైన శైలిలో గిరిజనులను కలుస్తూ వారితో మమేకం అవుతూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. అరకు పార్లమెంట్ వైసిపి ఎంపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన నాటి నుంచి పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఉన్న గిరిజన గ్రామాల్లో ఆయా నియోజక వర్గాల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. గిరిజన గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి వెళుతూ ఓటర్లు వద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. గిరిజన గ్రామాల్లో ఆయా నియోజక వర్గాల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అరా తీస్తూ అంతేకాకుండా 2024 వైసిపి మేనిఫెస్టోలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పొందు పరిచిన అంశాలను వారికి వివరిస్తూ మహిళా ఓటర్లను డా.తనూజరాణి ఓట్లు అభ్యార్థిస్తున్నారు. అంతే కాకుండా స్వతహాగా వైద్యురాలైన డా.గుమ్మ తనూజరాణి తన ప్రచారంలో ప్రభుత్వ పథకాలను వివరించి ఓటును అభ్యర్థించడంతోపాటు, పలు ప్రాంతాల్లో అవసరమైన వారికి వైద్య సలహాలను, సూచనలను అందిస్తున్నారు. కాగా అటు ఎన్నికల ప్రచారంతో పాటు, ఇటు వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్న అరకు ఎంపీ అభ్యర్థి డా.తనూజరాణిని అరకు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలు అభినందిస్తూ గ్రామాల్లో ఘన స్వాగతం పలుకుతున్నారు.

## అనిత అమ్మకు మద్దతు తెలిపిన విశ్వబ్రాహ్మణ సంఘం

నక్కపల్లి, మే 8, ప్రభాతవార్త



టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి పాయకరావుపేట నియోజక వర్గం టీడీపీ బలపరిచిన అభ్యర్థి వంగలపూడి అనిత విజయానికి మా మద్దతు ఉంటాదని పాయకరావు పేట నియోజకవర్గంలో ఉన్న విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపారు. సోమవారం క్రిష్ లేఔట్ వద్ద అనితను మర్యాదపూర్వకంగా కలిసి ఈ విషయాన్ని స్పష్టం చేశారు. విశ్వబ్రాహ్మణలకు బీసీ డిక్లరేషన్ కల్పించిన సందర్భంలో ఎన్డీఏ కూటమికి కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. విశ్వబ్రాహ్మణ జిల్లా సంఘం తో కలిసి నియోజకవర్గంలో ఉన్న కోటవురట్ల, నక్కపల్లి, ఎస్.రాయవరం. పాయకరావుపేట మండలాల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అనిత కలిసి రాబోయే సార్వ త్రిక ఎన్నికల్లో పాయకరావుపేట నియోజక వర్గ విశ్వబ్రాహ్మణులు పూర్తిగా మీ గెలుపుకు సహకరిస్తామని సంఘం జిల్లా నాయ కులతోపాటు, జిల్లా అధ్యక్షులు మత్తుర్తి గంగారావు, ప్రధాన కార్యదర్శి చేబోలు సూరిబాబు, విశ్వ బ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎక్స్ డైరెక్టర్ కోటిపల్లి జేజి బాబు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి మత్తుర్తి మహేష్, రాష్ట్ర నాయకులు, పెద్దపాటి శరత్, పెదపూడి నరసింహాచారిమండల నాయకులు, కోసూరి శ్రీనివాసరావు, తంగేటి శివాజీ, కనితి మాణిక్యం, మునసుల రమణమూర్తి, నారాయణమూర్తి, విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు, నాయకులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

## రామచంద్రపురం గ్రామాల్లో రేగం ఎన్నికల ప్రచారం

హుకుంపేట, మే 8, ప్రభాతవార్త



అవ్వ తాతలను ఆదుకునే నాయకుడిని గుండెల్లో పెట్టుకోవాలని అరకు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి రేగం మత్స్యలింగం కోరారు. మండలంలో భీమవరం రామచంద్రపురం గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఇంటింటా పర్యటించి వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కోసం వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయలేని పథకాలను ప్రజలకు అందించి అవ్వ తాతల గుండెల్లో స్థిరమైన స్థానాన్ని పొందారని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రథమ ధ్యేయంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేయడానికి మనమందరం కృషి చేయాలని కోరారు. వైసిపి ప్రభుత్వం మీద తప్పుడు ప్రచారం చేస్తూ కల్లబొల్లి వాగ్దానాలు చేస్తున్న వారిని తమ గ్రామాల వద్ద కూడా రానీయవద్దన్నారు. మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గమ్మెలికొండ బాబు, అరకు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొండలరావు, మండల జెసిఎస్ కో-ఆర్డినేటర్ రామకృష్ణ, అరకు పార్లమెంట్ వైసిపి నాయకులు బత్తిరి రవి ప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి జనసేన పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

యలమంచిలి, మే 8, ప్రభాతవార్త



వైసీపీ నుండి జనసేన పార్టీలోకి వలసలు కొనసాగుతూ ఉన్నాయి. కూటమి అసెంబ్లీ జనసేన అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు బోద్దపు రాజ్‌కుమార్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సందర్భంగా గెలుపే ప్రాధాన్యంగా పనిచేస్తామని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆయనతో పాటు పలువురు జనసేన కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న 434 మంది ఎన్నికల అధికారులు



రంపచోడవరం, మే 8, ప్రభాతవార్త

ఈనెల 13న జరగ జరగబోవు సార్వత్రిక ఎన్నికలు నిర్వహించే అధికారులు సిబ్బంది వారికి నచ్చిన అభ్యర్థులకు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకున్నారని రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ స్కూల్లో ఎన్నికల విధులకు నియమించిన సిబ్బందికి, అధికారులకు పోస్టల్ బ్యాలెట్ నిర్వహిస్తున్న ప్రక్రియను రిటర్నింగ్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన 434 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడం జరిగిందని అదేవిధంగా ఇతర జిల్లాల నుండి 58 మంది, పాడేరు నుండి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ను ఉపయోగించుకోవడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి వారి అర్హతలు బట్టి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. తహశీల్దారులు ఏవి రమణ, కృష్ణజ్యోతి, నజీముల్లా, నాగమణి, నాగరాజు, సత్యనారాయణ, సత్య సులోచన, డిప్యూటీ తహశీల్దారులు శ్రీధర్, బి.రాజు, శివ, రవీంద్రబాబు, ఎ.సత్యనారాయణ, స్వామి, విశ్వనాథ్, సరిత, వీరభద్రరావు,బాలాజీ, వీరభద్రరావు, సీనియర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, ఎన్నికలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.


## ఎన్నికల ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయి..

### పార్లమెంటు సాధారణ పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్ద



పాడేరు, మే8, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని అరకు పార్లమెంటు నియోజక వర్గం సాదారణ పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్ద అన్నారు. ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు సంతృప్తి కరంగా ఉన్నాయని పేర్కొన్నారు. మన్యం పార్వతీ పురం కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారులు, సాలూరు, కురుపాం, పాలకొండ పాడేరు, అరకువ్యాలీ, రంపచోడవరం, పార్వతీపురం నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల అభ్యర్థులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్ల సహకారంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. రెండవ ర్యాండమైజేషన్ పూర్తి చేసారని బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు నంబర్లును సరిచూసుకోవాలని చెప్పారు. శాంతి భద్రతలను సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికలలో నిలబడ్డ అభ్యర్థులు బ్యాంకు చెక్కులు, ఆర్‌టిజిఎస్ ద్వారా చెల్లింపులు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడైనా ఘర్షణలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. సకాలంలో ఇవిఎంల పంపిణీ పూర్తి చేసి పోలింగ్ సిబ్బందిని తరలింపు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలను వేరే ప్రాంతాలకు తరలించిన గ్రామాలలో ఓటర్లకు ఓటు హక్కు వినియోగించు కోవడానికి రవాణా సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎటువంటి ఆటంకం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టామని వివరించారు. సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి తగిన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ భావనా పశిష్ట అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, వి.అభిషేక్, డి.ఆర్.ఓ, బి.పద్మాపతి, సి.పి.ఎం అభ్యర్థిపాచిపెంట అప్పల నరస భారత్ ఆదివాసీ పార్టీ అభ్యర్థి ఎం.రాజబాబు, స్వతంత్ర అభ్యర్థి ఎస్.బాలకృష్ణ పాల్గొన్నారు.



కోటవురట్ల మండలంలో వివిధ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్, పాయకరావుపేట అసెంబ్లీ అభ్యర్థి వంగలపూడి అనితల విజయాన్ని కాంక్షిస్తూ తన కుమారుడు ప్రచారంలో పాల్గొన్న దృశ్యం. ఆయనతోపాటు టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు జానకి శ్రీను ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

# నేడు టీడీపీ అధినేత చంద్రబాబు రాక

విశాఖపట్నం,మే 8 ప్రభాతవార్త:

ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గురువారం నగరానికి రానున్నారు. ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరిన ఆయన 10.35 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి పార్వతీపురం, కురుపాం, చీరుపల్లి బహిరంగసభలో పాల్గోవటానికి వెళ్ళతారు సాయంత్రం 5.10 గంటలకు తిరిగి విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి సీతమ్మపేట కూడలికి చేరుకుంటారు. 6 గంటల నుండి అక్కడ బహిరంగ సభలో పాల్గొంటారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వైసీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పిలుపు నిచ్చారు. బుధవారం 90వ వార్డులో సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో సీతారామరాజునగర్ కాల నీలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ... మనం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించాల న్నారు. ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ప్రజలతో మమేకమవ్వాలన్నారు. ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఈసందర్భంగా ఆయన కోరారు. సమావేశంలో వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద్‌ని గెలిపిస్తే ఐదేళ్లు మీతోనే ఉంటారు

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

మీ పిల్లలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కావాలంటే మరోసారి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని యలమంచిలి మున్సిపల్ చైర్మన్ విశాఖ డైరీ డైరెక్టర్ పిల్లా రమాకుమారి అన్నారు. జీవీఎంసీ 62వ వార్డు కార్పొరేటర్ పల్లా లక్ష్మణరావు ఆధ్వర్యంలో దుర్గా నగర్‌లో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రమా కుమారికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఒక్కసారి ఆనంద్ కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి అవకాశం కల్పిస్తే ఐదు సంవత్సరాల పాటు మీకు సేవలు అందిస్తారని తెలిపారు. వైసీపీ నేతలు గాని కార్యకర్తలు గాని ప్రజలకు పార్టీలకతీతంగా ఆనంద్‌సేవలు అందిస్తారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స ఝాన్సీకి తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. 62వ వార్డు అధ్యక్షులు బిశెట్టి గణేష్, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంశీకృష్ణకు మద్దతు తెలిపిన ముస్లింలు

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌కు మద్దతు ప్రకటించిన ముస్లీంలు అనంతరం వారు మాట్లాడుతూ కూటమి విజయానికి కృషి చేస్తామని వెల్లడించారు. 42వ వార్డు నాయకుడు అబ్దుల్ షఫీ మాట్లాడుతూ వాసుపల్లికి రెండుసార్లు అవకాశం ఇచ్చాము, ఉపయోగంలేదు ఈసారి వంశీకృష్ణకు మద్దతు ఇస్తున్నామన్నారు. అబ్దుల్ సలామ్ మాట్లాడుతూ పదేళ్ళు అవకాశం ఇచ్చాము అని తాము లీజుకు తీసుకున్న షాపులను వాసుపల్లి గణేష్ కుమార్ కూల్చివేశారు అని అన్నారు. మా కుటుంబాలు రోడ్డునపడ్డామని అన్నారు. మత్స్యకారుల బోట్లు కాలిపోయినప్పుడు వాసుపల్లి ఎక్కడ వున్నారని అని అన్నారు. ఈకార్యక్రమంలో అబ్దుల్ సలీం ఎండి హీరా అబ్దుల్ గఫార్ ముజీబి ఖాన్, ఎస్ కే హబీబ్ ఫహీం భాయ్ అబ్దుల్ రహీం మౌలానా బాయ్ సయ్యద్ సలీం అబ్దుల్ సమాద్, అన్ను సయ్యద్ ముస్తఫా ఎండి యాసీన్, ఎండి గౌస్ ఎండి వలి, రెహమాన్ ముంతాజ్ భాయ్, తదితర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# మీతోనే ఉన్న వ్యక్తిని ఆశీర్వదించండి

విశాఖపట్నం,మే 8, ప్రభాతవార్త

తనకు ఊహతెలిసినప్పటి నుండి మీతోనే ఉన్నవాడిని మీ ఆశీశులతోనే ఎమ్మెల్యే స్థాయివరకూ ఎదిగానని ఏ కష్టం వచ్చినా మీ ముందు ఉంటానని పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదీప్‌రాజ్ అన్నారు. ఎమ్మెల్యేగా గత ఐదేళ్ల పాటు అన్ని విధాలుగా మీకు సేవలు అందించానని కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో కూడా అందరికీ అందుబాటునే ఉన్నానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమాన్ని మీకు సక్రమంగా అందేలా చేశానని అభివృద్ధికి బాటలు వేశానని చెప్పారు. కులం... మతం...పార్టీలు ప్రాంతాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించాం మని మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తిరిగి ఆయనను ఆశీర్వదించాలని వైఎస్ఆర్‌సీపీ పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అభ్యర్థించారు. ఎన్నికల కోసం జతకట్టిన వలస పక్షులను ఓటుతో తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. జీవీఎంసీ 94వ వార్డు పరిధిలోని సుజాతనగర్, అప్పలనర్సయ్యకాలనీ , బంటకాలనీ,ముత్యమాంబకాలనీ ,గంగిరెడ్డికాలనీ ,సరిపల్లి,రవినగర్ ప్రాంతాల్లో మంగళవారం అదీప్‌రాజ్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో మహిళలు , యువకులు, అభిమానులు బ్రహ్మరథంపట్టారు. ప్రచార రథం పై యువకులు పూలు చల్లుతూ అభిమానం చాటుకున్నారు. సీఎం వైఎస్ జగన్ విడుదల చేసిన మేనిఫెస్టో మెరుగుపరిచిన నవరత్నాల నవరత్నాల పథకాల గురించి అదీప్‌రాజ్ ప్రజలకు వివరించారు. ప్రజారంజక పాలన అందించిన వైఎస్సార్‌సీపీ అదరించాలని కోరారు. ఈ నెల13 న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ..ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బలిపూడి భగవాన్ జయరాం, పార్టీ వార్డు ఇన్‌ఛార్జి జేసీబీ ప్రసాద్ , మాజీ ఎంపీపీ సబ్బవరపు ..., నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ అన్నంరెడ్డి అజయ్‌రాజ్, ఎంపీపీ చైర్మన్ కోడిగుడ్ల దేవసాంబ, పార్టీ నేతలు ఆదిరెడ్డి మురళి, యతిరాజుల నాగేశ్వరరావు, తామర్ల నర్సింగ్, రామకృష్ణ ,తిరుమల వినోద్, సంపత్ కార్తీక్ వర్మ, బల్లారాజు, బుజ్జి , బండి సత్తిబాబు, దాసరి సత్తిబాబు, శంకర్, ఆయా కాలనీల నుండి పెద్దలు మంది ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్వోలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఆర్వోలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ప్రధాన భూమిక పోషించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మల్లికార్జున పేర్కొన్నారు. సమయమనం..సమయస్ఫూర్తి పాటిస్తూ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఏ చిన్న తప్పు జరిగినా ఉపేక్షించేది లేదని అన్నింటికి వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఎన్నికల సన్నద్ధతపై ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు అంశాలపై ఆర్వోలకు దిశానిర్దేశం చేశారు. సెక్టోరల్ రూట్ అధికారులతో సమన్వయం వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస వసతులు కల్పించాలని పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు. చిన్నపాటి తప్పు కూడా జరగకూడనికి వీలు లేదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం నిర్లిప్తత కుదరదని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపైనా క్షుణ్ణంగా అవగాహన పెంపొందించుకోవాలని నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలని సూచించారు. పోలింగ్ కేంద్రం లోపల బయట కనీస వసతులు కల్పించాలన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు సహాయం అందించేలా ఎన్ఎస్ఎస్ ఎన్‌సిసి వాలంటీర్లను అందుబాటులో ఉంచుకోవాలనివీల్ చైర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అటు ఓటర్ల నుండి గానీ విధులు నిర్వహించే సిబ్బంది నుండి కానీ ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని ఆమేరకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని కోణాల్లో ఆలోచించి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఈవీఎంల తరలింపు పై సూచనలు చేశారు. ఓటర్ స్లిప్పులను నిర్ణీత సమయంలో అందజేయాలని చెప్పారు. పోలింగ్ రోజున ఓటర్లకు సహాయం అందించే విధంగా హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని బీఎల్వోలు అందుబాటులో ఉంచాలని చెప్పారు.ప్రతి పోలింగ్ కేంద్రం వెలుపల పోటీ చేసే అభ్యర్థులతో కూడిన పోస్టర్ ఓటరు గైడ్ పత్రాలను గోడకు అతికించాలని సూచించారు. విధులకు హాజరయ్యే వారికి తాగునీరు అల్పాహారం భోజనాలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్వోలు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్యూ లైన్లలో ఓటర్ల సంఖ్య ఎక్కువైతే ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిరసిదా పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. సాక్షం యాప్ ద్వారా సంప్రదించిన వృద్ధులు వికలాంగులకు వీల్ చైర్ ఏర్పాటు చేయాలని వాలంటీర్లను కేటాయించాలని చెప్పారు.

**పోలింగ్ రోజున, ముందు రోజు ప్రకటనలకు అనుమతి తప్పనిసరి**

పోలింగ్ ప్రక్రియకు 48 గంటల ముందుగానే సైలెంట్ పీరియడ్ అమల్లోకి వస్తుందని ఎలాంటి ప్రచారాలు నిర్వహించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈమేరకు ఆయా రిటర్నింగ్ సైలెంట్ పిరియడ్ లో భాగంగా నిలిపివేతుందని స్పష్టం చేశారు.అయితే పోలింగ్ రోజు పోలింగ్ కుముందు రోజున పత్రికల్లో ప్రచురించాలనుకునే ప్రకటనలకు తప్పకుండా ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆర్వోలు ఈ విషయన్ని గమనించాలని సూచించారు. సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె ఎస్ విశ్వనాధన్ వివిధ నియోజకవర్గాల ఆర్వోలు ఏఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అమరావతి రాజధానికి కట్టుబడి ఉంది

7వ పేజీ తరువాయి..

కాపిటల్ సిటీలు ఉంటాయని రాజధానులతో పాటుగా రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలియజేశారు. విశాఖపట్నం డవలప్‌మెంట్ చేయాలంటే ఐటీని అభివృద్ధి చెయ్యాల్సి ఉంటుం ది. అమరావతి రైతులు రాష్ట్రంకోసం స్వంత భూములు ప్రభుత్వం పై నమ్మకంతో ఇచ్చారని తెలిపారు. ఆనమ్మకాన్ని ఒమ్ముచేయకూడదని అన్ని రాజకీయ పార్టీలు అమరావతి ని ఒప్పుకున్నాయని అన్నారు. అనుకోకుండా ప్రభుత్వం మారితన తరువాత వైసీపీ పూర్తిగా దానిని మాట మార్చిందని అమరావతి ఇప్పుడు అభివృద్ధి చేయలేకపోయిందని అంతర్జాతీయంగా ఉండాలని విశాఖపట్నం కూడా బాగా అభివృద్ధి చెందుతుందని దాని వలన కూడా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిచెందుతుందని తోర్పడుతుందని ఆయన తెలిపారు. అమరావతి అభివృద్ధి చేయ్యలంటే నిధులు కావాలని ఆపరిస్థితుల్లో అభివృద్ధి జరగడం కష్టమౌతుందని ఈ ప్రభుత్వం అమరావతిని పూర్తిగా నాశనం చేయ్యాలని అనుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి రక్షించుకోవలసిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి, విజయవాడతోపాటు మరెన్ని సిటీలు కూడా అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు.

# ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేసే యత్నాలు దారుణం

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

ముస్లిం మైనార్టీలకు ప్రస్తుతం వర్తింప చేస్తున్న రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ కొన్ని పార్టీలు కూటములు ప్రకటించడం అత్యంత దారుణమని ఇటువంటి యత్నాలు చేస్తున్న వారిని ఎవరూ క్షమించరని విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబాటుతనంలో ఉన్న ముస్లిం మైనార్టీలకు మేలు చేసి వారి జీవన ప్రయాణాలను పెంచేందుకు దోహదం చేసేలా దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రిజర్వేషన్లును కల్పించారన ఇప్పుడు వాటికి విఘాతం కల్పించే యత్నాలు చేస్తున్న వారికి గట్టిగా బుద్ధి చెప్పాలని ఆమె పిలుపు నిచ్చారు. కులాలు మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికీ సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతులగా నిలిచి మరోసారి సీఎంను చేసుకోవాలని కోరారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ని న్యూకోలనీ లోని ఒక ప్రైవేటు హోటల్ బుధవారం నాడు జరిరగిన వివిధ మసీదులు ఇమాములు, మౌలానాల ఆతీ ్మయ సమావేశం లో ఆమె పాల్గొని మాట్లాడుతూ తాను గతంలో ఎంపీగా ఉన్నసందర్భంలో మక్కా నుంచి పవిత్ర జలాలు విమానాల్లో అనుమతించే విషయాన్ని పర్లామెంటులో ప్రస్తావించి అది ఆచరణ రూపం దాల్చడానికి క్రియాశీలకంగా పనిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం సమాజాన్ని విచ్చినం చేస్తూ రామ్ రహీమ్ గా కలిసిమెలిసి జీవించే మన సంస్కృతికి విఘాతం కలిగించేందకు ప్రయత్నిస్తున్న వారికి ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని అన్నారు. రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించిన పార్టీలకు మద్దతుగా కూటమిలో ఉన్న పార్టీలకు ఓటు వేస్తే తీరని అన్యాయం జరుగుతుందన్నారు. విశాఖ పరిపాలనా రాజధానిగా చేసుకుని పురోభివృద్ధి సాధిస్తే టూరిజం, పరిశ్రమలు ,విద్య, వైద్య ఇన్ఫ్రా , ఐటీ, సేవారంగం షిప్పింగ్ ఇలా ఎన్నో రంగాల్లో ఉత్తరాంధ్ర అగ్రగామిగా రూపొంది వేలాది మందికి ఉపాధి, ఉద్యోగ ఆవకాశాలు లభింస్తాయని అన్నారు. విశాఖను అభివృద్ధి చేసుకోవడానికి ఇంతకంటే మంచిఅవకాశాలు రావని, అందుకనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సి న అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. తనను అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్సీపీ మైనార్టీ విభాగపు నాయకులు ఫారూఖీ, మహ్మద్ నాసిర్, బర్కత్ అలీ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీల ప్రయోజనాలను కాపాడుతూ ఆ వర్గాల అభ్యున్నతికి పాటు పడుతున్న వైసీపీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అండగా ఉంటామని మసీదుల ఇమాములు మౌలానాలు హామీ ఇచ్చారు.

# వైసీపీలో యువత చేరడం శుభపరిణామం

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త




వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యువత చేరడం శుభపరిణామని విశాఖ ఉత ్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అన్నారు ఈమేరకు బాలయ్యశాస్త్రి లే అవుట్ వద్ద నున్న వైసీపీ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో జీవీఎంసీ 50వ వార్డుకు చెందిన పూజారి అమర్నాథ్ , 53వ వార్డు నుంచి స్టార్ యూత్ ఆధ్వర్యంలో పలువురు యువకులు కె కె రాజు సమక్షంలో వైసీపీలోకి చేరారు. పార్టీలో చేరిన యువతకు కె కె రాజు శాలువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో యువతకు అధిక ప్రాధాన్యతని ఇచ్చారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో వైసీపీ పారీటలో యువతకు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా కల్పించారు. ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, సీనియర్ నాయకులు జి వి రవిరాజు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల ఆత్మీయ సమావేశంలో ఝాన్సీ, కెకె రాజు

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

దొండపర్తి సింకా గ్రాండ్‌లో వైసీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫారుకీ ఆధ్వర్యంలో ముస్లిం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్సఝాన్సీ, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు హాజరయ్యారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలకు అన్ని రకాల పదవులలో సముచిత స్థానం కల్పించారని అన్నారు. కావునా ఈఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, కె వి బాబా, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ ఈ ఏడాది చందనోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పటిష్ట ఏర్పాట్లు కలెక్టర్ డా. మల్లికార్జున పేర్కొన్నారు. అంతరాలయ దర్శనాలు ఉండవని తేల్చిచెప్పారు. ఎలాంటి రాజకీయపరమైన ప్రోటోకాల్ కూడా ఉండబోదని స్పష్టం చేశారు. పోలీసు కమిషనర్ డా.ఎ. రవిశంకర్‌తో కలిసి స్థానిక కలెక ్టర్ వీసీ హాలులో బుధవారం సాయంత్రం న్విహించిన విలేకరుల సమావేశంలో మే 10న జరిగే లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవ వేడుకలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ వివరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టఏర్పాట్లు చేశామని అందులో భాగంగా 6 కిలోమీటర్లు మేర బారికేడ్లు వేశామని పేర్కొన్నారు. క్యూలైన్లలో భక్తుల రద్దీ ఎక్కవ కాకుండా కొన్ని చోట్ల హోల్డింగ్‌పాయింట్లు పెట్టామని తెలిపారు. భక్తులకు తాగునీరు అందించే నిమిత్తం 160 ప్రాంతాలను గుర్తించి అక్కడ చర్యలు చేట్టామన్నారు. క్యూ లైన్లలో ఎండ వేడిమి లేకుండా షామియానాలు ఏర్పాటు చేశామని సుమారు 29,500 మంది భక్తులకు సరిపడా షామియానాలు ఏర్పాటు చేశామని వివరించారు. టిక్కెట్లను స్కాన్ చేసేందుకు అనువుగా 10 స్కానర్లను సమకూర్చామని ,టిక్కెట్లరీ సైక్లింగ్ జరగకుండా చర్యలు చేపట్టామని హోలో గ్రామ్ ఏర్పాటు చేశామని చెప్పారు. లైన్లలో మధ్యలో ఎవరూ చొరబడకుండా మెన్లు ఏర్పాటు చేశామన్నారు. 250 బయోటాయిలెట్లు, 60 వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని వివరించారు. సుమారు లక్ష నుంచి లక్షాయాభై వేల వరకు భక్తులు రావొచ్చుని అంచనా వేశామని ఆ మేరకు పటిష్ట ఏరాట్లు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో సమన్వయంతో చందనోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. 10వ తేదీ ఉదయం 3.30 నుంచి 4.30 వరకు ధర్మకర్తల కు, జ్యుడిసియల్, దేవాదాయశాఖ అధికారులకు దర్శనాలు ఉంటాయని పేర్కొన్నారు. రూ.1000 ,రూ300, ఉచిత దర్శనాలు 3.30 గంటల నుంచే ప్రారంభమౌతున్నాయని సాయంత్రం 3 గంటల నుంచి 4 గంటల మధ్యలో సేవకులకు, 4గంటలనుంచి 5.30 గంటల నుంచి దర్శనాలు ఉంటాయని వారిని నీలాద్రి మెట్టు నుంచి పంపిస్తామని చెప్పారు. దర్శనాలు చేసుకొని వచ్చే భక్తులకు అన్నదానం కూడా ఉంటుందనీ పేరొ ్కన్నారు. ఏర్పాట్లును పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని దానిలో పది రకాల శాఖల అధికారులు ఉంటారని స్పష్టంచేశారు.

**రాజకీయ ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు ... కలెక్టర్**

చందనోత్సవం సందర్భంగా వచ్చే భక్తులను ప్రభావితం చేసేలా ప్రచారాలు చేస్తే గనుక సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని విలేకులసమావేశంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున హెచ్చరించారు. మతపరమైన ప్రాంతాల్లో ఎలాంటి రాజకీయ ప్రచారాలు చేయకూడ దని అలా కాకుండా ఎవరైనా మితిమీరి ప్రవర్తిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. క్యూ లైన్లు వద్ద గానీ భక్తులు వేచి ఉండే వద్దగానీ ఎవరూ ఎలాంటి ప్రచారాలు చేయరాదని స్పష్టం చేశారు. దీని పర్యవేక్షించేందుకు అనువుగా ఎంసీసీ బృందాలపే అక ్కడ నియమిస్తామని పేర్కొన్నారు.

**ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రత్యేక చర్యలు: సిపి**

గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని పోలీసు కమిషనర్ డా.ఎ రవిశంకర్ పేర్కొన్నారు. విజయనగరం , శ్రీకాకుళం, హనుమంతువాక వైపు నుంచి వచ్చే వారికి న్యూ గోశాల, వేపగుంట, గోపాలపట్నంవైపు నుంచి వచ్చే వారికి పాత గోశాల వైపు పార్కింగ్ స్థలాలను గుర్తించి చర్యలు చేపట్టామన్నారు. కొండ దిగువన , కొండపైన రెండు పోలీసు కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఎక్కడిక్కడ సీపీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోలు చేసుకోకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. సుమారు 2 వేల మంది పోలీసు సిబ్బందిని విధుల నిమిత్తం కేటాయించామన్నారు. భక్తులను కొండపైకి తీసుకెళ్లేందుకు దిగువకు తీసుకొచ్చేందుకు 50మిని, 40 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఒక వైపు నుంచి వెళ్లేందుకు మరో వైపు నుంచి వచ్చేందుకు వీలుగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. చంద్రనోత్సవ ఏర్పాట్లును పర్యవేక్షించేందుకు సీనియర్ పోలీసు అధికారులను నియమించామని వివరించారు.

# నూకాలమ్మ తల్లి సాక్షిగా... అభివృద్ధి పనులు చేస్తా

రాజవొమ్మంగి, మే 8, ప్రభాతవార్త




నూకాలమ్మ తల్లి సాక్షిగా తాను గెలుపొంది ప్రమాణం చేసిన వెంటనే రాజవొమ్మంగి మండలంలో పలు అభివృద్ధి పనులు చేస్తానని అరకు పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత అన్నారు. బుధవారం చెరుకుంపాలెం, జెడ్డంగి, సింగంపల్లి, వట్టిగడ్డ, తంటికొండ, దూసర పాము, రాజవొమ్మంగి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం పాగింది. టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నుండి భారీ స్థాయిలో పార్టీల శ్రేణులతో ప్రచారం పాల్గొన్నారు. రాజవొమ్మంగిలో జరిగిన కార్యక్రమంలో గీత మాట్లాడుతూ రాజవొమ్మంగి మండల ప్రజల ఆరాధ్య దేవత అయిన నూకాలమ్మతల్లి సాక్షిగా మండలంలో గల రాజవొమ్మంగి శాంతినగర్ బ్రిడ్జ్, కిర్రాబు ఆనకట్ట, వయ్యాడ.. పోతురాజులు బాబు గండి వరకూ అటవీమార్గం గుండా రహదారి వంటి పలు సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈనెల 13 తేదీన జరిగే ఎన్నికల పోలింగ్‌లో తనకు కమలం పువ్వు గుర్తు, ఉమ్మడి అభ్యర్థి అయిన మిరియాల శిరీషాదేవికి సైకిలు గుర్తుపై ఓట్లను వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని గీత ఓటర్లుకు కోరారు. అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, టిడిపి మండల అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జనసేన మండల అద్యక్షులుబొదిరెడ్డి త్రిమూర్తులు, బిజెపి మండల అద్యక్షులు తాము సూరిబాబు, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చందనోత్సవం నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

## ఆర్టీసీ, మినీ బస్సులు తప్ప ఇతర వాహనములు కొండమీదకు అనుమతించబడవు - అత్యవసరం అయితేనే ఓల్డ్ గోశాల నుంచి అడవివరం వరకు ప్రయాణం చేయండని సూచనలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




సింహాచలం దేవస్థానం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి చందనోత్సవము సంద ర్భంగా పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధిం చారు. చందనోత్సవం సందర్భంగా రూ. 300లు, ఉచిత దర్శనానికి వెళ్లేవారు శొంఠి యం వైపు నుంచి వచ్చు వాహనదారులు అందరికీ అడవివరం జంక్షన్‌లో గల వెంక టాద్రినగర్ పార్కింగ్ ప్లేసులలో వద్ద ఆటో లకు, కార్లకు, టూవీలర్లకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేసారు. వారి వాహనములను నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకొని అడవివరం జంక్షన్ వద్ద దేవస్థానం వారు ఏర్పాటు చేసిన బస్సు హొల్డిం గ్ పాయింట్‌లలో వుండి ఉచిత బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను. శొంఠ్యాం వైపు నుంచి వచ్చే భారీ వాహనములకు అడివివరం వైపు ప్రవేశము లేదు కనుక సత్తరవు లేదా ఆనం దపురం మీదుగా వెళ్ళవలెను.అడవివరం జంక్షన్ వద్ద విశాలమైన రోడ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఉన్నందున భక్తులు సాధ్యమైనంత వరకు అడవివరం జంక్షన్ చేరుకోవలసినదిగా పోలీసులు విజ్ఞప్తి చేశారు. హను మంత వాక వైపు నుండి ఆటోలలో, కార్లలో, టూ వీలర్‌లపై వచ్చే రూ.1000లు, రూ.1500లు టికెట్ల వాళ్ళతో పాటుగా అన్ని వాహనములలో వచ్చిన వారు కృష్ణాపురం న్యూ గోశాల వద్ద పార్క్ చేసుకొని న్యూ గోశాల వద్ద ఏర్పాటు చేసిన ఏసీ బస్సులలో దర్శనానికి వెళ్ళవలెను.కారులలో, ఇతర వాహనలలో వచ్చి రూ. 300లు దర్శనానికి, ఉచిత దర్శనానికి వెళ్ళేవారు న్యూ టోల్ గేటు వద్ద బీఆర్టీసీ రోడ్‌లో, న్యూ టోల్ గేట్ దగ్గరలో కార్‌లను, ద్విచక్ర వాహనాలను బిసి వెల్ఫేర్ స్కూల్ గ్రౌండ్‌లో పార్క్ చేసుకొని న్యూ టోల్ గేట్ దగ్గరలో గల బస్సు హొల్డింగ్ పాయింట్ లలో దేవస్థానం ఏర్పాటు చేసిన ఉచిత బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను.హనుమంతవాక వైపు నుంచి పెందుర్తి, గోపాలపట్నం వైపు వెళ్లే భారీ వాహనములు అడవివరం వైపు నుంచి రాకుండా ఆనందపురం నుంచి లేదా మద్దిల పాలెం, ఎన్ఏడి వైపు నుంచి వెళ్ళవలెను. భక్తులు వాహనములు మాత్రమే హనుమతువాక నుండి అను మతించబడును. రు.1000లు, రు.1500లు టికెట్లు వాళ్ళందరూ సిటీ నుంచి హనుమంతవాక వైపు మీదుగా ఆరిలోవ, పైనాపిల్ కాలనీ మీదగా కృష్ణాపురం న్యూ గోశాల వద్దకు వచ్చి న్యూ గోశాల వద్ద ఏర్పాటు చేసిన కార్ల పార్కింగ్ ప్రదేశం లో కార్లు పార్కింగ్ చేసుకొని అక్కడనుండి వారికి దేవస్థానం వారు ఏర్పాటు చేసిన రు.1000లు, రు.1500లు టికెట్లు గల వారికీ కేటాయించిన ఏసీ బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను. దర్శనం అనంతరం అవే ఏసీ బస్సులలో తమ పార్కింగ్ ప్రదేశాలకు చేరుకుని తమ తమ వాహనాలలో హనుమంతవాక మీదుగా వెళ్ళవలెను. గోపాలపట్నం వైపు నుండి వచ్చే రు.1000లు రు:1500లు టికెట్లు వాళ్ళ వాహనాలను శ్రీనివాస నగర్‌లో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో వారి వాహనాలను పార్కింగ్ చేసి వారికి దేవస్థానం వారు ఏర్పాటు చేసిన రు.1000లు, రు.1500లు టికెట్లు గల వారికీ కేటాయించిన ఏసీ బస్సులలో ప్రయాణం చేసి కొండ పైకి వెళ్ళవలెను. దర్శనం అనంతరం అవే ఏసీ బస్సులలో తమ పార్కింగ్ ప్రదేశాలకు చేరుకుని తమ తమ వాహనాలలో గోపాలపట్నం మీదుగా వెళ్ళవలెను. గోపాలపట్నం వైపు నుండి వచ్చే రు.300లు, ఉచిత దర్సనంకు వచ్చే కార్ లు వారికీ ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో సాయినగర్, బీఆర్టీఎస్ సెంటర్ రోడ్‌లో గల కార్ పార్కింగ్ స్థలం లో కార్‌లను వారి వాహనాలను పార్కింగ్ చేసుకొని వారికి దేవస్థానం వారు ఓల్డ్ గోశాల వద్ద కేటాయించిన ఉచిత బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవ లెను. దర్శనం అనంతరం బస్సులలో తమ పార్కింగ్ ప్రదేశాలకు చేరుకుని తమ తమ వాహనాలలో వేపగుంట మీదుగా వెళ్ళవలెను. సబ్బవరం, పెందుర్తి, వేపగుంట వైపు నుండి వచ్చే రు.300లు, ఉచిత దర్సనంకు వచ్చే కార్‌లు వారికీ ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో సాయి నగర్ 1 నుండి 5 పార్కింగ్ స్థలంలో వారి వాహనాలను పార్కింగ్ చేసుకొని వారికి దేవస్థానం వారు ఓల్డ్ గోశాల వద్ద కేటాయిం చిన ఉచిత బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను. దర్శనం అనంతరం బస్సులలో తమ పార్కింగ్ ప్రదేశాలకు చేరుకుని తమ తమ వాహనాలలో వేపగుంట మీదుగా వెళ్ళవలెను. వేపగుంట నుండి వచ్చే ద్విచక్ర వాహనదారులు సింహపురి కాలనీ బస్సు స్టాప్ వెనుక వైపు గల మామిడి తోటలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో వారి ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేసుకోవలెను. గోపాలపట్నం నుండి వచ్చే ఆటోలకు సింహాచలం వైపు వెళ్ళడానికి అనుమతిలేదు. వారు వేపగుంట మీదుగా అప్పన్న పాలెం చేరుకొని, అప్పన్నపాలెం వద్ద యూ టర్న్ తీసుకొని అప్పన్నపాలెం నుండి వేపగుంట వైపు వెళ్ళే బీఆర్టీఎస్ సెంటర్ రోడ్‌లో పార్కింగ్ చేసుకోవలెను. సింహాద్రి హాస్పిటల్ వద్దకు మధ్యనుండి వచ్చిన ఆటోలను సింహాద్రి హాస్పిటల్ వద్ద గల కట్ ఆఫ్ పాయింట్‌లో ఆపి అప్పన్నపాలెం వైపు రోడ్‌లో వెళ్ల మని చెప్పవలెను. అప్పన్నపాలెం వద్ద భక్తులను దింపి ఆటో వాళ్ళు వారికీ కేటాయంచని పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేసుకోవలెను. అక్కడనుండి భక్తులు దేవేస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల లో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను. గోపాలపట్నం నుండి వచ్చే టూవీలర్ వాహనదారులు ఓల్డ్ గోశాల వద్ద ఈఓ ఆఫీస్ ప్రక్కన ఏర్పాటుచేసిన టూ వీలర్ ఎంట్రీ పాయింట్ నుండి ప్రవేశించి, కె కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నుండి శ్రీదేవి కాంప్లెక్స్ వరకు ఏర్పాటు చేసిన టూ వీలర్ ఎంట్రీ పాయింట్‌లో పార్కింగ్ చేసుకొని దేవేస్థానం వారు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను. చందనోత్సవం సందర్భంగా ఈనెల 10న సబ్బవరం, పెందుర్తి, వేపగుంట వైపు నుండి, గోపాలపట్నం వైపు నుండి సింహాచలం మీదుగా హనుమంతవాక వెళ్ళవలసిన వాహన దారులు అందరూ కూడా దయచేసి ఎన్ఏడి, తాటిచెట్లపాలెం, మద్దిలపాలెం మీదగా ప్రయాణించవల సిందిగా కోరుచున్నాము. అనకాపల్లి, పాడేరు జిల్లా వాసులు సబ్బవరం, కొత్తవలస వైపు నుండి వాహ నాలలో వచ్చే భక్తులు వేపుగుంట మీదుగా సింహపురి కాలనీ బస్సు పాయింట్ వద్దకు గాని ఓల్డ్ గోశాల బస్సుపాయింట్ వద్దకు గాని చేరుకోనవలెను. చందనోత్సవం సందర్భంగా విధులకు హాజరు అయ్యే పోలీసు, అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది ద్విచక్ర వాహనాలు కొండ దిగువన గల సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్ గ్యారేజీ గ్రౌండ్ వద్ద కేటాయించబడిన ప్రత్యేక పార్కింగ్ ప్రదేశములలో నిలుపుకొని ఆన్ డ్యూటీ ఉద్యోగులకు నియమింపబడిన ఆర్టీసీ బస్సులలో కొండ మీదకు చేరుకోవలెను. కొండ మీదకు ద్విచక్ర వాహనములు అనుమతించబడవు. 4 వీలర్‌పై వచ్చే అన్ని శాఖల వారు సింహాచలం తొలిపా వంచ వద్ద గల టాక్సీ స్టాండ్‌లో కార్లు పార్కింగ్ చేసుకోవలెను. వారు కూడా ఆన్ డ్యూటీ ఉద్యోగులకు నియమింపబడిన ఆర్టీసీ బస్సులలో కొండ మీదకు చేరుకోవలెను. భక్తుల కొరకు దేవస్థానము వారు ఏర్పాటుచేసిన ఆర్టీసీ, మినీ బస్సులు తప్ప మరియే ఇతర వాహనములు చందనోత్సవం సందర్భంగా కొండమీదకు అనుమతించ బడవు. ప్రత్యేక వీఐపిలు కలిగిన వాహనాలు తప్ప ఇక ఏ ఇతర వాహనములు కొండపైకి అనుమతించ బడవు. సింహాచలం పరిసర ప్రాంతంలో నివసించే ప్రజలందరూ ఈనెల 10న అత్యవసరం అయితే తప్ప, వాహనములలో కొండ దిగుభాగమున అనగా ఓల్డ్ గోశాల నుంచి అడవివరం వరకు ప్రయాణం చేయవద్దని పోలీసులు సూచిస్తున్నారు. అత్యవసరం అయినప్పుడు తమ ఆధార్ కార్డు పోలీసులకు చూపించి ప్రయాణం చేయవచ్చును.

# సైబర్ క్రైం ల్యాబ్‌తో భారీ ప్రయోజనం

## విశాఖ పోలీసుల నుండి ఎంతో నేర్చుకోవాలి -సైబర్ ఇన్వెస్టిగేషన్ ల్యాబ్‌ను ప్రారంభించిన పోర్టు ట్రస్ట్ చైర్మన్ అంగముతూ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగర పోలీసు కమిషనరేట్ నందు విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ సిఎస్ ఆర్ నిధుల క్రింద విడుదల చేసిన ఆర్థిక నిధులతో నూతనముగా ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్ సెం టర్ ఆన్ సేఫ్టీ (సైబర్ ఇన్వెస్టిగేషన్ ల్యాబ్)ను పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ సమక్షంలో పోర్టు ట్రస్ట్ చైర్మన్ డా.ఎం.అంగముతూ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పోలీసు శాఖకు పోర్టు మంజూరు చేసిన నిధులను సమర్థవంతంగా, ప్రజలకు పూర్తిగా సహాయ పడేలా ఉందన్నారు. ఇక్కడ మొత్తం సందర్శించిన తరువాత సిపిని, విశాఖపట్నం పోలీసు శాఖను అభినందించడంతో పాటుగా ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖపట్నం 5 మిలియన్ల పైగా జనాభా కలిగి ఉండి, బీచ్‌లతో, ఇండస్ట్రీలతో, పోర్టులతో, నేవల్ కమాండ్‌తో నిత్యం ఎంతో రద్దీగా, అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చెంది ఉందన్నారు. ఇంత పెద్ద నెట్వర్క్ ఉన్న నగరానికి, ప్రజలకు ఖచ్చితముగా ఈ సైబర్ క్రైం ల్యాబ్ గొప్ప ఆస్తిగా ఉంటుందన్నారు. ఈ సైబర్ క్రైం ప్రాజెక్టు ద్వారా పౌరులందరూ భారీగా ప్రయోజనం పొందుతారని, నగర సాంకేతికత, సమర్థత, ఇతర ప్రయోజనాల కొరకు నగర పోలీసు శాఖకు కార్యక్రమానికి ముందు సీపీ పోర్టు చైర్మన్‌కి నగర పోలీసుశాఖ అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ నగర శాంతి భద్రతలు పర్యవేక్షిస్తున్న తీరును ప్రత్యక్షముగా చూపించారు. నగర పోలీసు శాఖలో సీపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసి విజయవంతముగా నిర్వహిస్తున్న ఎగైల్ ఆప్ వినియోగం, తక్షణం సంఘటన జరిగిన ప్రాంతంలో అందుబాటులో ఉండే పోలీసులకు వెంటనే నోటిఫికేషన్ ద్వారా వివరాలు తెలియజేసి సదరు ప్రాంతానికి సత్వరం చేరుకునే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. సీపీ ఆదేశాలతో నూతనముగా ఏర్పాటు చేసిన బాడీ వార్న్ కెమెరాల మానిటరింగ్ విధానం వివరించి స్వయముగా కంట్రోల్ రూం నుండి నగరంలోని అవసరమైన ప్రాంతాల వద్ద బాడీ కెమెరాలు వినియోగిస్తూ రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తున్న విధానం చూపించారు. సీపీ దివ్యాంగుల కోసం ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన డి.డి.ఎస్(దిశా దివ్యాంగ్ సురక్ష) హెల్ప్ లైన్‌నూ అది దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తున్న విధానాన్ని వివరించారు. కమాండ్ కంట్రోల్ రూం నుండి ముఖ్య ప్రాంతాలను పర్యవేక్షిస్తున్న తీరును చూపించారు. అనంతరం కమిషనరేట్ సమావేశమందిరంలో సమావేశమై మొదటగా జాయింట్ సిపి ఫకిరప్ప మాట్లాడుతూ పోర్టు చైర్మన్‌కి నగర పోలీసు శాఖ నుండి అభినందనలు తెలియజేశారు, ముఖ్యముగా నగరంలో ఫేక్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్స్, ఫేక్ ఫెడ్ ఎక్స్ ఫ్రాడ్, ఇతర సైబర్ క్రైం రూపంలో అనేక సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. వాటిలో ఎంతో భారీ మొత్తంలో నగదు పోతున్నా, రికవరీ మొత్తం చాలా తక్కువగా ఉంటుందని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని, ముఖ్య అతిథి విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ చైర్మన్ డా.ఎం.అంగముతూ చేతుల మీదుగా పోలీస్ఏ కమిషనర్ రవి శంకర్ సమక్షంలో “హ్యాండ్ బుక్ ఆన్ కరెంట్ సైబర్ క్రైమ్స్ “పుస్తకాన్ని విడుదల చేశారు. సిపి రవిశంకర్ మాట్లాడుతూ పోర్టు చైర్మన్ సి.ఎస్.ఆర్ నిధుల క్రింద నగర పోలీసు శాఖకు నిధులు మంజూరు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు.

# చింతపల్లి వారపు సంతలో ఎంపి అభ్యర్థి గీత, కూటమి అభ్యర్థులకు మద్దతు ప్రచారం

## మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం : బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక

పాడేరు(చింతపల్లి)మే8, ప్రభాతవార్త



ఎన్డీఏ కూటమి అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపు ఖాయం అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి రవికుమార్ పెనుమాక అన్నారు. శుక్రవారం ఆయన చింతపల్లి మండలం చింతపల్లి వారపు సంతలో బీజేపీ ఎంపి గీత, బిజెపి, జనసేన టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా సంతలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, లకే స్వాతితో కలసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, విద్యుత్ చార్జీల పెంపు,చెత్త పన్ను బస్ చార్జీలు పెంపు వంటివి రాష్ట్రంలో ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు వైసీపీ ప్రభుత్వం పై అని ఎన్డీయే కూటమి తప్పక విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని కూటమి ప్రభుత్వం వస్తే ఎన్డీఏ మేనిఫెస్టో లో స్పెషల్ డిఎస్సీ మొదటి సంతకం చేస్తారని, నిరుద్యోగులకు 3000 వేల రూపాయల నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం, దివ్యాంగులకు రూ.6వేలు పింఛన్, వృద్ధులకి రూ.4వేలు పింఛన్, ప్రతీ గృహిణికి నెలకు రూ.1500 అదేవిధంగా ప్రతీ చదువుకునే విద్యార్థులకు ఏడాదికి రూ.15 వేలు, ఎంతమంది ఉన్నా ఇస్తారని రైతులకు రూ.20వేలు ఇవ్వనుందని 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నారు అని ప్రతీ గ్రామ వాలింటర్‌కు రూ.10వేలు ఇస్తారని, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు ఇస్తామని తెలిపారు ఇది ఉమ్మడి మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను అమలు చేస్తారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి చెయ్యాలి అనుకుంటే ఎన్డీయే కూటమి అభ్యర్థులు ను కమలం గుర్తుకు, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దులపల్లి సుజీవ్ కుమార్, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రమణ తదితరులు వారపు సంతలో ప్రచారం నిర్వహించారు.

# జీవో నెం.3 రిజర్వేషన్ రద్దు చేసి ఆదివాసీల ఉద్యోగ ఉపాధి అవకాశాల్ని నిర్వీర్యం

## పాడేరు రోడ్ షోలో సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్

పాడేరు, మే 8,ప్రభాతవార్త



జీవో నెం.3 రిజర్వేషన్ రద్దు చేసి ఆదివాసీల ఉద్యోగ ఉపాధి అవకాశాల్ని నిర్వీర్యం అవుతున్న నిర్లక్ష్యంగా ఉన్న పాలకపక్ష పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ పిలుపునిచ్చారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో బుధవారం ఇండియా కూటమి పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో ఆమె సిపిఎం రాష్ట్ర నేతలు నరసింగరావు లోకనాథంతో కాంప్లెక్స్ రోడ్డు నుంచి సినిమాలు సెంటర్ మీదుగా అంబేద్కర్ జంక్షన్ వరకూ ర్యాలీగా నడుచుకుంటూ వచ్చారు. కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ పార్టీల నాయకులు కంకిపాటి వీరన్నపడాల్ వంతాల కృష్ణరావు కుర్ర సూరిబాబు కూడా సింహాచలం ఎస్.గంగరాజు, కాంగ్రెస్ నాయకులు కూడా సింహాచలం, నాయకులు పాల్గొన్నారు.

# పొత్తుల పార్టీలు మనకు వద్దు.. పథకాలు ఇచ్చే వైసీపీ పార్టీ ఏ ముద్దు

## జగనన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు, ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజ రాణి సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు -తుంపాడ టిడిపి సర్పంచ్ వైసిపిలో చేరిక

పాడేరు, మే 8, ప్రభాతవార్త



వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు ప్రచారంలో భాగంగా వంతడా పల్లి తుంపాడ, కుజ్జెలి, లగిసపల్లి, పంచాయితీ పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో బుధవారం పాల్గొన్నారు. జగనన్న సంక్షేమ పథకాలు రాష్ట్ర పరిపాలన చూసి ఆకర్షితులై వైసిపి పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు సమక్షంలో చేరిన తుంపాడ పంచాయతీ టీడీపీ స్థానిక సర్పంచ్ తమర్బ సూర్యకాంతం, గొర్రెల గొంది గ్రామం బీజేపీ పార్టీ వార్డు సభ్యులు ముడవ బుజ్జి బాబు, బంట్రోత్ పుట్టు గ్రామం నుండి జనసైనికులు, కూటమి పార్టీ కార్యకర్తలు అడప గోపాల్ నాయుడు, ఎ.కుమార్ నాయుడు, ఎ.శ్రీని వాస్‌నాయుడు, ఎ.ప్రేమ్ కుమార్‌నాయుడు, మూడవ భాస్కరరావు, సాలేబు సింహాచలం, పెట్టేల సింహాచలం, సొర్ద వెంకట్, ఎస్.సత్య రావు, డి.నాగేశ్వర రావు, సొర్ద శోభన్‌బాబు, చెండా పూర్ణారావు, దుప్ప రవికుమార్, ఎస్ నవీన్ కుమార్, దుప్ప వెంకటస్వామి, సిహెచ్.తిరుపతిరావు, డి.నాగరాజు, గోపాల కృష్ణ వారితో పాటు సుమారు 150 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశ్వేశ్వర రాజుకి సంపూర్ణ మద్దతుతో పార్టీలోకి చేరారు, వారికి కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్గన్న దొర, ఎఎంసి చైర్మన్ కుతాంగి సూరిబాబు, డిఎబి చైర్మన్ మినుములు సరస్వతి, ప్యాక్స్ చైర్మన్ లకే రామ సత్యవతి, వైస్ ఎంపీపీ కుంతురు కనకాలమ్మ, స్థానిక సర్పంచ్ గబ్బడి చిట్టిబాబు, మాదెల రమణమ్మ, వనుగు బసవన్న దొరా, స్థానిక ఎంపీటీసీలు కుంతురు నరసింహ మూర్తి, లకే రామక్రిష్ణ పాత్రుడు, పలు పంచాయితీల సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు వార్డు సభ్యులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్ఎస్‌కు ఎంపిక అయిన కృష్ణ చైతన్య

మాధవధార, మే 8, ప్రభాతవార్త



ఈ రోజు విడుదల అయిన ఐఎఫ్ఎస్ ఫలితాలలో ఐఎఫ్ఎస్ (ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్)కు సింగూరు కృష్ణ చైతన్య ఎంపిక అయ్యాడు. ఈ ఫలితాలలో ఆల్ ఇండియా 83వ ర్యాంక్ సాధించారు. కృష్ణ చైతన్య ప్రస్తుతం ఈపిఎఫ్ఓ డిపార్ట్‌మెంట్‌లో అకౌంట్స్ ఆఫీసర్‌గా విశాఖపట్నం లో పనిచేస్తున్నారు. కృష్ణ చైతన్య సొంత ఊరు సరుబుజ్జి మండలం కూనజమ్మన్నపేట. ఇతని తండ్రి సింగూరు రంగనాయకులు ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. తల్లి మీనాకుమారి గృహిణి.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న గంట తనయుడు రవితేజ

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారంలో గంట తనయుడు రవితేజ ముందుకు దూసుకుపోతున్నారు. విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం టి.నగరప్పాలెంలో తన తండ్రి ప్రచార బాధ్యతలలో భాగంగా ఇంటింటి ప్రచారాన్ని గంటా రవితేజ ముమ్మురం చేశారు. ఇంటింట ప్రచారంలో రవితేజకు మహిళలు పెద్ద ఎత్తున హారతులు పట్టి నీరాజనాలు పలికారు. యువకులు ప్రచారంలో అదరహో అనిపించారు. ఇంటింటికి కరపత్రాలు పంచుతూ కూటమి మేనిఫెస్టో, నియోజకవర్గ మేనిఫెస్టో లను వివరించారు అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థులైన తన తండ్రి గంటా శ్రీనివాసరావుతో పాటు శ్రీభరత్‌లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గంటా రవితేజ మాట్లాడుతూ తెదేపా జనసేన భాజపా కూటమి మేనిఫెస్టో ప్రజలందరికీ మేలు చేసే విధంగా ఉందన్నారు. ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి రెండు కళ్ళలో ముందుకు తీసుకెళ్లే బాధ్యతను తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు తీసుకున్నారన్నారు. ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం హయాంలో రాష్ట్రం గాడి తప్పిందన్నారు. పాలనను గాడిన పెట్టాలంటే సమర్థవంతమైన నాయకుడు అవసరమన్నారు. ఆ నాయకుడు చంద్రబాబే అన్నారు. లోటు బడ్జెట్ సమయంలోనే రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్లలా సాగించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రచారంలో తెదేపా నాయకులు పొట్నూరు రామ, లక్ష్మణులు, పూసర్ల రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు దువ్వు సురేష్, మాజీ ఎంపీటీసీ పొట్నూరు చిట్టిబాబు, నాయకులు తమ్మిన రాము, కోరాడ సూరిబాబు, కోరాడ అప్పారావు కోరాడ రామకృష్ణ, పళ్ళ రామారావు అప్పారావు, జనసేన నాయకులు. రాజిగిరి సురేష్, కొండబాబు, నానాజీ, కార్యక్రరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్ కోసం ఎన్డీఏను గెలిపించండి : మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మే 8, ప్రభాతవార్త



రాష్ట్ర భవిష్యత్ కోసం ఎన్డీఏను గెలిపించాలని మాజీ మంత్రి, నర్సీపట్నం ఎన్డీఏ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. బుధవారం నాతవరం మండలం ఎంబి.పట్నం, శరభవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో చదువు కున్న పిల్లలకు ఉద్యోగాలు లేవన్నారు. ఎన్నికల్లో ఆలోచన చేసి ఎన్డీఏకు ఓటు వేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాల వల్ల పేదలకు ఎంతో లబ్ధి చేకూ రుతుందన్నారు. ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంత మంది పిల్లలకు ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తారన్నారు. 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 అందజేయడం జరుగుతుందన్నారు. సామాజిక పింఛన్లు రూ.4వేలు చేస్తారన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఏకమయ్యాయన్నారు. అనంతరం గ్రామానికి చెందిన 40వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరందరికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే బోళెం ముత్యాలపాప, జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, మాజీ ఎంపిపి సింగంపల్లి సన్యాసిదేముడు, మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, మండల పరిషత్ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, బాపన్నాయుడు, కిల్లాడ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జివలస గ్రామంలో గంటా విస్తృత ప్రచారం

## ప్రచారంలో పాల్గొన్న ప్రముఖ సినీనటి నమిత

భీమునిపట్నం, మే 8, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా అభివృద్ధి పథంలో నడిపి స్తానని భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీని వాసరావు తెలిపారు. ప్రచార పర్యటనలో భాగం గా మండలములో మజ్జివలస, మజ్జిపేట గ్రామా లలో పర్యటించారు. ప్రతి గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయా గ్రామాలలో డప్పు వైద్యాలతో మహిళల కోలాటాలతో గజమాలలతో స్వాగతించారు. ఈ సందర్భంగా భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అదేవిధంగా భారీ మెజార్టీతో నన్ను గెలిపిస్తే రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనతో రాష్ట్రం అన్ని విధాల ఆర్థికంగా నష్టపోయిందని విపరీతమైన దోపిడీ పెరిగిపోయినదని పేదవాడు బతకాలంటే కష్టంగా ఉందని పేదవాడు ఇల్లు కట్టాలన్న ఇసుక నుండి సిమెంట్ వరకు విపరీతమైన రేట్లు పెరిగిపోయి పేదవాడ అప్పుల్లో కూరుకుపోతున్నాడని పేదవాడు మరల మెరుగైన జీవితం పొందాలంటే రాష్ట్ర ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడుని గెలిపించాలని అప్పుడే మన రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందు తుందని పెట్టుబడులు వస్తాయని నిరుద్యోగ సమస్య లేకుండా పోతుందని రాజధాని లేని రాష్ట్రానికి రాజధాని వస్తుందని తెలిపారు తెలుగుదేశం ప్రవేశపెట్టబోయే 6 గ్యారంటీల పథకాల ఆవశ్యకతను అవ లంబనను ప్రత్యేకించి ప్రజలకు వివరించారు తల్లికి వందనము కింద ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికీ వస్తిస్తుందని సంవత్సరానికి రూ.15వేలు వస్తాయని ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ ఫ్రీగా వస్తాయని రైతులకు పెట్టుబడి కింద రూ.20 వేలు ప్రభుత్వమే ఇస్తుందని నిరుద్యోగ భృతి రూ.3వేలు వస్తుందని ఆర్టీసీల్లో మహిళలకు ఫ్రీ సదుపాయం ఉంటుందని వృద్ధులకు పెన్షన్ రూ.4వేలు వికలాంగులకు రూ.6వేలు పెన్షన్ వస్తుందని వీటన్నిటితో పాటు ఉచిత ఇసుక విధానంతో పేదవాడు ఇంటి నిర్మాణం కలలో సాకారం చేసుకుంటాడని శాంతి భద్రతల నెలకొల్పాలన్న మన ఆస్తులను కాపాడుకోవాలని తెలుగుదేశం పార్టీని గెలిపించాలని తద్వారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయాలని అప్పుడే అన్ని రకాలుగా రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని తెలిపారు కావున మీరం దరూ ఎమ్మెల్యే అభ్యర్థిగా గంటా శ్రీనివాసరావు ఎంపీ అభ్యర్థిగా భరత్‌కు సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాడు వెంకటప్పడు, గాడు తాతినాయుడు, నీలాపు సూర్యనారాయణ, జివి నారాయణ, తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# 5ఏళ్ళు ప్రజలతో మమేకం- అవంతి అసెంబ్లీకి వెళ్ళడం తథ్యం

భీమునిపట్నం, మే 8, ప్రభాతవార్త



45వ రోజు ఎన్నికల ప్రచారంకి భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా 4వ వార్డుకి విచ్చేసిన సందర్భంగా 4వ వార్డు కార్పోరేటర్ దౌలపల్లి కొండబాబు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఎలక్షన్ ప్రచారం ఘనంగా నిర్వహించారు. ఎన్నికల ప్రచారంకి విచ్చేసిన అవంతికి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనమైన సాదర స్వాగతం పలికారు. గత 5ఏళ్ళు పాలనలో అవంతి మాకు మాటిచ్చినవి అన్నీ నెరవేర్చారు. మే 13న ఆ ఒక్క రోజు జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నా గెలుపుకు పని చేయండి రాబోయే అయిదెళ్ళు మీకోసం మీ మధ్య నిలబడి సుభిక్షమైన సుపరిపాలనతో పని చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి అత్యధిక మెజార్టీతో లి5ఏళ్ళు ప్రజలతో మమేకం, అవంతి అసెంబ్లీకి వెళ్ళడం తథ్యం. ఈ కార్యక్రమంలో భీమిలి 4వ వార్డు వైసిపి శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వినర్‌లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 22 పంచాయితీలలో దిగ్విజయమైన గంట ప్రచార పర్యటనలు

భీమునిపట్నం, మే 8, ప్రభాతవార్త



తెదేపా, జనసేన, బీజేపీల భీమునిపట్నం నియోజక వర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారంతో ఏప్రిల్ 11వ తేదీ నుండి మే 4వ తేదీ వరకు గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. ప్రతి గ్రామంలో ఉర్రూతలూగించే తెదేపా వినసొంపైన పాటలకు యువత స్టెప్పులతో అదర గొట్టారు. మారుమూల గ్రామాల్లో కూడా తెదేపా, జనసేన, భాజపా కూటమి జెండాలు రెపరెపలాడాయి. గంటా శ్రీనివాసరావుకు ప్రతి గ్రామంలో ప్రచార పర్యటనలలో మహిళలు హారతులిచ్చి డీజే డప్పు మహిళల కోలాటాలతో బాణాసంచాలతో ఘనస్వాగతం పలికారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో గంటా తనయుడు రవితేజ, ఇన్‌చార్జి కోరాడ రాజబాబు జనసేన మండల పార్టీ అధ్యక్షులు కురిమిన రామస్వామి నాయుడు పద్మనాభ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ భీమిలి నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జ్ కె.రామానాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల్లో ఫుల్ జోష్‌తో గంటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్దసంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై జగన్ డ్రామాలు ఆడుతున్నాడు

## -వాటిని అర్థం చేసుకోలేనంత అమాయకులు కారు కార్మికులు నిర్వాసితులు : కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

గాజువాక, మే 8,ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసిపి ఆడుతున్న డ్రామాలు అర్థం చేసుకోలేనంత అమాయకులు కార్మికులు నిర్వాసితులు,గాజువాక నియోజకవర్గం ప్రజలు కారనే విషయాన్ని వైసిపి నాయకులు గమనించాలని గాజువాక నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం 75వ వార్డు టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ గురించి నీతులు చెప్తున్న జగన్మోహన్ రెడ్డి, గంగవరం పోర్ట్ లో ఉన్న ప్రభుత్వ వాటాను కారు చౌకగా అమ్మడం వెనక జరిగిన కోట్లాది రూపాయల కుంభకోణంపై ఈ రాష్ట్ర ప్రజలకు బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిశ్రమకు గాని, కార్మికులకు గాని, నిర్వాసితులకు గాని ఏ కష్టం వచ్చినా నారా చంద్రబాబు నాయకత్వంలో అనేక సందర్భాలుగా ఆదుకున్న చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉందని అన్నారు.చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ నాయకత్వంలో స్టీల్‌ప్లాంట్ కార్మికులను నిర్వాసితులను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటామని అన్నారు. గాజువాక వైకాపా ఎన్నికల సభలో స్థానిక సమస్యలు అయినటువంటి, అగనంపూడి టోల్గేట్, గంగవరం, దిబ్బపాలెం మత్స్యకారుల సమస్యలు గానీ, అదాని పోర్ట్ కార్మికులు చేస్తున్న ఆందోళన పై నిర్వాసితుల భవిష్యత్తు పైన గాజువాక భూ సమస్య పైన గానీ ప్రస్తావించకుండా దాటవేశారు అని అన్నారు. ముఖ్యమంత్రి వచ్చిన ప్రజా స్పందన శూన్యమని, రూ.500 మనిషికి వెలకట్టి, భయభ్రాంతులను చేసి సభకు చేరవేసి మేకపోతో గంభీర్యం ప్రదర్శిస్తూ పగటి కలలు కంటున్నారని అన్నారు. విజ్ఞులైనా గాజువాక నియోజవర్గ ప్రజలు మే 13న తగిన రీతిలో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో 75వ వార్డ్ కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, ఇన్‌చార్జ్ పులి వెంకటరమణారెడ్డి, వార్డ్ అధ్యక్షులు నమ్మి అప్పారావు, ప్రధాన కార్యదర్శి దొమ్మేటి పెరుమాలు, జనసేన వార్డ్ ఇన్‌చార్జ్ కోన చిన అప్పారావు, బిజెపి అధ్యక్షులు కిలాని ముసలయ్య, మొలకపల్లి పెంటయ్య, బిజెపి నాయకులు మల్కపల్లి ప్రకాష్, వీర మహిళ జ్యోతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అప్పల రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా వైసీపీ చేరికలు

యలమంచిలి, మే 8, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న యు.వి రమణమూర్తి రాజు, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం సమక్షంలో అచ్యుతా పురం మండలం కడపాలెం గ్రామం ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీనీ వీడి మెరుగు దేవుడు, మెరుగు మహాలక్ష్మి, మెరుగు దానయ్య, మెరుగు రాజాబాబు, మెరుగు వసంతరావు, మెరుగు అప్పలనాయుడు, మెరుగు నూకరాజు, మెరుగు చిన్న దానయ్య, మెరుగు మధు, మెరుగు సత్తిబాబు, మెరుగు బాబు నాయుడు, మెరుగు రాజయ్య వగైరాలు వైసీపీలోకి చేరారు. వీరందరికీ కన్నబాబు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తమ మత్స్యకార గ్రామమైన పూడిమడక నుండి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపే లక్ష్యంగా పార్టీకి కష్టపడి పని చేస్తామని వారు అన్నారు. పూడిమడక వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు బీజేపీలోకి చేరిక

అనకాపల్లి, మే 8, ప్రభాతవార్త



అనకాపల్లి పార్లమెంట్ మాడుగుల నియోజకవర్గం నుండి వైసీపీకి చెందిన అనేక మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు బీజేపీ ఎన్నికల కార్యాల యంలో ఉమ్మడి ఎంపి అభ్యర్థి సీఎం రమేష్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. వైసీపీ మహిళా అధ్యక్షురాలు పైలా అమ్మాజీ, మాజీ సర్పంచ్ తమరన దాలినాయుడు, కిషోర్ నాయుడు, సుంకర నాగేశ్వరావులకు ముందుగా బీజేపీ ఖండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి నాయకునికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు, సురేంద్రమోహన్, మాజీ ఎమ్మెల్సీ నాగజగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిని మోడల్ నియోజవర్గంగా తీర్చి దిద్దుతా

## పేద, మధ్యతరగతి కలలను సాకారం చేసేలా భారీ హౌసింగ్ -పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం -మధురవాడ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ -మేనిఫెస్టోను విడుదల చేసిన ఉమ్మడి అభ్యర్థి గంటా

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త



భీమిలిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా ప్రధాన అంశాలను ప్రస్తావిస్తూ భీమిలి మేనిఫెస్టోను తయారు చేశామని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. ఇతర ప్రాంతాల నుంచి విశాఖకు వలస వచ్చేవారిలో 90శాతం మంది భీమిలి నియోజకవర్గంలోనే నివాసం ఏర్పరుచుకుంటున్నారని తెలిపారు. ఎం.వి.పి.కాలనీలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో ఉంచుకుని లోకల్ మేనిఫెస్టోకు రూపకల్పన చేశామన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్, గచ్చిబౌలిలా భీమిలి కూడా శరవేగంగా అభివృద్ధి చెందడానికి పుష్కలమైన అవకాశాల ఉన్నాయని చెప్పారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే భీమిలి అభివృద్ధి కేంద్రంగా తయారవుతుందని అన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల కల సాకారమయ్యేలా భోగాపురం, భీమిలి మధ్య ఎం.వి.పి. కాలనీ లాంటి ఒక భారీ హౌసింగ్ ప్రాజెక్ట్ చేపడతామని ప్రకటించారు.

**టూరిజంపై ప్రత్యేక దృష్టి..**

విశాఖ నుంచి భోగాపురం వరకు ఉన్న సముద్ర తీర ప్రాంతం టూరిజం అభివృద్ధికి అత్యంత అనుకూలమైన ప్రదేశమని గంటా చెప్పారు. వివిధ టూరిజం ప్రాజెక్టుల ద్వారా వేలాది మంది స్థానికులకు ఉపాధి కలుగుతుందని ఆయన తెలిపారు.

**2014-19 పరిస్థితులు కావాలని కోరుకుంటున్నారు..**

ఎన్నికల ప్రచారంలో ప్రజలు ప్రత్యేకంగా ఏమీ కోరడం లేదని, 2014-2019 నాటి పరిస్థితులు మళ్లీ వస్తే చాలని అడుగుతున్నారని చెప్పారు. ప్రజల మనోభావాలను విశ్లేషిస్తే అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎంత వ్యతిరేకత కూడగట్టుకుందో అర్థమవుతోందని గంటా అన్నారు.

**రాజకీయ సమీకరణాల అనుసరించే పొత్తులు..**

రాజకీయ సమీకరణాల బట్టి పార్టీలు కలవడం, విడిపోవడం ఉంటాయని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గాడిలో పడాలంటే కేంద్రం మద్దతు అవసరమన్నారు. విశాఖలో రాజధాని ఏర్పాటు చేస్తామని అన్ని పండుగల పేర్లు చెప్పి, ఇంకా మీనమేషాలు లెక్కపెడుతున్న జగన్‌ను ప్రజలు నమ్మాలా అని మండిపడ్డారు.

**సంపద సృష్టించి సంక్షేమం..**

అప్పులు చేసి బటన్ నొక్కడం సంక్షేమం కాదని, సంపద సృష్టించి పథకాలు అందించాలన్నది టిడిపి సిద్ధాంతమని చెప్పారు. సంక్షేమ పథకాలకు టిడిపియే నాంది పలికిందని, ఇప్పటికంటే మరింత మెరుగైన సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వంలో అందిస్తామని హామీ ఇచ్చారు.

**స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై జగన్ ది ఎన్నికల డ్రామా...**

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై జగన్ ది ఎన్నికల డ్రామా అని విమర్శించారు. అనేక నెలలుగా ఆందోళన చేస్తున్న ప్లాంట్ కార్మికుల శిబిరాన్ని ఏ రోజైనా సందర్శించి సంఘీభావం తెలిపారా అని ప్రశ్నించారు. అఖిలపక్షం తీసుకుని ఢిల్లీ వెళ్లే ప్రయత్నం చెయ్యని సీఎం తన వల్లే ప్రైవేటీకరణ ఆగిందని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఇటీవల టిడిపిలో చేరిన మాజీ ఏపీ టీఎస్ చైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఇంకో అయిదేళ్లు జగన్మోహన్ రెడ్డి అరాచకాలను తట్టుకునే స్థితిలో రాష్ట్రం లేదన్నారు. గంటా శ్రీనివాసరావు నేతృత్వంలో టిడిపి బలోపేతానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్, బీజేపీ ఇంచార్జ్ రామానాయుడు, చిక్కాల విజయ్ బాబు పాల్గొన్నారు.

# దుప్పుతురులో కూటమి అసెంబ్లీ జనసేన అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ ప్రచారం

యలమంచిలి, మే8, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గ అచ్యుతాపురం మండ లం దుప్పుతురు గ్రామంలో కూటమి అసెంబ్లీ జన సేన అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వర రావు, అనకాపల్లి పార్లమెంట్ ది అభ్యర్థి సీఎం రమేష్ సోదరుడు రాజేష్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోటమి నాయకులకు గ్రామంలోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు జై సుందరపు, జై ప్రగడ అంటూ భారీ ఎత్తున నినాదాలు చేశారు. సాంప్రదాయంగా గ్రామంలోకి స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి కూటమి మానిఫెస్టోని ప్రజలకు వివరించారు. రాబోయే ప్రభుత్వం చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బిజెపి కలియకతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నారని ఈ దిశగా మీరందరూ ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి తాను అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తన గుర్తు గాజు గ్లాస్ అని పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ పోటీ చేస్తున్నారని వారి గుర్తు కమలం అని మీ ఓటును ఈ రెండు గుర్తులుపై వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి మీ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు వివరించారు మీకు ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉండి పరిష్కరిస్తానని గ్రామంలో అభివృద్ధికి మరింత సహకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో పూర్తిగా అట్టడుగుకు పోయిన వైసిపి

## ఎన్నికల సమయానికి వైసీపీకి మిగిలేది కానీ కుర్చీలు -మాజీ మంత్రి అయ్యన్న సమక్షంలో చెమ్మచింత పంచాయితీ నుండి 23 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు -ఎంబీ పట్నం పంచాయతీలో 50 కుటుంబాలు అయ్యన్న సమక్షంలో వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు

నర్సీపట్నం, మే 8, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతూ ఉండగా, నర్సీపట్నంలోని చెమ్మచింత పంచాయతీ, ఎంబి పట్నం పంచాయితీ నుండి వైసిపి ముఖ్య నాయకులతో పాటుగా వారి కార్యకర్తలు వైసీపీని వీడి అయ్యన్న సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత ఐదేళ్లుగా ఈ వైసీపీ అరాచక ప్రభుత్వంలో బాధలు పడుతున్న ఎందరో తమ సొంత పార్టీ అయిన కార్యకర్తలు కూడా వైసీపీని వీడి టిడిపి పార్టీలోనికి చేరుతున్నారు అంటేనే అర్థమవుతుంది. ఈ అరాచక పరిపాలన ఏ విధంగా కొనసాగిందో అని. ఈ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనలో గత ఐదేళ్లుగా చిన్న, పెద్ద, వృద్ధాప్యంలో ఉన్న వారు కూడా ఎందరో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాష్ట్రం అభివృద్ధి పథంలో లేదు అని, మరలా రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపాలి అంటే చంద్రబాబు నాయుడు మాత్రమే చేయగలరని తెలిపారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని అయ్యన్న తెలిపారు. నర్సీపట్నంలో తాను చేయవలసిన అభివృద్ధి ఇంకా మిగిలి ఉందని, ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కన్నా రాబోయే ఐదేళ్లలో నర్సీపట్నంలో మరింత అభివృద్ధి చేసే యువతకు ఉద్యోగాలతో పాటుగా నియోజకవర్గంలో కావాల్సిన మౌళిక సదుపాయాల అందుబాటులో ఉండేలా చూస్తానని తెలిపారు. తనకు ఇది చివరి ఎన్నికలు అవుతుండగా చివరి అవకాశం ఇచ్చి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వైసీపీ ...

## రాష్ట్రాన్ని మోదీ, బాబు, పవన్‌ల నాయకత్వంలో అభివృద్ధి చేసుకుందాం : సీఎం రమేష్ పిలుపు

పెందుర్తి (అనకాపల్లి), మే 8, ప్రభాతవార్త



రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగం గా అనకాపల్లి పార్లమెంట్ పెందుర్తి నియోజకవర్గం కమ్మ సామాజిక వర్గ ఆత్మీయ సమావేశం బుధవారం బాలాజీ విద్యాలయాల చైర్మన్ మండల రవికుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అనకాపల్లి బీజేపీ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్, పెందుర్తి అసెంబ్లీ జనసేన ఉమ్మడి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు సంవత్సరాల పాటు రాక్షస పాలన జరిగిందన్నారు. అధికారులను సొంత ప్రయోజనాలు కోసం ఉపయోగించుకోవ డమే కాకుండా, ప్రజలపై భారం మోపి, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని ఉన్నది నియంతృత్వం మాత్రమేనని విమర్శించారు. మోడీ, బాబు, పవన్‌ల నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వస్తే మరల ఆంధ్రప్రదేశ్‌ను నవ్యాంధ్రప్రదేశ్‌గా నిర్మించుకోవచ్చని అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 370 ఆర్టికల్‌ను రద్దు చేసి కాశ్మీర్‌ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేశారన్నారు. పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ సీఎం రమేష్ లాంటి వారు పార్లమెంట్‌కు వెళితే అనకాపల్లితోబాటు అన్ని నియోజకవర్గా లను అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. కేంద్ర నాయకత్వంతో మంచి పరిచయాలు, ప్రజలకు సేవ చేయాలని వచ్చిన ఆయనకు సీరియల్ నెం.3 కమలం గుర్తు పై ఓటు వేయాలని కోరారు. అలాగే అసెంబ్లీకి పోటీ చేస్తున్న తనకు సీరియల్ నెంబరు 7 గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించారని విజ్ఞప్తి చేశారు. ఓటింగ్ శాతం కేవలం 65శాతం పోల్ అవుతుందని, దానిని 10శాతం పెంచుకునేటట్లు ప్రయత్నం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఎన్ఆర్ఐ తానా మాజీ అధ్యక్షులు అల్లూరి పవన్ మాట్లాడుతూ మంచి ఆర్గనైజేషన్ నైపుణ్యం కలిగిన వ్యక్తిగా సిఎం రమేష్‌తో తనకు అనుభవం ఉందన్నారు. సీఎం రమేష్ గెలుపు ఈ ప్రాంత అభివృద్ధికి మలుపుగా అభివర్ణించారు. మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జి మాట్లాడుతూ కూటమి గెలుపు తథ్యం అన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పీలా శ్రీనివాస్, శంకరు, సాంబశివరావు, గొర్లె రామునాయుడు, బలరామకృష్ణ, దేవుడు, నారాయణరావు పాల్గొన్నారు.

9-5pg9 ELECTION.qxd:9-5pg9 ELECTION.qxd 1/1/02 5:59 AM Page 1






# బిఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికలు సవాలే!

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్

2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించి ఇటీవల అసెంబ్లీఎన్నికల్లో అనూహ్యంగా ఓటమి పాలైన బిఆర్ఎస్‌కి వెంటనే లోక్‌సభ ఎన్నికలు రావడం కాస్త ఇబ్బంది గానే మారింది. అయినప్పటికీ ఈ ఎన్నికలను బిఆర్ఎస్ అధిష్ఠానం సవాలుగా తీసుకుంది. ఈ ఎన్నికల్లో గులాబీ పార్టీ పరువు దక్కించుకోవాలని, ఎంతో కొంత వైభవాన్ని పునరుద్దరించుకోవాలని భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు పొందిన లోక్‌సభ స్థానాలతోపాటు తక్కువ తేడాతో ఓడిపోయిన చోట తిరిగి ఆధిక్యం సాధిస్తుందా? అన్నది చర్చనీయాంశంగా మారింది. కొందరు సిట్టింగ్‌ఎంపీలు, ఎమ్మెల్యేలు,పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు పార్టీని వీడిన నేపథ్యంలో కెడిఆర్‌ను సమాయత్తం చేసి గట్టి పోటీ ఇచ్చి ఎక్కువ ఎంపీ స్థానాలను గెలిచేందుకు బిఆర్ఎస్ యత్నం చేస్తోంది. ఓటింగ్ శాతం పెంపుపై కూడా దృష్టి పెట్టింది. అసెంబ్లీఎన్నికల తర్వాత నిరుత్సాహంలో ఉన్న పార్టీ ఇటీవల కాలంలో మళ్లీ కార్యక్రమాలు పెంచింది. దానికి లోక్‌సభ ఎన్నికలుకూడా రావడంతో ఉత్సాహాన్నిపెంచుకుంది. ఇదేసమయంలో కెసిఆర్ కరువు ప్రాంతాల పర్యటనలు కూడా దీనికి తోడయ్యాయి. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి చేపట్టిన బస్సుయాత్రతో శ్రేణుల్లో జోష్ వస్తున్నట్లు భావిస్తోంది. సాగు, విద్యుత్ అంశాలపై దృష్టికేంద్రీకరించి కెసిఆర్ మాట్లాడుతూ ఆయా ఎంపీ స్థానాల పరిధిలో పార్టీ యంత్రాంగంలో ఉత్సాహం నింపేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ ముఖ్యనాయకులు కెటిఆర్,హరీశ్‌రావులు కూడా రాష్ట్ర వ్యాప్తంగా సభలు, రోడ్‌షోలలో పాల్గొంటున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి దీటుగా ఈఎన్నికల్లో నిలబడేందుకు బిఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. మెదక్ సీటును కచ్చితంగా గెలుస్తామనే విశ్వాసంబిఆర్ఎస్‌లో ఉన్నా, ప్రస్తుతం అక్కడ త్రిముఖ పోటీ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్,బిజెపిలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ లోక్‌సభ స్థానం పరిధిలో బిఆర్ఎస్‌కు 6.68లక్షల ఓట్లు, కాంగ్రెస్‌కు 4.2లక్షలు, బిజెపికి 2.2లక్షలు వచ్చాయి. బిఆర్ఎస్‌కు అత్యధిక మెజారిటీ వచ్చినా, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట అసెంబ్లీ సెగ్మెంట్‌తో పాటు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ కూడా ఈ స్థానం పరిధిలోనే ఉన్నాయి. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మాజీ కలెక్టర్, ప్రస్తుత ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డిని బరిలోకి దింపింది. హరీశ్‌రావు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేస్తున్నారు. కాగా, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి,ద్వితీయ శ్రేణి నాయకులు అనేకమంది కాంగ్రెస్,బిజెపిలలో చేరారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీలు ఇక్కడహోరాహోరీగా పోరాడుతున్నాయి. లోక్‌సభఎన్నికల్లో బిఆర్ఎస్ తప్పక గెలిచే స్థానాల్లో మెదక్ ఒకటని భావించినా పోలింగ్ సమీపించే కొద్దీ ముక్కోణపు పోటీ వాతావరణం నెలకొంది. సికింద్రాబాద్‌లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరింటిని బిఆర్ఎస్ గెలుసు కోగా, ఒక చోట ఎంఐఎం గెలిచింది. బిఆర్ఎస్‌కు 4.63 లక్షల ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 2.8లక్షలు, బిజెపికి 2.16 లక్షలు వచ్చాయి. ఖైరతాబాద్ నుంచి బిఆర్ఎస్ తరఫున గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా బరిలోనిలిచారు. బిజెపినుంచి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పోటీ చేస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను లోక్‌సభ అభ్యర్థిగా బరిలో నిలిచారు. జిహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఇక్కడ త్రిముఖ పోటీ వాతావరణం నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో లక్షా 80వేల ఓట్ల ఆధిక్యాన్ని సాధించిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు బిజెపి,కాంగ్రెస్‌లు సవాలుగా నిలిచాయి. చేవెళ్ల పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ నాలుగు, కాంగ్రెస్ మూడు గెలుచుకున్నాయి. బిఆర్ఎస్‌కు ఏడు లక్షలఓట్లు రాగా, కాంగ్రెస్‌కు ఆరులక్షలు, బిజెపికి3.35లక్షలు వచ్చాయి. బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీరంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌లోచేరి ఆపార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. బిజెపి అభ్యర్థి కొండావిశ్వేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ నుంచి కాసానిజ్ఞానేశ్వర్ రంగంలో ఉన్నారు. ఆదిలాబాద్ ఎంపీ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో బిజెపి కంటే బిఆర్ఎస్‌కు 17వేలఓట్లు అధిక్యం వచ్చింది. అయితే అసెంబ్లీ ఎన్నికల తర్వాత సిర్పూర్, ముథోల్, నిర్మల్‌లో పార్టీ తరఫున పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థులు, పలువురు ద్వితీయశ్రేణి నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ లోకసభ నియోజకవర్గం పరిధిలో మూడో స్థానంలో నిలిచిన ఆ పార్టీ ఇప్పుడు సర్వశక్తులూ ఒడ్డుతోంది. కరీంనగర్‌లోక్‌సభ నియోజకవర్గంపరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో బిఆర్ఎస్‌కు కాంగ్రెస్ కంటే ఐదువేలఓట్ల అధిక్యంవచ్చింది. మాజీ ఎంపీ, పార్టీ సీనియర్ నాయకుడు వినోద్‌కుమార్ బరిలో ఉన్నారు. ఇటీవల బిఆర్ఎస్,కాంగ్రెస్‌ల కంటే రెండున్నరలక్షల ఓట్లు పొందిన బిజెపి ఇప్పుడు ప్రధాన పోటీదారుగా మారింది. సిటింగ్ ఎంపీ బండిసంజయ్ తిరిగి పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి వెలిచాల రాజేందర్‌రావు రంగంలో ఉన్నారు. ఉద్యమగడ్డ కరీంనగర్‌లో మళ్లీ గులాబి జెండా ఎగరేసేందుకు బిఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నా త్రిముఖ పోటీలో ఏ మేరకు సఫలీకృతం అవుతుందో చూడాల్సి ఉంది. కెటిఆర్ ప్రాతినిధ్యం వహించే సిరిసిల్ల అసెంబ్లీ సెగ్మెంట్ కూడా ఈ ఎంపీ స్థానం పరిధిలోనే ఉంది. నిజామాబాద్ పరిధిలోని ఏడు అసెంబ్లీస్థానాల్లో కలిపి కాంగ్రెస్ కంటే కేవలం ఐదువేల ఓట్లు మాత్రమే బిఆర్ఎస్‌కు ఎక్కువగా వచ్చాయి. ఇక్కడ బిజెపికి కూడా బిఆర్ఎస్, కాంగ్రెస్‌లలో పోటా పోటీగా ఓట్లు లభించాయి. త్రిముఖ పోటీ ఏర్పడిన ఈ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు ముగ్గురు ఎమ్మెల్యేలు ఉండగా, కాంగ్రెస్, బిజెపిలకు ఇద్దరేసి ఉన్నారు. అయితే ద్వితీయ శ్రేణి నాయకులు పలు చోట్ల పార్టీని వీడిన నేపథ్యంలో ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు బిఆర్ఎస్‌కు సవాల్‌గానే మారాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లను బిఆర్ఎస్ గెలుచుకోవడమే కాకుండా అన్ని చోట్లా భారీ ఆధిక్యాలు సాధించింది. మొత్తం 9.38 లక్షల ఓట్లు పొందింది. ఇక్కడ కాంగ్రెస్ 5.83లక్షలతో రెండో స్థానం, బిజెపి 4.25 లక్షలఓట్లతో మూడోస్థానంలో నిలిచాయి. ఇక్కడి నుంచి ఎంపీ అభ్యర్థిగా బిఆర్ఎస్ తరఫున రాగిడి లక్ష్మారెడ్డి పోటీలో ఉన్నారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డి హస్తం పార్టీ తరఫున, మాజీ మంత్రి ఈటల రాజేందర్ బిజెపి పక్షాన బరిలో నిలిచారు. అందరికంటే ముందే ఈటల రాజేందర్ ప్రచారం ప్రారంభించారు. మల్కాజ్‌గిరి ఎంపీ స్థానం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ఎన్నికల్లో గెలిచినది కావడంతో కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. బిఆర్ఎస్ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్న బిజెపి, కాంగ్రెస్‌లు గట్టి పోటీదారుగా ఉన్నాయి.



# పూతలపట్టుపై 'పట్టు' ఎవరికి!

(ప్రభాతవార్త - చిత్తూరు)

నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా పూతలపట్టు(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం కొత్తగా ఏర్పాటయ్యింది. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు పలమనేరు, వేపంజేరి, చంద్రగిరి, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వున్న మండలాల్లో ఒకొక్క మండలాన్ని విడదీసి పూతలపట్టు(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గంను ఏర్పాటు చేశారు. పూతలపట్టు ఎస్సీ నియోజకవర్గంలో పూతలపట్టు, బంగారుపాళ్యం, యాదమరి, తవణంపల్లి, ఐరాల మండలాలున్నాయి. 2008 సంవత్సరంలో ఏర్పాటయిన పూతలపట్టు నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ మూడు ఎన్నికల్లో ఒక్కసారి ఇక్కడి నుండి కాంగ్రెస్ విజయం సాధించగా మరో రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించింది. మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో ఇక్కడి నుండి పోటీ చేసి తెలుగుదేశం పార్టీ ద్వితీయ స్థానంకే పరిమితం కావాల్సివచ్చింది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుండి మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేయాలని వైకాపా సర్వశక్తులు ఒడ్డుతుంది. మరోవైపు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లోనైనా విజయం సాధించి పూతలపట్టు(ఎస్సీ) నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి తెలుగుదేశం ఓడిపోతుందనే అపప్రదను తొలగించాలని తెలుగుదేశం నాయకులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పోటీ చేస్తుండగా తెలుగుదేశం అభ్యర్థిగా డాక్టర్ మురళీమోహన్‌లు పోటీ చేస్తున్నారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రస్తుత వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్‌బాబు ఎన్నికల బరిలో నిలిచివున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎస్ బాబు సిట్టింగ్ ఎమ్మెల్యేకావడం, నియోజకవర్గ పరిధిలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబుతో మంచి పరిచయాలు వుండటంతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ చీల్చే ఓట్లతో తమ పార్టీ ఎమ్మెల్యే కుర్చీ సునాయాసంగా కైవసం చేసుకుంటుందని తెలుగుదేశం నాయకులు అంచనా వేస్తున్నారు. పూతల పట్టు(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన అనంతరం 2009లో జరిగిన మొదటి ఎన్నికల్లో ఇక్కడి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ పూతలపట్టు రవి పోటీ చేశారు. అలాగే ఇక్కడినుండి తెలుగుదేశం అభ్యర్థిగా మాజీఎమ్మెల్యే ఎల్.లలిత కుమారి పోటీ చేశారు. అలాగే పి.పుష్పరాజ్ ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా ఇక్కడి నుండి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పూతలపట్టు రవి 961ఓట్ల స్వల్ప మెజార్టీతో సమీప తెలుగుదేశం అభ్యర్థి మాజీఎమ్మెల్యే ఎల్.లలిత కుమారి పై విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పూతలపట్టు రవికి 64,484 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎల్.లలిత కుమారికి 63,533 ఓట్లు లభించాయి. ఇక్కడి నుండి ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసిన పి.పుష్ప రాజ్‌కు 17,627 ఓట్లు లభించాయి. అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగుకావడం, దానిస్థానంలో వైకాపా ఆవిర్భవించడంతో ఈ నియోజకవర్గంలో వైకాపా, తెలుగుదేశం పార్టీలు ప్రత్యర్థులుగా మారాయి. 2014 ఎన్నికల్లో ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా డాక్టర్ సునీల్‌కుమార్ తెలుగుదేశంఅభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ తెలుగుదేశం అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారిపై 902 ఓట్ల స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి డాక్టర్ ఎం.సునీల్‌కుమార్‌కు 83,200 ఓట్లు రాగా తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారికి 82,298ఓట్లు లభించాయి. ఈ క్రమంలో 2019 సంవత్సరంలో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిగా ఎంఎస్ బాబు ఇక్కడి నుండి పోటీ చేయగా తెలుగుదేశం అభ్యర్థిగా మరోసారి మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారి ఇక్కడి నుండి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో సైతం వైకాపా అభ్యర్థి ఎంఎస్ బాబు తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారిపై భారీ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఎంఎస్ బాబుకు 1,03,265 ఓట్లు రాగా తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎల్.లలితకుమారికి 74,102 ఓట్లు లభించాయి. ఈఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఎంఎస్ బాబు తెలుగుదేశం అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారిపై 29,163 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ప్రస్తుతం మళ్ళీ ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా డాక్టర్ సునీల్‌కుమార్, తెలుగుదేశం అభ్యర్థిగా డాక్టర్ మురళీమోహన్, కాంగ్రెస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్‌బాబులు పోటీపడుతున్నారు. వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఇదివరకు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా వుండటంతో ప్రజలతో కొంత పరిచయాలు వుండటం, వైకాపా నాయకులు డాక్టర్ సునీల్ విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతుండటంతో ఈ సారి ఇక్కడి నుండి హ్యాట్రిక్ విజయం సాధిస్తామని వైకాపా నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే పాత్రికేయ వృత్తి నుండి రాజకీయాల్లోకి కొత్తగారావడం, తెలుగుదేశం శ్రేణులు కలసికట్టుగా విజయం కోసం శ్రమిస్తుండటంతో నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి తెలుగుదేశం పార్టీకి అందని ద్రాక్షగా వున్న విజయం ఈ సారి ఎలాగైనా సాధించాలని తెలుగుదేశం నాయకులు వ్యూహాలు రచించి అమలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల మధ్య ప్రస్తుత వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కాంగ్రెస్ అభ్యరిగా బరిలో వుండటంతో తమకు లాభిస్తుందని తెలుగుదేశం అంచనా వేస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఒకొక్క మండలం నుండి 2 వేల ఓట్ల వరకు తెచ్చుకోగలిగితే తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం సులభం అవుతుందని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు.







# పార్వతీపురం మన్యంలో పాగా వేసేదెవరో!

(ప్రభాతవార్త - పార్వతీపురం): పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురంలో ఎన్నికల పోరు నువ్వా నేనా అనే చందంగా ఉంది. ప్రస్తుత ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి అలజంగి జోగారావు, కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం నుంచి బోనెల విజయచంద్రల మధ్య పోరు గట్టిగానే ఉంది. రెండోసారి గెలవాలనే పట్టుదలతో జోగారావు, ఎలాగైనా ఈసారి పార్వతీపురంలో జోగారావును ఓడించి పాగా వెయ్యాలని విజయచంద్ర పట్టుదలగా ఉన్నారు. అదే స్థాయిలో ప్రచారం కూడా చేస్తున్నారు. పార్వతీపురం నియోజకవర్గానికి మొట్టమొదటి ఎన్నికలు 1952లో నిర్వహించారు. మొదటి ఎమ్మెల్యేగా వీరభద్రదేవ్ బహుదూర్ జాతీయ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికయ్యారు. ఆయన 1952 నుంచి 1962 వరకు ఎమ్మెల్యేగా ఉన్నారు. తరువాత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి మరిశర్ల వెంకటరామనాయుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిపొందారు. అనంతరం 1987లో జరిగిన ఎన్నికల్లో వెంకట్రామనాయుడు కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అలాగే 1972లో చీకటి పరుశురాం నాయుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1978లో కాంగ్రెస్ ఐ పార్టీ తరపున పోటీ చేసిన చీకటి పుశురాం నాయుడు ఎమ్మెల్యేగా గెలిచారు. 1989లో ఎర్ర కృష్ణ మూర్తి తెలుగుదేశం తరపున పోటీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో కూడా తెలుగుదేశం తరపున ఎర్ర కృష్ణమూర్తి గెలుపొందారు. 1997లో కృష్ణమూర్తి మృతి చెందడంతో ఉప ఎన్నిక జరిగింది. ఉప ఎన్నికల్లో కృష్ణమూర్తి భార్య ఎ ర్ర అన్నపూర్ణమ్మ టీడీపీ తరపున పోటీ చేసి గెలిచారు. 1999లో కాంగ్రెస్ అభ్యర్థి మరిచర్ల శివున్నాయుడు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన శత్రుచర్ల విజయరామరాజు గెలుపొందగా, 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా సవరపు జయమణి గెలుపొందారు. 2014లో బొబ్బిలి చిరంజీవులు టీడీపీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019లో వైసీపీ అభ్యర్థి అలజంగి జోగారావు గెలుపొందారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ తరపున జోగారావు పోటీ చేస్తుండగా, కూటమి అభ్యర్థిగా బోనెల విజయ్‌చంద్ర పోటీ చేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో పలువురు అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ పోటీ ప్రధానంగా జోగారావు, విజయచంద్రల మధ్యే ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యే జోగారావు రెండోసారి ఈ నియోజకవర్గానికి పోటీ చేస్తున్నారు. ఐదేళ్ళ జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ రెండోసారి తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన ఓటర్లకు హామీ ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. ఆయనపై వినవస్తున్న ఆరోపణలు ఆయనకు మైనస్ పాయింట్. అయితే, తనకున్న పరిచయాలు, దూసుకుపోయే మనస్తత్వం ప్లస్ పాయింట్. ఇక కూటమి అభ్యర్థి విజయ్‌చంద్ర యువకుడు, విద్యావేత్త, సామాజిక స్పృహ ఉన్న వ్యక్తి అయినప్పటికీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే మొదటిసారి. నియోజకవర్గానికి, స్థానిక రాజకీయానికి కొత్త వ్యక్తి కూడా. ఈయనకి కూడా పార్టీలో వర్గ పోరు ఉంది. నిన్న మొన్నటి వరకూ నియోజకవర్గంలోను, పట్టణ కేంద్రంలోను సీనియర్ నాయకులతోను దూరంగానే మసిలారు. ఈయన పిలవడం లేదని సీనియర్లు, వాళ్ళే వస్తారనే ధీమాతో విజయచంద్ర చాలా కాలం కాలక్షేపం చేశారు. ఇప్పటికీ పార్టీలో కొంత మంది నేతలు ఈయనతో కడుపులో కత్తులు పెట్టుకుని కౌగలించుకున్న చందంగానే వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత, వైసీపీ అభ్యర్థిపై వినవస్తున్న ఆరోపణలు తనను గెలిపిస్తాయనే ధీమాతో విజయచంద్ర ప్రచారం చేస్తున్నారు. కలిసి వస్తున్న నాయకులతో పాటు కలిసి రాని నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో ఆయన నిమగ్నమయ్యారు. ప్రస్తుతానికి పోటీ నువ్వా నేనా అన్నట్లుగానే ఉంది. మరి చివరి రోజుల్లో పోల్ మేనేజ్మెంట్‌లో ఎవరు ముందుంటారో, ఇద్దరు అభ్యర్థుల్లో ఎవరి పంథా ఎలా ఉన్నా ప్రజలు ఎవరి వైపు మొగ్గుచూపుతారనేది ఆసక్తికరంగా మారింది.





# బందరులో మళ్లీ రాజకీయ వారసుల పోటీ

(ప్రభాతవార్త ప్రతినిధి / విజయవాడ)

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలకమైన నియోజకవర్గాల్లో మచిలీపట్నం అసెంబ్లీ సెగ్మెంట్ ఒకటి. ఈ నియోజకవర్గంలో అధికార వైసీపీ, జనసేన. బిజెపి అభ్యర్థుల నడుమ రసవత్తర పోటీ జరుగుతుంది. కృష్ణా జిల్లాలోని పరిధిలోని ఈ నియోజకవర్గం కేవలం ఒక్క మండలంలోనే విస్తరించిఉంది. ఇది బందరు లోక్‌సభ నియోజక వర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇది ఒకటి. ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి వైకాంగ్రెస్ పార్టీకి చెందిన పేర్ని వెంకట రామయ్య (పేర్ని నాని) ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈ నియోజక వర్గంలో గతంలో పలు మండలాల గ్రామాలతో ఉన్నా 2009 నాటికి ఒక్క మండలానికే పరిమితమైంది. ఈ మండల పరిధిలోనే మచిలీపట్టణం నగరం ఉంది. 2019 నాటికి, నియోజకవర్గంలో మొత్తం 184,506 మంది ఓటర్లు ఉన్నారు. డిలిమిటేషన్ ఆర్డర్స్ (2008) ప్రకారం 2008లో నియోజకవర్గం స్థాపించబడింది. ఇక 2009 నుంచి 2019వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఒకసారి పరిశీలిస్తే, ఒకసారి కాంగ్రెస్, ఒకసారి టీడీపీ, ఒకసారి వైసీపీ పార్టీలు ఈ మచిలీపట్నం నియోజకవర్గం నుంచి గెలుపొందాయి. 2009లో కాంగ్రెస్‌పార్టీ నుంచి పోటీ తన సమీప టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర పై పేర్నినాని గెలుపొందారు. ఆయన ఆ టెర్మ్‌లో ప్రభుత్వ విప్‌గా పనిచేసారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి సన్నిహితుడిగా ఉన్నారు. జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పుడు ఆయన వెంట నడిచారు. తెలంగాణా వేరుపడిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 2014లో టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర తన సమీప వైసీపీ అభ్యర్థి పేర్ని నానిపై విజయం సాధించారు. కొల్లు రవీంద్ర చంద్రబాబు మంత్రి వర్గంలో కీలకమైన ఎక్సైజ్ శాఖను నిర్వహించారు.ఇక 2019 ఎన్నికల్లో మళ్లీ వీళ్లద్దరి మధ్య పోటీ జరిగింది. ఈ ఎన్నికల్లో సుమారు 6వేల మెజార్టీతో వైసీపీ నేత పేర్ని నాని. టీడీపీ నేత కొల్లు రవీంద్రపై విజయం సాధించారు. పేర్నినాని 2019 నుంచి ఇంచుమించు మూడు సంవత్సరాల పాటు సీఎం జగన్ మంత్రి వర్గంలో సమాచార, రవాణ శాఖా మంత్రి పదవులు నిర్వహించారు.మంత్రి వర్గ పునర్యవస్థీకరణలో ఆయనకు తిరిగి బెర్త్ దక్కలేదు .మంత్రిగా ఉన్నప్పుడు లేనప్పుడు కుడా ఆయన అధికార వైకాంగ్రెస్ పార్టీకి అధికార ప్రతినిధిగా వ్యవహరించారు. టీడీపీ నేతలపైన, జనసేన అధినేతలపైన ఆయా సందర్భాల్లో విరుచుకుని పడేవారు. ఇప్పటికి అదేతంతు. ఈ క్రమంలో ఆయన రాజకీయాలకు దూరంగాఉంటానని, ఎన్నికల్లో పోటీ చేయనని స్పష్టంచేసారు. బందరు పోర్టు నిర్మాణం పనులు తన హయంలో ప్రారంభమై ముగింపుకు వచ్చాయని, మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేసుకుని తరగతులు జరుగుతున్నాయని నాని చెబుతుంటారు. తాను ఇంకా రాజకీయాల్లో ఉండనంటారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసానని టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానిస్తుంటారు. పేర్నినాని తన తండ్రి మాజీ మంత్రి పేర్నికృష్ణ మూర్తి అయితే, కొల్లు రవీంద్ర తన మామ, మాజీ మంత్రి నడికుదిటి నరసింహారావుకు రాజకీయ వారసుడు. కొల్లు రవీంద్ర మే13న జరిగే ఎన్నికల్లో వైకాంగ్రెస్ అభ్యర్థి పేర్ని సాయి కృష్ణమూర్తి (కిట్టు) తో పోటీ పడుతున్నారు. 2009 నుంచి ఈ అసెంబ్లీ స్థానంలో ఎన్నికల్లో పోటీ చేసే ప్రత్యర్థులు రాజకీయ వారసులు కావడం విశేషం. ప్రస్తుతం ఈ నియోజకవర్గం నుంచి అధికార వైకాంగ్రెస్ అభ్యర్థిగా కిట్టు, టీడీపీ కూటమి అభ్యర్థిగా కొల్లు రవీంద్ర, కాంగ్రెస్ అభ్యర్థిగా అబ్దుల్ మతిన్ పోటీ పడుతున్నారు. 2019లో ఈ నియోజక వర్గంలో వైకాంగ్రెస్ అభ్యర్థి పేర్నినానికి 66,141 ఓట్లు (44.3శాతం) ఓట్లు. టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్రకు 62.23 (40.36 శాతం) ఓట్లు లభించాయి. జనసేప పార్టీ అభ్యర్థి,ఆర్కే హోటల్స్ యాజమాని బండి రామకృష్ణకు 18,807 ఓట్లు(12.61శాతం) లభించాయి.కాపు సామాజిక వర్గం అధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో మత్స్యకారులు ఓట్లు కీలకమే! మత్సకార వర్గం నుంచి కొల్లు రవీంద్ర, కాపు సామాజిక వర్గం నుంచి పేర్ని కిట్టు పోటీ చేస్తున్నారు.బీసీల్లో అటు అధికార పార్టీకి, ఇటు కూటమికి మంచి పట్టే ఉంది. మైనార్టీలు, ఎస్సీలు,ఎస్టీ వర్గాల్లో వైకాంగ్రెస్‌కు పట్టు ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మైనార్టీ వర్గం నుంచి అభ్యర్థిగా అబ్దుల్ పోటీ చేస్తున్నారు.ఆయప ఈ వర్గంపై ఎంత వరకు ప్రభావం చూపుతారనేది విషయం ప్రశ్నార్ధకమే ! ఈ సీటుపై జనసేన ఈ ఎన్నికల్లో నమ్మకం పెట్టుకుంది. అలియెన్స్‌లో సీటును టీడీపీ కేటాయించారు. జనసేన నాయకుల్లోనూ, క్యాడర్‌లో పైకి కనిపించపోయినా అసంతృప్తి ఉంది. వారు ఎటు మొగ్గ చూపుతారనే ప్రశ్న తలెత్తినా పార్లమెంటుకు కాపు సామాజిక వర్గానికి చెందిన ఎంపీ వల్లభనేని శౌరి పోటీ చేస్తున్నందున జనసేన ఓట్లు చీలక పోవచ్చునంటున్నారు.









# కడపలో ముప్పై యేండ్లుగా మైనార్టీలదే ఆధిపత్యం

(ప్రభాతవార్త బ్యూరో / కడప)

రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువైన కడపలో ముప్పైయేండ్లుగా ముస్లిం మైనార్టీల ఆధిపత్యం కొనసాగుతుంది. పార్టీ ఏదైన మైనార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలుపొందుతున్నారు. 1994 నుండి ఇప్పటి వరకు రెండు సార్లు టీడీపీ గెలుపొందగా మిగిలిన అన్నీ సార్లు కాంగ్రెస్, వైసీపీ పార్టీలు విజయఢంకా మోగిస్తున్నాయి. ఈ పార్టీలకు వైఎస్ కుటుంబం అండగా నిలవడమే. ఈ కారణంగా కాంగ్రెస్ హయాంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ఆర్ పార్టీలో జగన్ మోహన్‌రెడ్డిలు బలపరచిన అభ్యర్థులే ఇక్కడ గెలుపు గుర్రాలుగా నిలుస్తున్నారు. ఈ సారి ఎలాగైన గెలవాలని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. గతంలో కేంటే భిన్నంగా ఈ సారి అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తోంది. లక్కిరెడ్డిపల్లెకు చెందిన మాజీ మంత్రి ఆర్. రాజగోపాల్‌రెడ్డి కోడలు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి భార్య మాధవిరెడ్డి టీడీపీ తరుపున పోటీలో ఉన్నారు. వైసీపీ తరపున ఉప ముఖ్యమంత్రి అంజద్ భాషా పోటీ చేస్తున్నారు. ఈయన ఇప్పటికి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో అంజాద్‌భాషాను ఉపముఖ్యమంత్రి పదవీ వరించింది. ఈసారి హ్యాట్రిక్ విజయంపై గురిపెట్టారు. మంత్రికి వివాదరహితునిగా పేరుంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో కడప నగరాన్ని అభివృద్ధివైపు నడించే ప్రయత్నంచేస్తున్నారు. ముఖ్యంగా సర్కిల్స్, కూడళ్లను అందంగా తీర్చిదిద్ది డ్రైనేజీలు రోడ్లు వేయించి కడపను మరింత సుందరంగా ఆదునీకరిస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా నెలకొన్ని ఆక్రమణల సమస్యకు పరిస్కారం చూపారు. పట్టణం నడిబొడ్డు గోకుల్ లాడ్జీ సెంటర్, కృష్ణా సర్కిల్, వై జంక్షన్‌లలో ఆక్రమణలు తొలగించి రోడ్లను విస్తరించడం కత్తిమీద సాముగా మారిన పరిష్కారం చూపడంతో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోయింది. దీంతోపాటు సిఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తన గెలుపుకు దోహద పడతాయని ధీమాగా ఉన్నారు. 1994లో మొదలైన మైనార్టీల ప్రస్తానం 2024 వరకు కొనసాగింది. 1994లో మాజీ డాక్టర్ ఖలీల్‌భాషా గెలుపొందారు. 1999లో కూడా రెండవ సారి విజయకేతనం ఎగురవేశారు. 2004లో జరిగిన ఎన్నికల్లో అహమ్మదుల్లా కాంగ్రెస్‌పార్టీ తరుపున పోటీ చేసి గెలిచారు. 2009 ఎన్నికల్లో మరోసారి అదే పార్టీ తరుపున విజయం సాధించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి క్యాబినెట్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా అవకాశం దక్కింది. రాష్ట్ర విభజన తరువాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. 2014లో ఆ పార్టీ తరుపున అంజాద్‌భాషా పోటీ చేసి గెలుపొందారు. 2019లో రెండసారి గెలిచి మైనార్టీ సంక్షేమ ఉప ముఖ్యమంత్రిగా అవకాశం లభించింది. కార్పోరేటర్ స్థాయి నుండి మంత్రి వరకు అంజాద్ భాషా అనతి కాలం లోనే ఎదిగారు. ఇదిలా ఉండగా 2004 నుండి కడపలో టీడీపీ ఓటమీ చవిచూస్తూనే ఉంది. అప్పటి నుండి జరిగిన ప్రతి ఎన్నికల్లో అభ యర్థి ఎవరైన విజయం మాత్రం ప్రత్యర్థి పార్టీలనే వరిస్తుంది. ముప్పై యేండ్లుగా సైకిల్ పార్టీ తిరోగమనంలో పయనిస్తోంది. ఈ ఎన్నికల్లో ఎలాగైన గెలవాలని పావులు కొదుపుతోంది. ఈసారీ ప్రయోగాత్మకంగా మహిళా అభ్యర్థి బరిలో నిలిపారు. టీడీపీ తరుపున మాధవీరెడ్డి, అంజాద్‌భాషాతో తలపడనుంది. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి రావడం అనర్గళంగా మాట్లాడుతూ అందరిని ఆకట్టుకుంటుండడం ఆ పార్టీకి కలిసొచ్చే అంశం కడప రెడ్డమ్మగా పేరు తెచ్చుకొని టీడీపీలో ఫైర్ బ్రాండ్‌గా మారింది. అయితే ఈమె బావ మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి రాయచోటి ఎమ్మెల్యే సీటు దక్కక పోవడంతో ఇటీవలే వైసీపీలో చేరారు. ఆయనను ఆ పార్టీలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. వైసీపీ తరుపున ప్రెస్‌మీట్లు నిర్వహించి టీడీపీపై తీవ్రస్థాయిలో విమర్శనాస్రాలు సందిస్తున్నారు. రమేష్‌రెడ్డివైసీపీ గూటికి చేరడం మాధవిరెడ్డికి కొంత ఇబ్బంది కరంగా మారింది.



9- 5pg 8 cheli.qxd:9- 5pg 8 cheli.qxd 1/1/02 5:56 AM Page 1



# సంప్రదాయ పిండివంటలను అందిస్తూ...



అరవయ్యో పడిలోకి వచ్చాక విశ్రాంతి కోరుకున్నే వారే ఎక్కువ. కానీ ఈ అక్కాచెల్లెళ్లు మాత్రం వ్యాపారంలోకి అడుగుపెట్టారు. సంప్రదాయ పిండివంటలను అందిస్తూ సినీతారలనీ ఆకర్షించారు. విదేశాలకీ ఎగుమతి చేస్తున్నారు ఉషా పెనుమత్స, దాట్ల సీతా రాజేశ్వరి. ఆ ప్రయాణాన్ని చెల్లెలు ఉష మనతో పంచుకున్నారిలా..

మాది పశ్చిమగోదావరి జిల్లాలోని దర్భారేవు. ఉమ్మడి కుటుంబం. ఇద్దరం ఎనిమిది వరకూ చదువుకునానం. 13 ఏళ్లకే ఎన్నో వంటలు చేసేవాళ్లం. అమ్మదగ్గర.. పెళ్లయ్యాక అత్తాంట్లో రకరకాల వంటకాలు నేర్చుకున్నాం. కొత్తగా ప్రయత్నించి, చుట్టుపక్కల వాళ్లకీ, బంధువులకీ పంచడం.. వాళ్లు బాగున్నాయి అంటోంటే ఉత్సాహంగా మరిన్ని చేసేవాళ్లం. అప్పటివరకూ సరదాగానే చేసేవాళ్లం. వ్యాపార ఆలోచన ఎప్పుడూ లేదు. దానికి బీజం పడింది కొవిడ్‌లో! ఆ సమయంలో ఏం తోచక వంటకాలు చేసి, తెలిసినవారికి పంపేవాళ్లం. మా సంప్రదాయ వంటలు వాళ్లకి బాగా నచ్చేవి. కొందరు అడిగి చేయించుకోవడానికి మొహమాటపడితే.. మరికొందరు డబ్బులిస్తాం చేసివ్వగలరా అనిఅడిగేవారు. మాకూ ప్రయత్నించాలి అనిపించింది.

ఆలోచన విన్నాక కొంతమంది 60 ఏళ్ల వయసులో వ్యాపారం అవసరమా అంటే.. కొందరు మాత్రం ఏదైనా చేయడానికి వయసుతో సంబంధమేంటి ప్రయత్నించండి అని ప్రోత్సహించారు. సరేనని ప్రారంభిస్తే.. కొవిడ్‌లో ముడిసరకుకు ఇబ్బంది అయ్యేది. పని వాళ్లూ దొరికేవారు కాదు. 5 రకాల పిండివంటలతో మొదలుపెట్టాం. నెమ్మదిగా ఆర్డర్లు పెరిగాయి. దీంతో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని తయారీ ప్రారంభించాం. అప్పుడు మా బంధువొకరు క్లౌడ్ కిచెన్‌గా మార్చమని సలహానిచ్చారు అలా 2021 ఏప్రిల్‌లో హైదరాబాద్‌లో 'బాణలి' మొదలైంది. బాణలి అంటే వాడుకలో కడాయి అని అర్థం. వంటకాలకు సంబంధించిన వ్యాపారం కదా.. దానికి అనుబంధంగా ఉండాలని ఈ పేరు ఎంచుకున్నాం. స్వీట్లు, స్నాక్స్, కారప్పొడులు, పచ్చళ్లు.. ఇలా 80కి పైగా వంటలు చేస్తున్నాం. తోటకూర పకోడి, కంద కారప్పూస, ఆకుపకోడి, ఆవిరి బూరెలు, తీపిగారెలు.. లాంటి ఆనాటి కాలం వంటలకే ఎక్కువ ప్రాధాన్యం. నోటి ప్రచారం ద్వారానే మాకుకస్టమర్లు పెరిగారు. ఈ కాలానికి తగ్గట్టుగా గిఫ్ట్ హ్యాంపర్లనూ తయారుచేశాం. ఓసారి మాకు తెలిసిన వాళ్ళ ద్వారా సినీ నిర్మాత శోభు యార్లగడ్డకి హ్యాంపర్ వెళ్లింది.



ఆయన ద్వారా దర్శకుడు రాఘవేంద్రరావు గారి అమ్మాయి నుంచి సంక్రాంతికి ఆర్డర్ వచ్చింది. ఆయన ద్వారా దర్శకుడు రాఘవేంద్రరావు గారి అమ్మాయి నుంచి సంక్రాంతికి ఆర్డర్ వచ్చింది. అలా ఒక్కక్కరూ పెరిగారు. హీరో ప్రభాస్, మంచు లక్ష్మి, రాజమౌళి.. ఇలా ఎంతోమంది సినీ పెద్దల నుంచీ ఆర్డర్లు



వస్తుంటాయి. యూఎస్‌ఎ, కెనడా, యూకె, ఆస్ట్రేలియా, దుబాయి సమా ఇతర దేశాలకూ పంపిస్తున్నాం. వ్యాపారం.. అదీ ఈ వయసులో అంత సులువేమీ కాదు. మాకూ ఎదురుదెబ్బలు తగిలాయి. అయినా నిలదొక్కుకొని ముందుకు సాగుతున్నాం. రూ.కోటిన్నర టర్నోవర్ సాధించడమే కాదు, 15 మందికి ఉపాధినిస్తున్నాం. దీన్నింకా విస్తరించడం మా ముందున్న లక్ష్యం. ▫

# మెరుపునిచ్చే సహజ స్క్రబ్



పెళ్లిళ్ల సీజన్ కావడంతో.. కాబోయే వధువులు షాపింగ్‌లూ, స్నేహితులతో పార్టీలూ అంటూ తరచూ బయటే తిరగాల్సి వస్తుంది. దీంతో తీరా వివాహ సమయానికి ముఖం కళావిహీనంగా మారుతుంది. ఇలాంటప్పుడు చర్మం పునరుత్తేజం పొందడానికి ఈ సహజ స్క్రబ్‌లు మేలు చేస్తాయి.

- ఎండ ప్రభావానికి చర్మం నిర్జీవంగా మారిందా? కప్పు అరటిపండు గుజ్జుకి చెంచా చక్కెర కలిపి ముఖానికి రాసి రుద్దండి. ఇలా పది నిమిషాలు చేసి శుభ్రం చేస్తే చాలు. ఇందులో ఉండే విటమిన్ ఎ,బి,ఇ పొటాషియం వంటి పోషకాలు చర్మంపై మృతకణాలను తొలగించి మృదువుగా మారుస్తుంది.
- రెండు చెంచాల కాఫీ పొడిలో కాస్త తేనె కలిపి ఓ పదినిమిషాల పాటు ముఖాన్ని రుద్దండి. కాఫీ స్కబ్ ముఖంపై ఉన్న దుమ్మ్యె ధైళీ మృతకణాలను సులువుగా తొలగిస్తుంది. చర్మాన్ని బిగుతుగా చేసి, ప్రకాశవంతంగా మారుస్తుంది.
- రెండు టేబుల్ స్పూన్ల ఓట్స్‌లో కాసిని పాలు, తేనె, గులాబీనీళ్లు కలిపి ముఖానికి రాయాలి. మునివేళ్లతో కనీసం పది నిమిషాలైనా రుద్దిచల్లటి నీటితో కడగాలి. ఇలా చేయడంవల్ల మొటిమలు, మచ్చలు తగ్గ చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది.
- కప్పు కలబందలో రెండు చెంచాల చక్కెర, నిమ్మను కలిపి ముఖానికి స్క్రబ్ చేయాలి. ఇది కంటికింద నల్లటి వలయాలను దూరంచేసి, చర్మాన్ని తేమగా ఉంచుతాయి. ▫

# గిన్నె మాడిందా..



వంటచేసేటప్పుడు కొన్నిసార్లు పాత్రలు మాడిపోవడం సహజం. ఇవి ఓ పట్టాన వదలవు కూడా. ఈ చిట్కాలతో వాటిని మెరిసేలా చేసేయొచ్చిలా..

❖ నిమ్మలోని ఆమ్లాలకు మరకల్ని తొలగించే గుణం ఉంది. నిమ్మచెక్కను ఉప్పులో అది.. నానబెట్టిన పాత్రలను రుద్దాలి. మూడు మరకలు సులభంగా వదిలిపోతాయి.

❖బేకింగ్ సోడాను నీటిలో కలిపి పేస్టులా చేసుకోవాలి. దాన్ని మాడిన గిన్నెలకు పట్టించి పది నిమిషాల తరవాత శుభ్రం చేస్తే మరకలు వదులుతాయి.

❖మాడిన గిన్నెను స్టౌవ్ మీద పెట్టి అందులో నీళ్లు, కొద్దిగా ఉప్పు వేసి అది కరిగే వరకూ మరిగించాలి. తరువాత స్క్రబ్బర్‌తో రుద్దితే మాడిన మరకలు కనిపించవు. ▫


# అందమైన బొట్టు మాల!








అమ్మాయిలంటేనే అలంకరణలూ, ఆభరణాలు, సందర్భం ఉండాలే కానీ, అందంగా తయారై మెరిసిపోరూ! పండగలు, వేడుకల వేళ సంప్రదాయం, సొగసూ ఇనుమడించేలా కనిపించేందుకు బొట్టునగల్ని మించిన ఎంపిక ఉండదు మరి. కాలాన్ని బట్టి దుస్తులూ, యాక్సెసరీల్లోనే కాదు.. నగల్లోనూ డిజైన్లలోనూ ఎన్నో మార్పులు వచ్చేస్తుంటాయి. అయితే, కొన్నిసార్లు నయా రకాలు వస్తే మరికొన్ని పాత ఫ్యాషన్లే కొత్తందాలు చుట్టుకుని వ[స్తుంటాయి]. అలా ఒకప్పుడు అమ్మ, అమ్మమ్మల తరం.. మెడలో పెట్టుకుని మురిసిపోయిన బొట్టు నగలు ఇప్పుడు ఆధునికతరంఅందాన్ని రెట్టింపు చేసేందుకు కొత్త సొబగులద్దుకుని మళ్లీ వచ్చేశాయి. ధరించినవారి అందాన్ని చూపు తిప్పుకోనివ్వకుండా చేస్తున్నాయి.









చెలి చిట్కా

అరటికాయ ముక్కలుగా కోసేటప్పుడు తోలుతీసిన అరటికాయలను మజ్జిక కలిపిన నీళ్లలోముంచండి. ఆ తర్వాత కోస్తే ముక్కలు నల్లబడవు. ▫

# వెంట్రుకలు పీక్కోవడమూ రుగ్మతే!



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : మా అమ్మాయికి తన వెంట్రుకలు తనే పీక్కునే అలవాటు ఉంది. తల ముందు వైపు, ప్రక్కల్లో ఖాళీలు ఏర్పడటంతో పేను కొరుకుడు అనుకున్నాము. చిట్కా వైద్యం చేసినా తగ్గకపోవడంతో డాక్టరు వద్దకు తీసుకుని వెళ్ళాము ఆయన అన్ని పరీక్షలు చేసి ఆమె మానసిక సమస్యలతో బాధపడుతుందని చెప్పారు. తన వెంట్రుకలు తానే పీక్కునే సమస్యను మానసిక రుగ్మతగా చూడాలి అని చెప్పారు. వెంటనే మానసిక వైద్యుని వద్ద చికిత్స చేయించమని సలహా ఇచ్చారు. సహజంగా వెంట్రుకలు రాలిపోతేనే ఆడపిల్లలు బాధపడుతుంటారు. అలాంటిది ఆమె వెంట్రుకలను ఆమే పీక్కోవడం ఏమిటో అర్థం కావడం లేదు. ఆమె వయస్సు 15 ఏళ్ళు. ఇటీవలనే పదవ తరగతి పాస్ అయ్యింది. ఆమెలో ఈ సమస్య రెండు మూడు ఏళ్ళ నుంచి ఉన్నట్టు భావిస్తున్నాము. ఇటీవల ఎక్కువ కావడంతో గమనించాము. ఆమెను అడిగితే తనకు తెలియకుండానే వెంట్రుకలు పీకేయాలని పిస్తుందని చెప్పింది. ఒక్కోసారి వద్దనుకున్నా ఆగలేక పీక్కుంటానని తెలిపింది. అంటే తనకు ఇష్టం లేకపోయినా అసంకల్పి తంగా వెంట్రుకలు పీకేసుకుంటున్నది. ఆమెలో ఈ అలవాటు మాన్పడానికి తగిన సూచనలు చేయండి. **- ఒక సోదరి, గుంటూరు.**



జవాబు : అమ్మా డాక్టరు చెప్పినట్టు మీ అమ్మాయి ట్రైకోటిల్లో మానియా (వెంట్రుకలు పీక్కునే రుగ్మత)తో బాధపడుతున్నది. దీనిని మానసిక రుగ్మతగా గుర్తించాలి. ఈ రుగ్మత ఉన్నవారు తల, కనుబొమ్మలు, చర్మం ఇతర బాగాలలోని వెంట్రుకలను పీకేసుకుంటారు. కొందరు వెంటుకలు లాగేసి మొదటి భాగంలో ఉన్న పదార్థాన్ని తింటుంటారు. కొందరు వెంట్రుకలను కొరకడం, నమలడం కూడ చేస్తుంటారు. వారు వద్దనుకున్నా ఆపుకోలేక పోతుంటారు. ట్రైకోటిల్లో చాలా తక్కువ మందిలో ఉంటుంది. యుక్తవయస్సుకు ముందు లేదా ప్రారంభదశలో వస్తుంది. కొద్ది మందిలో 10–13 ఏళ్ళ మధ్యలో వస్తుంది. దీనికి అనేక కారణాలు ఉంటాయి.ప్రధానంగా జన్యు సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, మానసిక ఒత్తిడి, ఆందోళన డిప్రెషన్ వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. కొందరిలో ఇది అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఓసిడి)గా కూడ పరిణమించవచ్చు. ఈ రుగ్మత పురుషులకంటే స్త్రీలలో ఎక్కువగా ఉంటుంది. కొందరిలో కొద్దిగా కొందరిలో ఒక మోస్తరుగా మరి కొందరిలో తీవ్రస్థాయిలో ఉంటుంది. ఒక మోసనతరు సమస్యవున్న వారికి తగిన కౌన్సెలింగ్ చేయిస్తే తగ్గిపోవచ్చు. సమస్య తీవ్ర స్థాయిలో ఉంటే మాత్రం సైకియాటిస్టు ద్వారా చికిత్స చేయంచడం తప్పని సరి. మానసిక ఒత్తిడి, భయం, ఆందోళన, డిప్రెషన్ లాంటి లక్షణాలు ఉంటే ముందు వాటిని తగ్గించాలి. ఓసిడి లక్షణాలకు చికిత్స చేయించాలి. ఆనసిక ఉపశమన మార్గాలు, ధ్యానం, స్వీయ హిప్నాటిజం కూడ పని చేస్తుంది. కాగ్నెటివ్ బిహేవియర్ థెరపీ ఉప యుక్తంగా ఉంటుంది. అయితే మీరు ప్రయోగాలు చేయడంకంటే సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్టును సంప్రదించడం మంచిది. ▫

వ్యధ

# 'రసబలీ' మిఠాయి




ఒడియా ప్రసిద్ధ పిండివంటల్లో 'రసబలీ' మిఠాయి ఒకటి. దీన్నెలా చేయాలంటే.. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో రెండు కప్పుల పాటు పోసి, కాస్త కుంకుమ పువ్వు వేయాలి. సన్న సెగ మీద పాలు సగం అయ్యేవరకూ మరిగించాలి. అందులో అర కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరో పాత్రలో కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరోపాత్రలో కప్పు తురిమిన పనీర్. చెంచా చొప్పున ఉప్మా రవ్వ, గోధుమ పిండి వేసి బాగా కలిపితే.. మెత్తటి పిండిలా తయారవుతుంది. దాన్ని నిమ్మకాయంత భాగాలుగా చేసి, టిక్కీలుగా ఒత్తుకవోఆలి. సైజు, మందం అన్నీ సమానంగా ఉండేట్లు చేసి, కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటిని టిష్యూ పేపర్ మీదికి తీస్తే.. అదనంగా ఉన్న నూనె పీల్చేసుకుంటాయి. ఈ టిక్కీస్‌ను మరిగించిన పాలలో వేయాలి. అరగంట నానితే సరి. తియ్యటి రసబలీ మిఠాయి సిద్ధమైపోతుంది. సులువైన ఈ స్వీటు సూపర్ టేస్టీగా ఉంటుంది. తిని ఆనందించడమే తరువాయి. ▫

# సాయి సన్నిధియే పెన్నిది

ఆధ్యాత్మికం

మానవులు చేయలేని పనిని మహనీయులు చేస్తారు. చేస్తామని చాటింపు వేయించుకోరు. అంతా దైవలీల అంటారు సాయివంటి సద్గురువు. సాయి భక్తులకు సాయి సన్నిధియే పెన్నిది. రవి కాంచనిచోట, కవి గాంచును కదా! అని అంటారు. ఈ యాంత్రిక యుగంలో డాక్టర్లు కూడా నయం చేయలేక చేతులు ఎత్తివేస్తారు. ఆ సమయంలో సాయి తన కరుణ కిరణాన్ని ప్రసరింపచేయవచ్చును.

ఒక డాక్టరుకు, అందునా పిల్లల ప్రత్యేక నిపుణుడైన అతనికి వివాహం అయింది. పిల్లవాడు జన్మించాడు. పుట్టిన రెండు నెలల నుండిరాత్రులందు ఏడ్చేవాడు. ఆ డాక్టరు కారణాన్ని తెలుసుకోలేకపోయాడు. తోటి డాక్టర్లు కూడా కారణాన్ని తెలుసుకోలేకపోవటమే కాదు, ఆ పసిబాలుని రోదనను (రాత్రులందు) ఆపలేకపోయారు. డాక్టరుగారికి, ఆయన భార్యకు రాత్రులందు నిద్ర కరువైంది. భద్రావతిలో ఉండే ఆయన సోదరుడు షిరిడీ వెళ్లి ఊదిని తాయిత్తులో వేసి పట్టుకు వచ్చాడు. ఆ పసిబిడ్డకు ఆ తాయత్తును కట్టారు. అంతే, ఆబిడ్డడు ఏడుపుమానాడు, రాత్రులందు సుఖంగా నిద్రించసాగాడు. ఇది ఊదీ మహిమ. షిరిడీలోనే మురళీధర్ భికా ఉండేవాడు. ఆయనకు రెండున్నర సంవత్సరములున్న బిడ్డ ఉన్నది. ఒకసారి ఆ బిడ్డ అనారోగ్యం పాలైంది. సాయినాథుని ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షలన్నీ చేసారు. వ్యాధిని నిర్ధారించ లేకపోయారు. బిడ్డను ఇంటికి పంపివేసినారు. బిడ్డను ఇంటికి తెచ్చినా వైద్యుడేడి? వైద్యం ఏది? షిరిడీలో ఉన్న ప్రముఖ డాక్టర్



గోండ్కరుకు చూపించారు. సాయిబాబా ఇచ్ఛపైనే ఆ బిడ్డ బ్రతికి బట్ట కట్టేది అని చెప్పాడు ఆ డాక్టరు. అది మే నెల. ఇక వైద్యులకే వైద్యుడైన సాయి సన్నిధి ద్వారామాయికి వెళ్ళారు. బాబా ఆసీనుడైన బండ వద్ద బిడ్డనుంచి, ధునికి ఎదురుగా గల సాయి ఫొటోను ప్రార్థించసాగారు. కన్నీటికి దైవం కరుగుతాడో లేదో తెలియదు గాని సాయి కరిగిపోయాడు. వారు సాయిని ప్రార్థించి బిడ్డ వద్దకు వెళ్ళారు. ఆ బిడ్డ అక్కడ లేదు. వారు గాబరాపడ్డారు. చుట్టూ చూడగా అక్కడికి దగ్గరలోనే ఇతర చిన్న పిల్లలతో ఆడుకుంటోంది వారి పసి బిడ్డ.

ఆ తల్లిదండ్రుల కృతజ్ఞతా పూర్వక ఆనంద భాష్పాలు సాయినాథుని పాదయుగళిని కడిగివేస్తాయని అనిపించింది చూచు వారలకు !

**- యం.పి.సాయినాథ్**

# ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ గడపగడపకు ఎన్నికల ప్రచారం

శ్రీకాకుళం, మే 8, ప్రభాతవార్త



టెక్కలి మండలం లింగాలవలస, రాధవల్లభపురం పంచాయతీలో గడపగడపకు ఎన్నికల ప్రచారంను ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అనేక ప్రజాహిత కార్యక్రమాలు, అఖిలాంధ్ర తెలుగు ప్రజానీకం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పేర్కొని మీకిచ్చిన రెండు ఓట్లును ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న



దువ్వాడ శ్రీనివాస్ అనే నన్ను ఎంపీగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తమ గ్రామానికి వచ్చిన తమ ఆత్మీయ నేతకు గ్రామప్రజలు జేజేలు పలికారు. తమ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజల్లో ఉన్న అపూర్వ ఆదరణను చూసి పులకించిపోయారు. ప్రజాహితం కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దువ్వాడ వివరించారు. పార్టీలకు, మతాలకు కులాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసీపీ సర్కార్‌కే దక్కిందని దువ్వాడ వివరించారు. ప్రతి గ్రామంలోనూ మౌళిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించి గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. రామరాజ్యాన్ని తలపించే అద్భుతమైన పరిపాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో సాకారం అయ్యిందన్నారు.



సంక్షేమ రాజ్యం ఇదే విధంగా కొనసాగాలంటే అన్ని వర్గాల ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అంటే, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండదండలు అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఘన విజయం అందించడం ద్వారా సంక్షేమ పథకాలు కలకాలం కొనసాగేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లింగాలవలసపంచాయతీలో శ్రీరామ్మూర్తి, లక్ష్మీనారాయణ, లోకనాథం, ప్రభాకర్, కమలాకర్, ఉమాపతి, శ్యామ్, రాధవల్లభపురం పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షులు కిల్లి అజయ్, జిల్లా వైసీపీ పార్టీ మహిళా అధ్యక్షులు చింతాడ మంజు, వైస్ ఎంపీపీ సభ్యులు మన్నేల కిషోర్, రమేష్, టెక్కలి మండల జేసీఎస్ కన్వీనర్, సిగిలిపల్లి మోహన్, టెక్కలి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యుఘ, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వివిధ హోదాల్లో గల సీనియర్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పతి-సతి విస్తృత ప్రచారం

ఇచ్చాపురం, మే 8, ప్రభాతవార్త



తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే అభ్యర్థి బెందాళం అశోక్ మండలంలో సుడిగాలి పర్యటన చేయగా ఆయన సతీమణి బెందాళం నీలోత్పల మున్సిపాలిటీలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ బొడ్డఖాళి వెంకటేశ్వరాలయంలో పూజలు నిర్వహించి హరిపురం, కొళిగాం, కీర్తిపురం, పాయితారి, తోటూరు, భిర్లంగి, మశాఖపురం, ఇన్నీసుపేట, తులసిగాం, పూర్ణాటకం, కొఠారిలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సుడిగాలి పర్యటనతో గ్రామాలన్నీ కలియతిరిగారు. అశోక్‌కు హారతులిస్తూ జనాలు నీరాజనాలు పట్టారు. అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, మేరుగు సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడులను గెలిపించాలని కోరారు. మున్సిపాలిటీలో బెందాళం నీలోత్పల ఎమ్మెల్యే అభ్యర్థి అశోక్, ఎంపీ అభ్యర్థి రామ్మోహన్‌నాయుడులను గెలిపించాలని బస్టాండ్ నుంచి డైలీ మార్కెట్ వరకు ప్రచారం నిర్వహించారు. 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి ఆధ్వర్యంలో పెద్దఎత్తున మహిళలు తరలి వచ్చారు. కార్యక్రమంలో కాళ్ల జయదేవ్ యాదవ్, పూనా సంతోష్, దుక్క రామారావు, తదితరులు పాల్గొన్నారు. దుకాణదారుల వద్దకు, వ్యాపారస్తుల వద్దకు వెళ్లి వారితో మమేకమై వినూత్న రీతిలో ప్రచారం చేసి ఆకట్టుకున్నారు.



# జగన్ రెడ్డికి కుటుంబ సభ్యులు దూరం : కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కూనరవికుమార్

ఆముదాలవలస, మే 8, ప్రభాతవార్త



సైకో సీఎం జగన్‌రెడ్డికి కుటుంబ సభ్యులు కూడా దూరమయ్యారని తల్లి విజయమ్మ కూడా జగన్‌రెడ్డికి ముఖ ం చాటేస్తున్నారని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి కూన రవికుమార్ విమర్శించారు. ఆముదాలవలస మండలంలో కె.మునగవలస, దన్నానపేట, అక్కులపేట, శ్రీనివాసచార్యులపేట, బొబ్బిలిపేట, కలివరం, దూసి తదితర గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి కూన రవికుమార్ ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి కావాలన్న ధ్యాసతో సొంత బాబాయ్ వివేకానందరెడ్డిని బలిగొన్నారని, మళ్లీ ముఖ్యమంత్రి పదవి కావాలనే ధ్యాసతో కన్నతల్లినైనా హతమార్చే క్రూరుడని ఆరోపించారు. అందుకే విజయమ్మ భయ పడి అమెరికా వెళ్లిపోయిందని ఆయన విమర్శించారు. తన తండ్రి హత్యకేసులో న్యాయం చేయాలని చిన్నాన్న కుమార్తె సునీత, తన తండ్రి ఆస్తిలో వాటా ఇవ్వాలని చెల్లెలు షర్మిల, ఇద్దరూ రోడ్డున పడి తీవ్ర విమర్శలు చేస్తున్నారని, సొంత కుటుంబానికి న్యాయం చేయలేని జగన్‌రెడ్డి ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని రవికుమార్ ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమందించడమే కాకుండా రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుని ప్రజలకు భవిష్యత్తు ఇవ్వడమే ధ్యేయంగా ఏర్పడిన బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిని ప్రతి ఒక్కరూ గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, సుజాత, నూకరాజు, తమ్మినేని అమర్నాథ్, బత్తుల బుజ్జి, స్థానిక నాయకులు, బగాది రామినాయుడు, గొర్లె సూర్యం, బొడ్డేపల్లి గౌరీపతిరావు, లక్ష్మీనారాయణ, సుగుణ, నేతింటి జ్యోతీశ్వరరావు, గొండు రమణమూర్తి, గురుగుబెల్లి రాజశేఖర్, తమ్మినేని అప్పలనాయుడు, కంచరాన లోకేష్, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సిటింగ్ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గెలుపుకు తనయుడు, అల్లుడు విస్తృత ప్రచారం

కొత్తూరు, మే 8, ప్రభాతవార్త



పాతపట్నం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ప్రస్తుత సిటింగ్ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గెలుపునకు తనయుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ మరియు అల్లుడు రుచిత్ రల్లిలు బుధవారం విస్తృత పర్యటన చేపట్టారు. ఈ మేరకు మండలంలోని కౌసల్యపురం, బలద, కడుము గ్రామాల్లోని ప్రి ఇంటికి వెళ్తూ ఈ నెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం సిటింగ్ ఎమ్మెల్యే రెడ్డి శాంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ముఖ్యంగా గత ఐదేళ్ల జగనన్న పాలనలో రాష్ట్రం సంక్షేమ కార్యక్రమాల అమలులో అలాగే అభివృద్ధి పరంగా ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలకు వివరించారు. అలాగే నియోజకవర్గంలో తన తల్లి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతిని ఎంపి అభ్యర్థి పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావుతో పాటు పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్కఛాన్స్ ఇస్తే నెల్లిమర్లకు అభివృద్ధి రుచి చూపిస్తా

## కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం నాగమాధవి

నెల్లిమర్ల, మే 8, ప్రభాతవార్త



తనకు ఎంఎల్ఏగా ఒక్క అవకాశం ఇస్తే నెల్లిమర్ల నియోజక వర్గానికి అభివృద్ధి రుచి చూపిస్తానని కూటమి ఎంఎల్ఏ అభ్యర్థి లోకం నాగమాధవి అన్నారు. జన విజయ యాత్రలో భాగంగా గురువారం ఆమె నెల్లిమర్ల మండలం టెక్కెలి, చంద్రంపేట, చినబూరాడపేట, పెదబూరాడపేట, పారసాం, కొండవెలగాడ, డెంకాడ మండలం వెదుళ్లవలస, గొడ్డుపాలెం గ్రామాల్లో పర్యటించారు.ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు అన్ని గ్రామాల్లోనూ ప్రజలు, మహిళలనుంచి విశేష ఆదరణ లభించింది. మహిళలు ఆమెకు మంగళ హారతులు పలికి పూలవాన కురిపించారు.ఈ సందర్భంగా ఆమె ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తనకు ఎంఎల్ఏ గా అవకాశం కల్పిస్తే తారక రామతీర్ధ సాగర్ రిజర్వాయర నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు సాగునీరు, తాగు నీరు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను వ్యవసాయ పరిశ్రమలకు అనుసంధా నించడం ద్వారా రైతులు అదనపు లాభాలు పొందవచ్చని అన్నారు. నెల్లిమర్ల నియోజక వర్గంలో అవినీతి కార్యకలాపాలు ఎక్కువయ్యాయని అన్నారు.



అభివృద్ధి మచ్చుకైనా కనబడదని ఆమె విమరి ్శంచారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలుకల్పిస్తానని నాగమాధవి ప్రకటించారు. ప్రతి గ్రామంలో మురుగునీరు పారుదల వ్యవస్థను ఆధునీకరిస్తానని, ప్రతి గ్రామంలో విద్యుత్ దీపాలను ఏర్పాటుచేసి చీకటిని పారద్రోలుతానని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ నెల 13న గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు నియోజక వర్గ పోల్‌మేనేజ్‌మెంటు కోఆర్డినేటర్ సువ్వాడ రవిశేఖర్, నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్,మాజీజెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,టిడిపి మండల కమిటి అధ్యక్షుడు పల్లె భాస్కరరావు,ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగుయువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, ఆయా గ్రామాల నాయకులు దంతులూరి అజయ్‌బాబు, మొయిద శ్రీనివాసరావు, గొలజాన నారాయణరావు, మక్కువ రాజారావు, బెల్లాన రాజినాయుడు, బెల్లాన శ్రీను, లోగిశ శ్రీను, కోట్ల శ్రీను, వాళ్లె సత్యారావు, తాళ్లపూడి సన్యాసప్పడు, వాళ్లె నాగేశ్వరరావు, నేతేటి స్వామినాయుడు, నేతేటి అప్పలనాయుడు, జనసేన నాయకులు గదల అచ్చింనాయుడు, అంబళ్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు

# జనం గుండెల్లో ముఖ్యమంత్రి జగన్ : గిరి రఘు

సాలూరు, మే 8, ప్రభాతవార్త



సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా వారి ప్రేమను సంపాదించి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని మాజీ వైస్ చైర్మన్ వైసీపీ టౌన్ కన్వీనర్ గిరి రఘు స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఆయన ఆధ్వర్యంలో పట్టణ 22 వార్డు కాలకోటవీధి, లావుడివీధి ఇంకా పలు వీధులలో వైసీపీ ఇంటింట ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. అందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి జగన్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు వారికి వివరించి మళ్ళీ సీఎంగా జగన్మోహన్‌రెడ్డి గెలిపించాలని కోరారు. అంతేకాకుండా వై.ఎస్.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీడిక రాజన్నదొరను అలాగే అరకు ఎంపి తనూజరాణిని నాలుగో నెంబర్ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రఘు అభ్యర్థించారు. వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

# రాజన్నదొరను గెలిపించండి

పాచిపెంట, మే 8, ప్రభాతవార్త



మండలంలో ఏజెన్సీ ప్రాంతమైన ఆజూరు పంచాయతీ కుంబివలస తదితర గిరిజన గ్రామాల్లో వైసీపీ జిల్లా నాయకుడు డోల బాబ్జి, మండల నాయకులు టి.గౌరీష్, చంటి ప్రచారం చేశారు. బుధవారం వారు వైసీపీ అభ్యర్థి పి.రాజన్నదొరను గెలిపిం చాలని కోరారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు మద్దతు ఇస్తామని చెబుతున్నారు. వైఎస్సార్ పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి, సీనియర్ నాయకుడు డోల బాబ్జి తన నాయకులతో ప్రచారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రచారం చేశారు. కొంతమంది గిరిజనులు వైసీపీ నాయకులైన బాబ్జి, టీ గౌరీష్ దృష్టికి స్థానిక సమస్యలపై వివరించారు. సమస్య పరిష్కారం విధానంపై సర్పంచ్ సమక్షంలో ఎలా చేయాలో వివరంగా తెలిపారు. మేమంతా రాజన్నదొర సైన్యమేనని ఎప్పుడూ ఆయన వెంటే ఉంటామని వారంతా బాబ్జికి హామీ ఇచ్చారు. సాలూరు ఎమ్మెల్యేగా ఆయన పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత గిరిజన ప్రాంతాల అభివృద్ధి చెందాయని మీ గ్రామంలో రహదారులు వంతెనలు నిర్మాణం చేపట్టారు. మంచి చేసిన రాజన్నదొరకు ఓటు వేసి గెలిపిస్తే మీ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని బాబ్జి అన్నారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపిపి గౌరీస్, వైస్ ఎంపిపి ప్రతినిధి చంటి, వైసీపీ మంత్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాలి

మెంటాడ మే 8, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామ పంచా యతీలో వేషగాడు -మోసగాడు మాటలకు నమ్మొద్దంటూ సాలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొర పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండలంలోని తొమ్మిది గ్రామ పంచాయతీల్లో ఇంటింటికి వెళ్ళి వైఎస్సార్‌సిపి పథకాలపై అవగాహన కల్పించారు. ఇంకేమైనా సమస్యలను తెలుసుకుని వాటిపై దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. గతంలో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రి పదవి చేసి ప్రజలకు చేసిందేమిటో చెప్పలేని స్థితిలో చంద్రబాబు నాయుడు ఉన్నాడని మళ్ళీ వేషగాడు, మోసగాడు పార్టీలో పొత్తు పెట్టుకుని ఎలాగైనా గద్దెనెక్కాలనే తపనతో ప్రజల్లో నమ్మలేని పథకాలను తెచ్చి దానికి సూపర్ సిక్స్ అనే పేరు పెట్టి ప్రజల వద్దకు వస్తున్నారని వాటిని నమ్మవద్దని రాజన్న ప్రజలను కోరారు. జగనన్న ద్వారా మీ కుటుంబంలో మంచి జరిగితే మాకు ఓటు వేయండన్నారు. జగనన్న చేసిన అభివృద్ధి ఆయనకు మళ్ళీ అధికారం వస్తుందనే దీమా వ్యక్తం చేశారు. ఈ తొమ్మిది గ్రామ ప్రజలు చూస్తుంటే జగనన్న రాజ్యం మళ్ళీ వస్తుందని మీ గ్రామాలలో ఇంకేమైనా సమస్యలు ఉన్న అతి తొందరలోనే తీర్చడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఈ రానున్న 13వ తేదీ ఎన్నికలకు మీ అమూల్యమైన ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# వైసీపీ నుంచి టీడీపీలోనికి వలసలు.. 100 కుటుంబాలు చేరిక

గజపతినగరం,మే 8, ప్రభాతవార్త



జామి మండలం లొట్లపల్లి గ్రామానికి చెందిన 100 కుటుంబాల వైసిపి కార్యకర్తలు ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ గోపి, జన్నెల రమణల ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా టిడిపి అధ్యక్షుడు కిమిడి నాగార్జున ల సమక్షంలో మాజీ సర్పంచ్ కాకర్లపూడి శ్రీనుబాబు, మాజీ ఎంపీటీసీ శిడగ నూకరాజు, సీనియర్ నాయకులు శిడగ నారాయణ తో కలిసి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలను శ్రీనివాస్, నాగార్జున కప్పి పార్టీలోనిక ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగార్జున, శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసిన సూపర్ సిక్స్ పథకాల ప్రయోజనాల గురించి వివరించారు. పంచాయతీల నుంచి చట్టసబల వరకు ప్రాధాన్యం దక్కని ప్రతి కులానికీ అవకాశం కల్పించే లక్ష్యంతోనే చంద్రబాబు తన అనుభవంతో బిసి లందరినీ ఏకం చేయాలని భావించి బిసి సాధికార సమితిలుకు రూపకల్పన చేశారని అన్నారు. వైసిపి రాక్షస పాలనను తరిమి కొట్టాలంటే సైకిల్ గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు స్వామినాయుడు, గొల్లపల్లి సూర్యారావు,ధనాల పైడిరాజు, కొమ్మినేని శ్రీను, ఎన్నింటి అప్పలరాజు, సబ్బవరపు సత్యనారాయణ, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# వైసీపీ పార్టీ గెలుపుకు అహర్నిశలు కష్టపడతాం..

శ్రీకాకుళం, మే 8, ప్రభాతవార్త



కోటబొమ్మాళి వైఎస్ఆర్‌సిపి పార్టీ కార్యాలయం ఆవరణంలో కోటబొమ్మాళి మండలంలోని వాలంటీర్లు అందరూ కూడా టెక్కలి నియోజకవర్గం పరిశీలకలు కాయల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కండువాలు కప్పుకొని వైసీపీ పార్టీ గెలుపుకు అహర్నిశలు కష్టపడతామని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలంలో, టెక్కలి నియోజకవర్గ పరిశీలకులు కాయల వెంకటరెడ్డి సమక్షంలో వాలంటీర్లు రాజీనామా చేయడం జరిగినది.



వాలంటీర్లు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఆర్థికంగా ఇబ్బంది కలగకుండా వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారు. గౌరవ వేతనం ఇస్తున్నారు. నలుగురిలో గౌరవంగా బ్రతుకుతున్న మమ్మల్ని పలు అసభ్యకరమైన మాటలతో చంద్రబాబు నాయుడు దూషించడం జరిగినది. మరల జగనన్న రావాలి ప్రభుత్వ పథకాలు ప్రతీ గడపకు చేరవేసే విధంగా ఉండాలని, అందువలన కోటబొమ్మాళి మండలంలో వాలంటీర్లు అందరం జగనన్న అంటే అభిమానంతో మేము అందరం రాజీనామా చేసి టెక్కలి పరిశీలకులు కాయల వెంకట రెడ్డి సమక్షంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసుకోవడం జరిగినది, జరగబోయే ఎన్నికల్లో జగనన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు మేము సిద్ధం అంటూ వాలంటీర్లు వాగ్దానం చేశారు. అనంతరం కాయల వెంకట రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ చేసిన మంచి ఎప్పుడూ ఏ కుటుంబం మార్చిపోరు.. అందుకనే వాలంటీర్లు ఎవరికి వారు ఇష్ట ప్రకారం రాజీనామా చేస్తున్నారు. ప్రతీ పేద కుటుంబానికి అండగా సంక్షేమ పథకాలు అందేలా చేస్తున్న జగన్‌ని ఎంతమంది కలిసి వచ్చిన రేపు జరిగే ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డి సీఎం అవుతారు. అలానే ఈసారి ఎన్నికల్లో టెక్కలి నియోజక వర్గం విజయం సాధిస్తాం, వైఎస్ ఆర్ సీపీ జెండా ఎగరవేయడం ఖాయంఅని వెంకట రెడ్డి పేర్కొన్నారు.

# విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి ఎన్నికల ప్రచారం

విజయనగరం, మే 8, ప్రభాతవార్త



విజయనగరం పట్టణం 14వ డివిజన్‌లో కుమ్మరి వీధి, శాలి వీధి, కొత్తపేట, పులిగెడ్డ వారి వీధి, బ్రాహ్మణ వీధి, కూరాకుల గట్టు ప్రాంతాలలో ఎన్డీఎ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుకి మద్దతుగా ఆమె సోదరి విద్యావతి దేవి గజపతి రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. అలాగే 19వ డివిజన్ లంకాపట్నం బంగారమ్మ కోలనీ, సోము వీధి, బంగారి వీధి, రామమందిరం ఏరియా, రౌతు వీధి, గోక వీధి, హుకుంపేట ప్రాంతాలలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదితి గజపతిరాజు మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ఇంటింటి వెళ్లి ఎన్డీఏ ఉమ్మడి మ్యానిఫెస్టోలో పథకాలను వివరించడం జరిగినది. విజయనగరంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తెలియజేయడం జరిగినది. మ్యానిఫెస్టోలో ఉన్నట్లు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదవాళ్లకు పట్టణ పరిధిలో 2 సెంట్ల భూమికి గృహ నిర్మాణం కోసం ఇస్తామని, గ్రామీణ పరిధిలో 3 సెంట్ల భూమికి గృహ నిర్మాణం కోసం ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగినది. సంక్షేమం అనేది దేశంలోనే మొట్టమొదటిగా ప్రారంభించినది ఎన్టీఆర్ గానే అని, పక్కా గృహాలు, రూ.2లకే కిలో బియ్యం, పేదలకు కూడు, నీడ, గుడ్డ కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వం అని తెలియజేయడం జరిగినది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే వృద్ధులకు రూ.4 వేల పింఛన్, వికలాంగులకు రూ.6 వేల పింఛన్ ఇస్తామని తెలియజేయడం జరిగినది. తెలుగుదేశం పార్టీకి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు వంటివని, దేశంలోనే మొదటిసారి సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టింది అన్న ఎన్టీఆర్ అని, తరువాత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకువెళ్లారని అన్నారు. మహిళల కోసం దీపం పథకం తీసుకువచ్చి గ్యాస్ కనెక్షన్లు ఇప్పించారని మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని అన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారని చెప్పారు. అదేవిధంగా దేశ భవిష్యత్తు అయిన యువత భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించగల ఏకైక నాయకుడు చంద్రబాబు అని, అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సి పెడతారని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు. మన విజయనగరం ప్రశాంతతకు, విద్యలకు మారుపేరుగా ఉండేది, అటువంటి నగరాన్ని నేడు గంజాయికి అడ్డాగా మార్చేసిన ఘనత ఈ వైకాపా నాయకులకే దక్కుతుంది అన్నారు. ఇటువంటి డ్రగ్స్ వలన నేరాలు కూడా పెరుగుతున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. డ్రగ్స్ బానిసలై యువత వారి జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన చెందారు. దిశా చట్టమే లేదని, కేవలం పోలీస్ స్టేషన్‌లు పెట్టి మహిళలను మోసం చేశారని, మహిళలకు రక్షణ ఉండాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం సమానంగా జరుగుతాయని అందుకు మీరు మే 13న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా, కలిశెట్టి అప్పలనాయుడుని ఎంపిగా, నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## Format C-1
## Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No 536 of2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **KALLA SURI BABU.**
Name of political party: **JATIYA JANA SENA PARTY.**
(Independent candidates should write "Independent" here)
Name of Election: **Andra Pradesh General Election.**
*Name of Constituency: **No.18, Vizianagaram Assembly Constituency.**
**I KALLA SURI BABU** (Name of Candidate), a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

| S.I. No. | Name of Court | Case no. and dated. | Status of Case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | First Addl. Judicial Civil Judge(Junior Division) class Magistrate Vizianagaram | P.R.C. No 2312/ 2022 | For Trail | Alleged that the accused is liable for punishment for attempting murder as along with unlawful assembly with dangerous weapon Secs 147,148,149, 307,324 of IPC |

(B) Details about cases of convection for criminal offences: **No.**

| S.I. No. | Name of Court and date (s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | **Not Applicable.** | Not Applicable. | Not Applicable. |

9-4pg10exHMNWJQE.qxd:9-4pg10exHMNWJQE.qxd 1/1/02 6:12 AM Page 1



# ఒకే సారి ఐపిఎల్, పిఎస్ఎల్

## ఏదో ఒక టోర్నీకే ప్లేయర్లు పరిమితం
## ఫ్రాంచైజ్‌లతో పాక్ చర్చలు
## సూపర్ లీగ్ షెడ్యూల్‌లో మార్పులు




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్), పాకిస్థాన్ సూపర్ లీగ్ (పిఎస్ఎల్)లు ఒకే సారి జరగనున్నాయి. వచ్చే ఏడాది ఈ రెండూ టోర్నీలు ఒకే సారి నిర్వహించే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందు కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ఇప్పటికే సంబంధిత ఫ్రాంచైజ్‌లతో చర్చలు సైతం జరిపింది. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025 జరగనుంది. ఇందులో భాగంగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌లో మార్పులు చేయాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భావిస్తోంది. ఇందులో భాగంగానే పిఎస్ఎల్‌ను ఏప్రిల్ 7 నుండి మే 20 వరకూ నిర్వహించాలని నిర్ణయించుకుంది. ఇక భారత్ ఎప్పటి మాదిరిగానే ఐపిఎల్- 2026ను ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించనుంది. ఇదే జరిగితే ఐపిఎల్, పిఎస్ఎల్ రెండు లీగ్‌ల్లోనూ ఆడే ఆటగాళ్లకు ఇక అది సాధ్యం కాదు. ఏదో ఒక లీగ్‌ను మాత్రమే ఎంచుకోవాల్సి ఉంటుంది. మరోపక్క ఐపిఎల్-2025 నిర్వహణపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కసరత్తు చేస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీ 2008 సంవత్సరంనుండి ప్రారంభమైనప్పటి నుండి విజయవంతంగా కొనసాగుతోంది. దీన్ని ఆదర్శంగా తీసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో లీగ్‌లు వచ్చినా, అవి ఐపిఎల్ దరిదాపుల్లోకి రాలేకపోయాయి. చివరికి ఐపిఎల్ ప్రపంచంలోనే రిచ్చెస్ట్ లీగ్‌గా మారిపోయింది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లోని స్టార్ ప్లేయర్లు సైతం ఈ లీగ్‌లో ఆడేందుకు ఆసక్తి చూపడంతో ఈ ఐపిఎల్‌కు అగ్రస్థానం లభించింది. అత్యంత ఉత్కంఠ భరింతంగా ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లు ప్రతీ ఏడాదీ ఏప్రిల్, మే నెలల్లో జరుగుతుంటాయి. ప్రస్తుతం ఐపిఎల్ 17వ సీజన్ గతంలో జరిగిన వాటికి భిన్నంగా అత్యధికంగా స్కోర్లు నమోదవుతూ వివిధ విభాగాల్లో పలు రికార్డుల పరంపర కొనసాగుతోంది. అయితే ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీ స్ఫూర్తితో భారత్ దాయాది దేశం పాకిస్థాన్ కూడా ఓ లీగ్‌ను నిర్వహిస్తోంది. పాకిస్థాన్ సూపర్ లీగ్ పేరిట ఈ టోర్నీని పాక్ క్రికెట్ బోర్డు నిర్వహిస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొనే పలువురు విదేశీ క్రికెటర్లు పాకిస్థాన్ సూపర్ లీగ్ టోర్నీలో పాల్గొనడం సర్వసాధారణం. ఇందుకు అనుగుణంగా ప్రతీ ఏటా ఐపిఎల్ ప్రారంభానికి ముందే పాక్ సూపర్ లీగ్‌ను నిర్వహిస్తోంది. అయితే వచ్చే పాకిస్థాన్ సూపర్ లీగ్-2025ను ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లు జరిగే సమయంలో నిర్వహించే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. దీంతో ఒకే సారి ఈ రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరగనుంది. దీంతో సూపర్ లీగ్ షెడ్యూల్‌ను మార్చాలని పిసిబి భావిస్తోంది. దీనిపై ఇప్పటికే ఆయా ఫ్రాంచైజీలతో పాక్ బోర్డు చర్చలు జరిపింది. ఈ విషయమై పిసిబి సిఎఓ సల్మాన్ నసీర్ స్పందిస్తూ ఇంటర్నేషనల్ క్రికెట్ ట్రోఫీ-2025కి తాము ఆతిథ్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. తమ దేశంలో జరిగే పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను ఏప్రిల్ 7 నుండి మే 20 వరకూ నిర్వహించాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. అయితే దీనిలో మార్పులు చేర్పులు చేసే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాలకు చెందిన ఆటగాళ్లు రెండు లీగ్‌ల్లోనూ అంటే ఐపిఎల్, పిఎస్ఎల్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారికి అసౌకర్యం కలుగకుండా ఆయా ఫ్రాంచైజీలు చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు.


# అంపైర్‌తో పెద్ద గొడవ ఫలితం..

## ఆర్ఆర్ కెప్టెన్ సంజూకు భారీ జరిమానా



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్), 17వ సీజనులో అంపైర్‌తో పెద్ద గొడవ పడిన ఫలితంగా రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్‌కు భారీ జరిమానా పడింది. మ్యాచ్ ఫీజులో 30 శాతం ఫైన్ వేస్తూ నిర్ణయం తీసుకుంది.ఐపిఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించినందుకు గాను అతడిపై ఇండియన్ ప్రీమియర్ లీగ్ అడ్వైజరీ కమిటీ ఈ చర్య చేపట్టింది. ఆర్టికల్ 2.8 లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు తేల్చింది. కాగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో తాజాగా జరిగిన ఉత్కంఠ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 20 పరుగుల తేడాతో ఓడిపోయిన నేపథ్యంలో ఈ వివాదం ఏర్పడింది. సంజు శాంసన్ 86 పరుగులతో ఒక్కడే తన బ్యాట్‌తో పోరాడాడు. క్రీజులో దూకుడుగా ఆ డిన సంజు ముఖేశ్ కుమార్ వేసిన 16వ ఓవర్లో షార్ట్ పిచ్ బాల్‌ను లాంగాన్ వైపు సిక్సర్ బాదేందుకు ప్రయత్నం చేశాడు. అయితే బౌండరీ లైన్ వద్ద ఉన్న హోప్ బంతిని క్యాచ్‌ను పట్టుకున్నాడు. క్యాచ్ పట్టగానే అతడి ఎడమ పాదం బౌండరీ హద్దును తాకింది. అంటే దాదాపుగా తాకినట్లు రీప్లేలో కనిపించింది. అతడి షూకు, బౌండరీ లైన్‌కు మధ్య అస్సలు ఖాళీనే కనిపించ లేదు. కానీ రీప్లే చూసి మూడో అంపైర్ ఔట్ ప్రకటించాడు. బాల్ బౌండరీ హద్దును తాకిందని చెప్పడానికి స్పష్టమైన ఆధారం కనిపించ లేదు. దీంతో సంజు అసంతృప్తి వ్యక్తం చేశాడు. అంపైర్‌తో దీనిపై వాదించినా ఫలితం దక్క లేదు. ఈ నేపథ్యంలో వివాదాస్పద ఔట్‌తో క్రీజును విడిచాల్సి వచ్చింది. దీంతో రాజస్థాన్ రాయల్స్ ఓటమి బాధ తప్పలేదు. దీన్ని దృష్టిలో మ్యాచ్ రిఫరీ నిర్ణయం మేరకు ఐపిఎల్ అడ్వైజరీ కమిటీ జరిమానాను విధించింది.

# పాక్ సిరీస్ నుండి ఐర్లాండ్ పేసర్ ఔట్



**ఢిల్లీ:** దేశం కంటే ఇండియన్ ప్రీమియరల్ లీగ్ (ఐపిఎల్)కే ప్రాధాన్యత ఇస్తూ ఐర్లాండ్ ఫాస్ట్ బౌలర్ జోష్ లిటిల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ స్టార్ పేసర్ అంతర్జాతీయ మ్యాచ్‌ల కంటే ఐపిఎల్ ఆడటానికే ఆసక్తి చూపిస్తూ పాకిస్థాన్ సిరీస్ నుండి తప్పుకున్నాడు. జోష్ లిటిల్ పాకిస్థాన్‌తో జరగబోయే మూడు టీ 20 మ్యాచ్‌ల సిరీస్‌లో ఆడాల్సి ఉంది. అయితే ఈ సిరీస్ నుండి అతడు అనూహ్యంగా వైదొలగాడు. జూన్ 1వ తేదీ నుండి టీ 20 వరల్డ్ కప్ జరగనుంది.

వెస్టిండీస్, అమెరికా ఈ మెగా టోర్నీకి సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ప్రతిష్టాత్మకమైన ఈ ప్రపంచ కప్ సమరానికి ఐర్లాండ్ తమ 15 మందితో కూడిన ప్రాబబుల్స్‌ను ప్రకటించింది. పాల్ స్టిర్లింగ్ ఈ జట్టుకు కెప్టెన్సీ చేయున్నాడు. ఈస్క్వాడ్‌లో జోష్ లిటిల్‌కు స్థానం దక్కింది. ప్రస్తుతం లిటిల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఈ 17వ సీజనులో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతూ బిజీగా ఉన్నాడు. వరల్డ్ కప్‌కు ముందు ఐర్లాండ్ జట్టు పాకిస్థాన్, నెదర్లాండ్స్‌తో టీ 20 సిరీస్ ఆడనుంది. పాకిస్థాన్‌తో మూడు టీ 20 మ్యాచ్‌లు ఈ నెల 10 నుండి 14వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈ సిరీస్ తర్వాత ఈ నెల 19 నుండి 24 వరకూ నెదర్లాండ్స్, స్కాట్‌లాండ్‌లతో సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే ఈ రెండు సిరీస్‌లకు లిటిల్ దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాడు. ప్రపంచ కప్ సమయానికి లిటిల్ ఐర్లాండ్ జట్టులో చేరతాడు. ఒక వేళ గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్‌కు అర్హత సాధించకుంటే ట్రై సిరీస్‌కు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. 2023 సీజన్‌లో 10 మ్యాచ్‌ల్లో 7 వికెట్లు తీసి సత్తా చాటిన ఈ ఐరిస్ పేసర్ ఈ సీజన్‌లో మాత్రం ఒకటే మ్యాచ్ ఆడాడు. ఈ నెల 4న రాయల్ ఛాలెంజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు 4 ఓవర్లలో 45 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు.

# ఐసిసి అవార్డు రేసులో ప్లేయర్లు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అవార్డు రేసు పలువురు ప్లేయర్లు పోటీ పడుతున్నారు. క్రికెట్ కౌన్సిల్ తాజాగా ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు నామినీస్‌ను ప్రకటించింది. పురుషుల విభాగంలో పసికూన జట్లకు చెందిన ఇద్దరు పాకిస్థాన్ స్పీడ్‌స్టర్ షాహిన్ అఫ్రిది పోటీ పడుతున్నారు. యూఏఈ కెప్టెన్ మహ్మద్ వసీం, నమీబియా సారథి గిర్హార్డ్ ఎరాస్మాస్‌లు అవార్డు బరిలో నిలిచారు. ఇక మహిళల విభాగంలో హేలీ మాథ్యూస్, చమరి ఆటపట్టు, లారా వోల్వార్డ్‌త్‌లు అవార్డు బరిలో పోటీపడుతున్నారు. ఒమన్ పర్యాటనలో నమీబియా కెప్టెన్ ఎరాస్మస్ ఆల్ రౌండ్ షోతో మెరిశాడు. సిరీస్ డిసైడర్‌లో అతడు ఆరు సిక్సర్లతో 29 బంతుల్లోనే 64 పరుగులు బాదాడు. దాంతో నమీబయా 62 పరుగుల తేడాతో గెలిచింది. యూఏఈ కెప్టెన్ వసీం ఏసీసీ ప్రీమియర్ కప్‌లో చితకొట్టాడు. ఇక ఒమన్‌పై బౌండరీలతో వసీం విరుచుకు పడ్డాడు. టీ 20ల్లో మూడో సెంచరీ నమోదు చేశాడు. అలాగే పాకిస్థాన్ టీ 20 జట్టు మాజీ కెప్టెన్ అఫ్రిది న్యూజిలాండ్‌పై నిప్పులు చెరిగాడు. 3/13, 4/30 గణాంకాలతో పాక్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇక మహిళల విభాగంలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ పోటీలో ఉన్న లారా శ్రీలంక పర్యటనలో అదరగొట్టింది. ఒక హాఫ్ సెంచరీతో కలిపి మూడు వన్డేల సిరీస్‌లో 335 పరుగులు కొట్టింది. అలాగే పాక్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో విండీస్ చిచ్చర పిడుగు మాథ్యూస్ దంచి కొట్టింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుపొందింది. ఇక చమరి ఆటపట్టు టీ 20 సిరీస్‌లో సఫారీ బౌలర్లకు చుక్కలు చూపింది.

# వాణిజ్యం

# 'సంపద పన్నుతో బిలియనీర్లు తరలిపోయే ముప్పు'


**ముంబై, మే 8:** దేశంలో సంపద పన్ను విధించడం ద్వారా భారత్ నుంచి వ్యాపార వేత్తలు దుబాయ్ వంటి దేశాలకు తరలిపోయే అవకాశం ఉందని రాజకీయ ఆర్థిక వేత్త, రచయిత గౌతమ్ సేన్ హెచ్చరించారు. సంపద పన్ను అనేది రూ.కోటి కంటే ఎక్కువ ఆదాయం, కంపెనీ ఆదాయం రూ.10 కోట్ల కంటే ఎక్కువ ఉన్న వ్యక్తిపై విధిస్తారు. ఈ పన్ను విధానం వల్ల అంబానీలు, అదానీలు, మహీంద్రాలు, టాటాలు, టాప్ 500 లేదా అంతకంటే తక్కువ మంది ధనవంతులు, బిలియనీర్ వర్గం వారు పన్నులు తక్కువగా ఉండే దేశాలకు వలస వెళ్లడానికి ఆసక్తిచూపిస్తారు. దీని వల్ల దేశం గణనీయమైన సంపదను కోల్పోతుందని ఆయన అన్నారు. దుబాయ్‌లో ఆదాయపు పన్ను లేకపోవడం వల్ల ఇప్పటికే 70 శాతం మంది అక్కడికి వెళ్లారు. సంపద పన్ను ప్రవేశ పెట్టినట్లయితే మిగిలిన వారు సైతం యుఎఇలో తమ వ్యాపారాలను తిరిగి నమోదు చేసుకుంటారని గౌతమ్ సేన్ తెలిపారు. ఉదాహరణకు స్వీడన్ చరిత్రలో ప్రపంచంలోనే అత్యధిక పన్ను విధించే దేశాలలో ఒకటిగా ఉండగా, చాలా మంది ధనవంతులు పన్నుల భారాన్ని భరించలేక ఇతర దేశాలకు తరలిపోవడంతో స్వీడన్ వారసత్వపు పన్నును తీసివేసింది. ఐకియా యజమాని కూడా స్వీడన్ నుంచి వలస వచ్చారని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. సంపద పన్ను విధించడం ద్వారా భారత్‌కు తీవ్ర నష్టమని ఆర్థికవేత్త హెచ్చరిస్తున్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, భారత ఆర్థిక వ్యవస్థ చాలా బాగా పని చేస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ. మనం 8శాతానికి చేరుకోగలిగితే, సాధ్యమేనని నేను భావిస్తున్నాను. ఆర్థిక వ్యవస్థ పరిమాణం 14 సంవత్సరాలలో మూడు రెట్లు పెరుగుతుంది. ఇది 7 లక్షల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని భావిస్తున్నట్లు ఆర్థికవేత్త, రచయిత గౌతమ్ సేన్ అన్నారు.



**ముంబై, మే 8:** దేశీయ స్టాక్ మార్కెట్లో స్టోరేజీ టెక్నాలజీస్ అండ్ ఆటోమేషన్ ఐపిఒ ఎంట్రీ ఇచ్చింది. కంపెనీ షేర్లు అలాట్‌మెంట్‌లో పొందిన ఇన్వెస్టర్లు లాభాల మత్తులో సంతోషంగా గడుపుతున్నారు. మార్కెట్లోకి 90శాతం ప్రీమియం రేటుతో ఒక్కో షేరు రూ.148.20 వద్ద అడుగుపెట్టిన విషయం విదితమే. వాస్తవానికి కంపెనీ ఇష్యూ గరిష్ట ధర సబ్‌స్క్రిప్షన్ సమయంలో రూ.78గా ఉంది. రిటైల్ ఇన్వెస్టర్ల బెట్టింగ్ కోసం ఐపిఒ ఏప్రిల్ 30న తెరచుకుని మే 3న ముగిసింది. బంపర్ లిస్టింగ్ నమోదు చేసిన ఐపిఒ అరంగేట్రం తర్వాత నెలకొన్న

## స్టోరేజ్ టెక్నాలజీస్ లిస్టింగ్ భేష్

కొనుగోళ్ల పోటీతో స్టోరేజ్ టెక్నాలజీస్ అండ్ ఆటోమేషన్ షేర్లు 5శాతం ఎగువ సర్క్యూట్‌కు చేరి రూ.155.59కి చేరుకున్నాయి. స్టోరేజ్ టెక్నాలజీస్ షేర్లు మొదట రోజునే పెట్టుబడిదారుల డబ్బును రెట్టింపుచేశాయి. తాజా ఐపిఒ నుంచి కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.29.95 కోట్లను విజయవంతంగా సమీకరించింది. బిఎస్ఇ ఎన్ఎమ్ఇ కేటగిరీలో జాబితా అయిన కంపెనీ అక్టోబర్ 2010లో స్థాపించబడింది. ఈ కంపెనీ స్టోరేజ్ ర్యాకింగ్ సిస్టమ్స్ వ్యాపారంలోఉంది. ఐపిఒ పూర్తికి ముందు కంపెనీలో ప్రమోటర్ల వాటా 100 శాతంగా ఉండగా, ప్రస్తుతం అది 70.90 శాతానికి తగ్గింది. స్టోరేజ్ టెక్నాలజీస్ అండ్




ఆటోమేషన్ యొక్క ఐపిఒ మొత్తం 278.82 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 242.74 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకోటా 577.02 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలు దారుల కోటా 117.86 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి కోసం లాట్ పరిమాణాన్ని 1600 షేర్లుగా నిర్ణయించడంతో వారు పాల్గొనేందుకు కనీస మొత్తంగా రూ.1,24,800 ఇన్వెస్ట్ చేశారు.

**ముంబై, మే 8:** టాటా గ్రూప్ ఏవియేషన్ వ్యాపారం అతిపెద్ద కుదుపులకు లోనవుతోంది. ఒక దాని తర్వాత మరొక కంపెనీలో ఉద్యోగులు వరుస సిక్‌లీవ్ పెడుతూతమ నిరసనను వ్యక్తంచేస్తున్నారు. దీంతో టాటాగ్రూప్ తన విమాన సేవలను భారీగా క్యాన్సిల్‌చేస్తోంది. అప్పుల్లో ఉన్న ఎయిర్ ఇండియాను టాటా గ్రూప్ కొనుగోలు చేసిన విషయం విదితమే. అప్పటికే ఈ గ్రూప్ విస్తారా విమానయాన సంస్థను నడుపుతోంది. అయితే

## విమాన రంగంలో టాటాలకు గడ్డుకాలం..70 సర్వీసులు రద్దు

కొనుగోలు తర్వాత విమానయాన సంస్థలను ఏకీకృతం చేయాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఎఐఎక్స్ కనెక్ట్ ఎయిరిండియాలో విస్తారాను విలీనం చేయాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ఈ విలీనంపై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సంస్థాగతంగా నిర్వహణ లోపాలు, ఉద్యోగులపై అనుసరిస్తున్న వైఖరిపైనా ఉద్యోగులు గుర్రుగా ఉన్నారు. వివరాల్లోకి వెళితే గత కొత్త కాలంలో విస్తారా పైలట్లు తమ వేతన సవరింపులకు నిరసనగా సిక్‌లీవ్ పెట్టడం కంపెనీ వ్యాపారాన్ని భారీగా దెబ్బతీసింది.



ఈ క్రమంలో టాటా గ్రూప్ అనేక విమాన సర్వీసులను రద్దు చేయడంపై రెగ్యులేటర్ డిజిసిఎ సైతం వివరణ కోరింది. అయితే ఇప్పుడు టాటాల యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లోనూ సమస్యలు మొదలయ్యాయి. కంపెనీలోని క్రూ ఉద్యోగులు ఏకకాలంలో అనారోగ్య కారణాలు చూపుతూ సెలవు తీసుకోవడంతో 70విమాన సేవలను కంపెనీ నిలిపి వేసినట్లు వెల్లడైంది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు 70కిపైగా అంతర్జాతీయ, దేశీయ విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్‌లైన్స్ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. తమ క్యాబిన్ సిబ్బందిలోని ఒకవిభాగం గత రాత్రి నుంచి చివరి నిమిషంలో అనారోగ్యంతో ఉన్నట్లు తెలియటంతో కొన్ని విమానసేవలను ఆలస్యంగా నిర్వహిస్తుండగా, మరికొన్ని ఏకంగా రద్దుచేయాల్సిన పరిస్థితి వచ్చినట్లు కంపెనీ వెల్లడించింది. అయితే దీని వెనక కారణాలను తెలుసుకునేందుకు సిబ్బందితో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. దీంతో ప్రయాణికులకు కలిగే అసౌకర్యాన్ని వీలైనంత త్వరగా తగ్గించాలని ప్రయత్నిస్తున్నట్లు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పేర్కొన్నారు. ఈ క్రమంలో టిక్కెట్ క్యాన్సిల్‌అయిన వారికి రీఫండ్‌తో పాటు కాంప్లిమెంటరీ రీషెడ్యూలింగ్ అవకాశాన్నికల్పిస్తోంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బుధవారం ఉదయం కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి మధ్యప్రాచ్య నగరాలకు అనేక విమానసేవలను రద్దుచేసింది. దీనిపై వందలాది మంది ప్రయాణికులు నిరసనవ్యక్తం చేశారు. తమ ప్రయాణాన్ని సులభతరం చేయడానికి తాజా టిక్కెట్లు లేదా వెంటనే రీఫండ్‌లనుడిమాండ్ చేశారు. విమానాల రద్దు కారణంగా తమ ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని చాలా మంది ఆందోళన చెందుతున్నారు. బుధవారం షార్జా, దామామ్, మస్కట్, బహ్రెయిన్ నుంచి కొచ్చిలో దిగాల్సిన విమానాలు కూడా రద్దు చేయబడినట్లు తెలిసింది.

## హీరో మోటార్స్ ఆదాయం రూ.1,016 కోట్లు..

**న్యూఢిల్లీ, మే 8:** ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీ హీరో మోటోకార్ప్ తన ఆర్థిక ఫలితాలను విడుదల చేసింది. కంపెనీ మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికానికి నికర లాభం యేడాది క్రితంతో పోలిస్తే 18.4 శాతం పెరిగి రూ.1,016 కోట్లకు చేరుకుందని ప్రకటించింది. బలమైన వాల్యూమ్ వృద్ధి, కొత్త ఉత్పత్తులు విపణిలోకి రావడం, కమోడిటీ ఖర్చులను తగ్గించడం, అధిక సగటు అమ్మకపు ధరల నేపథ్యంలో కంపెనీ లాభం గతంతో పోలిస్తే పెరిగిందని హీరో మోటోకార్ప్ ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే యేడాది ప్రాతిపదికన రాబడి ఎఫ్‌వై23లో నాలుగో త్రైమాసికంలో రూ.8,307 కోట్లతో పోలిస్తే ఇప్పుడు 15 శాతం పెరిగి రూ.9,510 కోట్లకు చేరుకుంది. బోర్డు మీటింగ్‌లో ఒక్కో షేరుకు రూ.40 తుది డివిడెండ్ఇవ్వడానికి అంగీకరించారు. పూర్తి ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం 11శాతం పెరిగి రూ.37,456 కోట్లకు చేరుకోవడంతో నికర




లాభం యేడాది ప్రాతిపదికన 36శాతం పెరిగి రూ.3,968 కోట్లకు చేరుకుంది. హీరో మోటోకార్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నిరంజన్ గుప్తా మాట్లాడుతూ, కొత్త ఉత్పత్తులు లాంచ్ చేయడం, నెట్‌వర్క్ అప్‌గ్రేడ్, కస్టమర్ సంతృప్తిపై మా దృష్టి కేంద్రీకరించడం కొత్త శిఖరాలకు నడిపించిందని అన్నారు. ఎఫ్‌వై24లో ప్రీమియం, 125 సిసి సెగ్మెంట్‌లో కొత్త లాంచ్‌ల నేపథ్యంలో మార్కెట్ షేర్ లాభాలను పెంచుకుంటాము. అలాగే రాబోయే సంవత్సరాల్లో ఎలక్ట్రిక్ వాహనాలలో పెద్ద పురోగతిని చూస్తామని నిరంజన్ గుప్తా పేర్కొన్నారు.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. లోక్‌సభ ఎన్నికల వేళ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడమే దీనికి కారణం. చివరికి సెన్సెక్స్ 45.46పాయింట్లు క్షీణించి 73,466.39 పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ మాత్రం క్రితం ముగింపు 22,302.50 పాయింట్ల వద్దే స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.51గా ఉంది. ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎల్అండ్‌టి, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర 82.27 డాలర్లుగా ఉంది.

## కెనరాబ్యాంకు నికరలాభం 18% వృద్ధి

**ముంబయి, మే 8:** ప్రభుత్వరంగంలోని కెనరా బ్యాంకు నాలుగో త్రైమాసికంలో 18శాతం నికర లాభాల్లో వృద్ధిని నమోదుచేసింది. ఎక్కువ రాబడులు, తక్కువ కేటాయింపులతో బ్యాంకు నికర వడ్డీ ఆదాయాన్ని కూడా గణనీయంగా పెంచుకోవడంతో లాభాలు ఆర్జించింది. నికరవడ్డీ ఆదాయం 9580.2కోట్లరూపాయలు ఆర్జించినట్లు వెల్లడించింది. బ్యాంకు నికరలాభాల్లో 18.3శాతం పెరిగింది. 3757 కోట్లరూపాయలు ఆర్జించినట్లు వెల్లడించింది. మార్కెట్‌నిపుణులు అంచనాలు మాత్రం 3744.57కోట్లు అని అంచనావేసినా అంచనాలను అధిగమించి లాభాలు ఆర్జించింది. క్రమానుగతంగాచూస్తే బ్యాంకు 2.7శాతం పెరుగుదలను నమోదుచేసింది. స్థూల నిరర్ధకఆస్తులు 4.39 శాతం నుంచి 4.23శాతానికి పెరిగాయి. నికర నిరర్ధక ఆస్తులుచూస్తే 1.32శాతం నుంచి 1.27శాతానికి తగ్గాయి. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం లాభదాయకతను పెంచేవిధంగా మెరుగుపడింది. మూడో త్రైమాసికంలో 3.02 శాతం ఉంటే నాలుగో త్రైమాసికానికి 3.05శాతం పెరిగింది. ఇక బ్యాంకు రానిబాకీల కేటాయింపులు కూడా తగ్గాయి. వార్షిక పద్ధతిలో చూస్తే



20శాతం తగ్గి 2481.8 కోట్లుగా ఉంది. రుణవ్యయాలు 21బేసిస్ పాయింట్లు తగ్గి 0.96శాతంగా ఉన్నాయి. కేటాయింపుల కవరేజి నిష్పత్తి 89.10శాతంగా ఉంది. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 179 బేసిస్ పాయింట్లుగా ఉంది. నిర్వహణ వ్యయాలు కొంతమేర పెరిగాయి 20.7శాతం పెరిగి 7410 కోట్లుగా ఉన్నాయి. ఈమొత్తంలో ఉద్యోగుల ఖర్చులే 20శాతం పెరిగాయి. 4458 కోట్లు నుంచి 20శాతం పెరిగినట్లు బ్యాంకు స్టాక్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది.

## క్షీణించిన పేటిఎం షేర్లు..

**ముంబై, మే 8:** దేశంలోని ఫిన్‌టెక్ స్టార్టప్ సంస్థ పేటిఎం పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. తాజా డేటా ప్రకారం పేటిఎం డిజిటల్ చెల్లింపుల వ్యాపారం తగ్గుదలనుసూచిస్తోంది. దీంతో వరుసగా 10వ రోజున పేటిఎం షేర్లు దేశీయ స్టాక్ మార్కెట్‌లో క్షీణించాయి. బుధవారం పేటిఎం షేర్లు 4శాతం మేర క్షీణించి రూ.320 స్థాయికి పడిపోయింది. ప్రస్తుతం ఫిన్‌టెక్ సంస్థకు కీలక రుణ భాగస్వాముల్లో ఒకరైన ఆదిత్య బిర్లా ఫైనాన్స్ రుణాలు అందించేందుకు నిరాకరించినట్లు నివేదికలు మార్కెట్లో వస్తున్నాయి. వాస్తవానికి పేటిఎం కస్టమర్ల నుంచి రీపేమెంట్స్ డిఫాల్ట్‌లను బిర్లా ఫైనాన్స్ కారణంగా చూపినట్లు తెలుస్తోంది. ఇది కంపెనీకి ఆర్‌బిఐ ఆంక్షల తర్వాత పెద్ద ఎదురుదెబ్బగా చెప్పుకోవాలి. కొంత మంది పేటిఎం వినియోగదారులకు గతంలో అందించిన ప్రీఅప్రూవ్డ్ రుణ లిమిట్ ఇప్పటికే బిర్లా ఫైనాన్స్ క్లోజ్ చేయడం మరింతగా బలాన్ని జోడిస్తోంది. 2024లో ఇప్పటి వరకు పేటిఎం కంపెనీ షేర్లు దాదాపు 50శాతం క్షీణతను చూశాయి. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఇటీవల రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కఠిన ఆంక్షల తర్వాత ఆదిత్య బిర్లా ఫైనాన్స్‌తో పాటు, పిరమల్ ఫైనాన్స్, క్లిక్స్ కేపిటల్ వంటి ఇతర రుణదాతలు కూడా ఫిన్‌టెక్ కంపెనీతో భాగస్వామ్యాన్ని ఉపసంహరించుకున్నాయని నివేదికలు తెలిపాయి. అలాగే మార్చిలో 1,230.04 మిలియన్లుగా ఉన్న పేటిఎం యుపిఐ లావాదేవీలు, ఒక్క నెలలో 9శాతం క్షీణించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.